మసాలా
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 194 పేజీలు: 12 వెల: 6.50


**ట్రంప్, మోడీ మధ్య త్వరలో చర్చలు**

5లో

**బ్రిటన్ జైళ్ల నుంచి 26 వేల మంది ఖైదీలు విడుదల**



# జల విలయం

- ఎడతెగని భారీ వర్షాలతో నగరాలన్నీ సాగరాలే..
- పల్లెలు, పట్టణాల్లో దారులన్నీ గోదారులే
- వరదముంపుతో కకావికలం
- నిండుకుండల్లా జలాశయాలు
- దాదాపు అన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 సెం.మీ. వర్షపాతం
- స్కూళ్లు, ఆఫీసులు బంద్
- స్తంభించిన జనజీవనం

బుధవారం ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీటితో ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

## నదులు పరవళ్లు

ఉమ్మడి రాయలసీమ జిల్లాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వైఎస్సార్ కడప జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సిద్ధవట వద్ద నది పరవళ్ల తొక్కుతోంది. కొంతకాలంగా వర్షాభావంతో ఎడారిని తలపించిన పెన్నానది ఒక్కసారిగా జలకళను సంతరించుకుంది. క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. వైఎస్సార్ కడప జిల్లాలో జలపాతాలు సవ్వడి చేస్తున్నాయి. కొండాపురం మండలం చామలూరు వద్ద బాలప్పకోన సమీపంలోని ఎర్రమలకొండల పైనుంచి దిగువకు నీరు దూకుతూ కనువిందు చేస్తోంది. చుట్టూ దట్టమైన అడవి మధ్యలో ఎత్తైన కొండపై నుంచి సుమారు 30 అడుగుల కిందికి పాలనురగలా పడుతోంది. దాదాపు ఆరేళ్ల తర్వాత జలపాతం కనువిందు చేయడంతో దానిని తిలకించేందుకు >>2



శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం



బుధవారం నాగార్జునసాగర్ అన్ని గేట్లు ఎత్తివేసిన దృశ్యం

## విజయవాడలో ముగ్గురు మృతి

### మృతుల్లో టిడిపి నేత మధు

### వర్షపు నీటిలో మునిగిన వేల ఎకరాల పంట

### గుంటూరు,పల్నాడు,ఒంగోలు, ఉభయ గోదావరి కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు

### పొంగుతున్న బుడమేరు, ప్రకాశం బ్యారేజీకి భారీగా చేరుతున్న వరద నీరు

## వచ్చే 24 గంటల్లో అతి భారీ వర్షాలు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వేల ఎకరాల్లో పొలాలు నీటమునిగాయి. పొలాలను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విజయవాడలో గత అర్ధరాత్రి కురుస్తున్న వర్షానికిలోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కు కున్నాయి. వర్ష ప్రభావంతో రెండు చోట్ల ఇద్దరు మృతి చెందారు. రాత్రిపూట వర్షం >>2



నీట మునిగిన పంటపొలాలు

## వరద ముంపులో విజయవాడ



విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణా నది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేటమాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తాజా బులిటిన్‌లో తెలిపింది.

## రేపటినుంచే మహిళలకు ఉచిత బస్సు



### 'స్త్రీశక్తి' పథకానికి శ్రీకారం

### 'వార్త'తో రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కడప, ఆగస్టు 13, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉచిత బస్సు ప్రయాణానికి రేపటి నుండి శ్రీకారం చుట్టనుంది. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం మహిళలకు వరంగా చెప్పవచ్చు. దేశంలోనే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా ఉంటుంది. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రారంభించనున్నామని ఈ పథకాన్ని పరిశీలన ద్వారా మరింత అధ్యయనం చేసి ఇంకా మంచి ఏర్పాట్లు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వార్తకు తెలిపారు. రోడ్డు రవాణా సంస్థకు 11,495 బస్సులు ఉన్నాయి ఇందులో ఆర్టీసికి సంబంధించి 8716 >>2



బుధవారం విజయవాడలో విద్యుత్ అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

### విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు

### రెన్యువబుల్ ఎనర్జీలో వ్యయం తగ్గింపే కీలకం

### వినియోగదారులపై భారం వేయకుండా ప్రత్యామ్నాయ ఆదాయానికి మార్గాలు: సిఎం చంద్రబాబు

## గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపి

### 8.9% పెరగనున్న విద్యుత్ వినియోగం

**విజయవాడ ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలుఉండాలని సిఎం స్పష్టం చేశారు. బుధవారం సిఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎస్ కె.విజయానంద్, ఎపి ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జనజీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సిఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సిఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు.

మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చిచెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఎపి ట్రాన్స్‌కోవేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్‌ను లీజుకు ఇవ్వటం >>2

## విజయవాడలోనే స్వాతంత్ర్య వేడుకలు

### ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఘనంగా ఏర్పాట్లు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి.తొలుత వీటిని ఎపి సచివాలయం వెనుక ప్రదేశంలో నిర్వహించాలని భావించారు.అక్కడ వేడుకల నిర్వహణకు అనుకున్న అనుకూలత లేకపోవడంతో ప్రతి ఏడాది మాదిరిగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలకసంస్థ క్రీడామైదానంలో జరుగుతాయి.ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేపట్టిన తుది ఏర్పాట్లను ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబుతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేది శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు >>2



బుధవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయిన దృశ్యం

## జిల్లాల పేర్ల మార్పుపై సెప్టెంబర్ 15కు నివేదిక

### మంత్రుల బృందం నిర్ణయం

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై వచ్చే నెల 15 తేదీ నాటికి తమ నివేదిక సిఎం చంద్రబాబుకు సమర్పించాలని మంత్రుల బృందం (జిఒఎం) నిర్ణయించింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు ఏడుగురు మంత్రులతో ఏర్పాటైన జిఒఎం తొలిసారిగా బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో భేటి అయ్యింది. ఈ సమావేశానికి మంత్రి అనగానితోపాటు మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత, బిసి జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ తోపాటు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ మొత్తంగా ముగించాల్సి ఉన్నందున జిఒఎం తన నివేదికను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సిఎం చంద్రబాబు నాయుడుకి అందజేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్వ్యభజన సక్రమంగా చేయని కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటిని సరిచేసేందుకే జిఒఎంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రుల బృందం రెండు గ్రూపులుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుందని, ఆ సమయంలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని చెప్పారు. >>2

## ఏదీ ప్రజాస్వామ్యం?

### రేవంత్ ద్వారా చంద్రబాబుతో టచ్‌లో ఉన్న రాహుల్

### రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడానికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ: మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనిపించడం లేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. స్థానిక వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ అందుకు మంగళవారం పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఉపఎన్నికలు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు.రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలింగ్ బూత్‌ల్లో పార్టీకి సంబంధించిన ఏజెంట్ లేకుండా ఎన్నికలు నిర్వహించారన్నారు. వైయస్సార్సీ ప్రతిపక్ష పార్టీ. అయినా నిన్నటి ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల్లో మా పార్టీ ఏజెంట్లను తరిమేశారు.

పోలీసుల ప్రోద్బలంతో, బూత్‌ల్లోకి ఏజెంట్లను పోనివ్వలేదు. మా పార్టీ పోలింగ్ ఏజెంట్ల వద్ద ఉన్న ఫామ్-12 లను టిడిపి వారు, పోలీసులు లాక్కుని చింపేశారు. గతంలోఎక్కడా అలా జరగలేదు. ఆ స్థాయిలో ప్రజాస్వామ్యం దిగజారి పోవడం చరిత్రలో చూసి ఉండమన్నారు.

ప్రతి బూత్‌కు సంబంధించిన వెబ్ కాస్టింగ్ వైయస్సార్సీ అభ్యర్థులకు ఇచ్చే ధైర్యంఉందా? అలాగే పోలింగ్ బూత్ ఆవరణల్లో సిసి ఫుటేజ్ బయట పెడతారా? ఆ ధైర్యం ఉందా?ఎవరెవరు బయటి నుంచి వచ్చి, పోలింగ్‌బూత్‌లు ఆక్రమించి దొంగ ఓట్లు వేశారనేది మీకు చూపుతామన్నారు. ఎంత దారుణంగా నిన్నటి ఎన్ని >>2



బుధవారం న్యూఢిల్లీలో సింగపూర్ డిప్యూటీ పిఎం కిమ్‌యాంగ్ నాయకత్వంలో ప్రతినిధి బృందం రాష్ట్రపతి ముర్మతో భేటీ అయిన దృశ్యం

# జల విలయం

>> కురవడంతో సరిగా కనిపించక కొత్తపేట కోమలవిలాస్ సెంటర్‌లో నిర్మాణం కోసం తీసిన గుంతలో టీడీపీ నాయకుడు మధు పడిపోయారు. కేకలు వేయడంతో గమనించిన స్థానికులు అతడిని బయటకు లాగారు. మధును ఇంటికి తరలించిన తర్వాత వాంతులు కావడంతో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మధు మృతి చెందారు. వర్షాలకు లయోలా కాలేజ్ దగ్గర మురుగుకాలువలో పడి మరో వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తి చెట్టు వానలకు చెట్టు కూలిపడటంతో మృతి చెందాడు. వన్‌టౌన్ పాతబస్తీ, కొత్తపేట, కేబిఎన్ కళాశాల, బెజ్జుల మెడ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. నడుం లోతు నీరు కారణంగా ద్విచక్ర వాహనాల కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. విద్యాధపురం బస్టాండులోకి బాగా వర్షం నీరు వచ్చి నిలిచిపోయింది. గుణదల పెద్ద వంతెన వద్ద వరద నీరుతోపాటు బుడమేరు నీరు కూడా చేరి ప్రవహిస్తోంది. రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం తడిసి ముద్దయింది. దాచేపల్లి, మాచవరం మండలాల్లో వాన ప్రభావం ఎక్కువగా ఉంది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్ల నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాచేపల్లి నుంచి మాదినపాడు, అగ్రహారం కొత్తూరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శంకరాపురం, బట్రుపాలెం, కాట్రపాడు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చర్లగుడిపాడు వద్ద నల్లవాగు ఉధృతికి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వచ్చే 2 రోజుల్లో పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మాచవరం మండలంలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. పొలాలను వరద నీరు ముంచెత్తింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో గుంటూరు జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. మంగళగిరిలో కురిసిన భారీ వర్షానికి టిడ్కో ఇళ్లు నీటమునిగాయి. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి కూడలి వద్ద రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుళ్లూరు మండలం పెదపరిమి వద్ద కోటేళ్లవాగు పొంగి ప్రవహిస్తోంది. లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుంటూరుతాడికొండ మధ్య రాకపోకలకు అంతరాయంఏర్పడింది. దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర మండలాల పరిధిలో పంటపొలాల్లోకి వరదనీరు చేరింది. అమరావతి రాజధాని ప్రాంతంలోపాటు చుట్టుపక్కలున్న మంగళగిరి, తాడికొండ, పెదపరిమి, నీరుకొండ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షంతో రాజధాని కోసం కొత్తగా ఆమోదించిన పెద్దమద్దూరు, ప్రతిపాదిత మోతడక, నిడుముక్కల ప్రాంతాల్లో వాగులు పొంగుతున్నాయి. ఎద్దువాగు పొంగడంతో అమరావతి విజయవాడ, కొట్టేళ్లవాగు, కొండవీటివాగు పొంగడంతో గుంటూరు తాడికొండ అమరావతి మధ్య రాకపోకలు నిలిచాయి. జాతీయ రహదారిపై కాజ టోల్‌గేట్ వద్ద నీరు నిలిచి రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. మంగళగిరి టిక్కో కాలనీ నీటమునిగింది. విజయవాడ దగ్గర బుడమేరులోకి నీరురావడంతో కట్టపక్కన ఉంటున్న ఇళ్లలోకి నీరు వచ్చి చేరింది. ఉండవల్లిలో వరిపొలాలు నీటమునిగాయి. ఇబ్రహీంపట్నంలో పలుకాలనీల్లో అడుగుమేర నీరొచ్చింది. బుధవారం అర్ధరాత్రికి మరింత నీరొచ్చి చేరే ప్రమాదం ఉంది. మరోవైపు రాజధానిలోకి వచ్చి చేరే నీరు బయటకు వెళ్లే కాలువల్లో అడ్డంకులు ఏర్పడ్డాయి. జాతీయ రహదారితోపాటు, 8,9,10,11 రోడ్లపై వంతెనల నిర్మాణాల సమయంలో కాలువలుపూడిపోయాయి. వాటిని సరిచేయలేదు. వెంకటపాలెం సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ సమయంలో పాలవాగు వంతెన వద్ద కాలువ పూడుకుపోయింది. దీన్ని క్లియర్ చేయలేదు. కొండవీటివాగు నుండి వచ్చే నీరుకూడా ఇదే మార్గంనుండి బయటకు వెళ్లాల్సి ఉంటుంది. మార్గం లేకపోవడంతో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

### 48 గంటల్లో ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిశా మీదుగా కదిలే అవకాశం

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లాలోని గండికోట జలాశయం నిండుకుండలా మారింది. గండికోట జలాశయానికి 12,500 క్యూసెక్కుల కృష్ణా జలాలు వస్తున్నాయి. గండికోట పూర్తిస్థాయి నీటిమట్టం 26 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20 టీఎంసీలుగా కొనసాగుతోంది. గండికోట నుంచి రెండు గేట్లు ద్వారా 7,500 క్యూసెక్కులను మైలవరం రిజర్వాయర్‌కు పంపుతున్నారు. మైలవరం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 6.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6 టీఎంసీలకు చేరింది. మైలవరం జలాశయం నుంచి పెన్నా నదికి 7,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు పెద్దముడియం మండలంలో కుందూనది వంతెనపై 2 అడుగుల వరద ప్రవహిస్తోంది. కుందూనది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నెమళ్లదిన్నె వద్ద నీటిలోకి దిగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలకు నీటి వనరులు జలకళ సంతరించుకున్నాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌కి వరద కొనసాగుతోంది.

ప్రకాశం బ్యారేజ్ ఇన్‌ఫ్లో 2లక్షల77వేల688 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజ్ 40 గేట్లను 7 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో 30 గేట్లను 6 అడుగుల మేర ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజ్ ఔట్ ఫ్లో 2లక్షల72వేల750 క్యూసెక్కులు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కాల్వలకు 4వేల938 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి లక్షా 66 వేల 957 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ 6 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే నుంచి లక్షా 62 వేల 942 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా నమోదైంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 204.35 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.ఎగువన కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టుల నుంచి వచ్చి చేరుతున్న వరదతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# సెప్టెంబర్ 15కు నివేదిక

>> ఇప్పటికే ప్రభుత్వం వద్దకు వచ్చిన అనేక సూచనలపై చర్చించామని, రానున్న కాలంలోనూ వినతులు స్వీకరించి వాటన్నింటినీ క్రోడీకరించి సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సిఎంకు అందజేస్తామని చెప్పారు. ప్రజలు ఇప్పటి నుండే కలెక్టర్లకు తమ వినతులను ఇవ్వొచ్చునని, వినతులు ఇచ్చేందుకు సెప్టెంబర్ 2 ఆఖరు తేదీ అని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులతోపాటు కొత్త జిల్లాల ఏర్పాటు అంశాన్ని కూడా జిఓఎం పరిశీలిస్తుందని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో జిఓఎంకు సంబంధం లేదని, వాటి జోలికి పోవడం లేదని అన్నారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రభుత్వానికి ఆదాయం పెరగడం లక్ష్యంగా తమ సూచనలు ఉంటాయని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు గిరిజనులకు అందుబాటులో ఉండేవిధంగా రెండు గిరిజన ప్రాంతాలను కూడా మంత్రుల బృందం పర్యటించి వారి నుండి అభిప్రాయాలు తీసుకుంటుందని చెప్పారు.

**ప్రజల నుండి వినతులు**

జిఓఎం సమావేశం జరుగుతూ ఉండగానే దాదాపు 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై మంత్రుల బృందానికి తమ వినతులను సమర్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే చీరాల నుండి వచ్చిన కొందరు బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా మురపాక నుండి వచ్చిన బిఎస్ నాయుడుతోపాటు ఆ గ్రామస్తులు తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. క్రిష్ణా జిల్లా మడిచర్ల గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మరియు ఆ గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని బాపులపాడు మండలం నుండి తీసేసి నూజీవీడు మండలంలో గానీ, ముసునూరు మండలంలో గానీ కలపాలని కోరారు.

# మహిళలకు ఉచిత బస్సు

>> బస్సులు,అద్దె బస్సులు ఈ 2779 ఉన్నాయి.ఈ బస్సుల ద్వారా ఆర్టీసీకి ఏడాదికి7176 కోట్ల ఆదాయం వస్తుంది. సగటున రోజుకు ఆర్టీసీకి 15 కోట్లు ఆదాయం వస్తుంది. ప్రతిరోజు ఆర్టిసి 33.55 లక్షల మంది ప్రయాణికులను గమ్యాన్ని చేరుస్తోంది. 38.59 కిలోమీటర్ల పరిధిలో ఆర్టీసీకి నెట్వర్క్ ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు 14,123 గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతోందన్నారు. ప్రతి బస్సులో ఆక్యుపెన్సి రేట్ 73.67 శాతం. అయితే ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత ఈ రేటు ఏ మేరకు పెరుగుతుందో పరిశీలించాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఎలక్ట్రికల్ బస్సులు అదనంగా తీసుకోవాలని నిర్ణయించాం. రద్దీకి అనుగుణంగా దాదాపు 1500 మంది డ్రైవర్లను పిలిచిన వెంటనే డ్యూటీకి వచ్చేలా ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి తెలిపారు. పరిస్థితిని బట్టి మహిళకు మరింత మెరుగైన సేవలు ఆర్టీసీ ద్వారా ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని తెలిపారు. రద్దీకి అనుగుణంగా మహిళలకు ఆర్టీసీ డిపోల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఉచిత మహిళల ప్రయాణం ద్వారా ఆర్థికంగా ప్రతి ఏటా 2400 కోట్లు భారమైన వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ పథకాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్ది ఇతర రాష్ట్రాలు ఆంధ్ర వైపు చూసేలా చేస్తామని రాంప్రసాద్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్,మెట్రో బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదురకాల బస్సులే రాష్ట్రంలో 85 శాతం పైబడి ప్రయాణికులను రవాణా చేయడం గుర్తుంచుకోవాలని వెల్లడించారు. అందుకే ఈ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాన్ని కల్పించినట్లు వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని,ఈ కమిటీ అధ్యయనం తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. అంతేకాక ఎన్నికల హామీలన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేస్తామని రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

# స్వాతంత్ర్య వేడుకలు

>> నగరపాలక సంస్థ, సాధారణ పరిపాలన శాఖ, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, ఫైర్ శాఖలతో సమన్వం చేసుకుని ఇటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రణాళికబద్ధంగా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు విఐపిలు, వివిఐపిలకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు ఉండాలని, వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ను మరొకసారి పరిశీలించి లోటుపాట్లు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీవో కే చైతన్య, అడిషనల్ సిపి కేజీవి సరిత, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# నదులు పరవళ్లు

>> స్థానికులతో పాటు పర్యాటకులు తరలి వస్తున్నారు.

చాపాడు మండలం సీతారామపురం వద్ద కుందూనదిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న వరద నీటితో పాటు కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో కుందూ పరివాహక ప్రాంతంలోని వాగులు, వంకల నుంచి నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా సీతారామపురం వద్ద దాదాపు 18,000ల క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

వరద ప్రవాహం వెంట వస్తున్న గుర్రపు డెక్క పెద్ద ఎత్తున కొట్టుకొని వంతెన కింద నుంచి వరద వెళ్లే మార్గంలో అడ్డుపడుతోంది. నిర్లక్ష్యం చేసే వంతెనకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

14-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి రా.2.07
రేవతి ఉ.9.05
వర్జ్యం : రా.3.51-5.21
దు.ఉ.10.06-10.57, 2) 3.11-4.02
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. సంతాన విద్యావిషయంలో పట్ల శ్రద్ధ కనబరుస్తారు.

**వృషభం:** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఉద్యోగులకు బదిలీల సూచన.

**కర్కాటకం:** సన్నిహితులకు మీ సహాయ సహకారాలు అందిస్తారు. క్రీడలయందు ఆసక్తి కలిగివుంటారు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** పదేపదే మీ సహాయాన్ని ఆర్జించే కొందరిని మీకు దూరంగా ఉంటుతారు.

**తుల :** ఇంటాబయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**ధనుస్సు:** సంఘంలో మీకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. గృహం కొనుగోలుచేస్తారు.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** క్రయ విక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం శ్రేయస్కరం.

**మీనం :** ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు. స్థలాలు, గృహం కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

## అమరావతిలో బసవతారకం

# కేన్సర్ కేర్ క్యాంపస్

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రికి మొదటి విడతలో రూ.750 కోట్లు ఖర్చు చేస్తున్నామని హిందుపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు, దాతలు ముందుకొస్తున్నారని చెప్పారు. మొదటి విడత పనులు 2028 కల్లా పూర్తిచేసి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గుండె జబ్బుల స్థానంలో కేన్సర్ జబ్బులు ఇటీవల పెరిగాయని తెలిపారు. క్యాన్సర్ పరిశోధనలు కూడా ఇక్కడే నిర్వహించేలా సౌకర్యాలు కల్పించనున్నట్లు బాలకృష్ణ వివరించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు సమీపంలో బసవతారకం కేన్సర్ ఆసుప్రతికి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అత్యుత్తమ కేన్సర్ ఆసుపత్రిగా దేశంలోనే బసవతారకం కేన్సర్ ఆసుప్రతి మంచి పేరు తెచ్చుకుంది. అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందిస్తున్నాం. అదేవిధంగా రోగులకు రేడియేషన్ కోసం అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశాం. మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాం. హాస్పిటల్‌కి క్యాన్సర్ నిపుణులు నోరి దత్తాత్రేయ ఇస్తున్న సహకారం మరువలేనిది.అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందని బాలకృష్ణ పేర్కొన్నారు. ఆ తర్వాత కొన్ని అంధకార పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. రాజధాని అమరావతిలో 21 ఎకరాల్లో బసవతారకం కేన్సర్ ఆసుప్రతిని ఏర్పాటు చేయనున్నారు. ఈ క్యాంపస్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనతోపాటు రోగుల సంరక్షణకు ఎక్స్‌లెన్సీ సెంటర్ అందుబాటులోకి తెస్తారు. తొలి దశలో 500 పడకల సామర్థంతో విస్తృత శ్రేణి ఆంకాలజీ సేవలు అందించనున్నారు. అదేవిధంగా రూ.750 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు, అధునాతన పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర ప్రక్రియలకు ఇంటిగ్రేటెడ్ కేర్ మోడల్‌తో ఏర్పాటుచేసి 2028 నాటికి ఆపరేషన్లు ప్రారంభించాలని భావిస్తున్నారు. రెండో దశలో పడకల స్థాయి వెయ్యికి పెంచుతారు. ప్రత్యేక విభాగాలు, పరిశోధన విభాగాల ఏర్పాటు, క్లిష్టమైన, అధునాతన కేన్సర్‌కేసులకు ప్రాంతీయ రిఫరల్‌కేంద్రంగా ఈ క్యాంపస్‌ను తీర్చిదిద్దనున్నారు.



బుధవారం హైకోర్టులో న్యాయమూర్తులు ప్రమాణం స్వీకారం చేస్తున్న దృశ్యం

## ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా

# నలుగురు ప్రమాణ స్వీకారం

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో నలుగురు అదనపు న్యాయ మూర్తులు న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. రాష్ట్ర హైకోర్టులో ఇప్పటి వరకూ అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న జస్టిస్ హరినాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి మండవ (కిరణ్మయి కనపర్తి), జస్టిస్ సుమతి జగడం, జస్టిస్ న్యాపతి విజయ్‌లను న్యాయమూర్తులుగా నియమిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మొదటి కోర్టు హాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆనలుగురు అదనపు న్యాయమూర్తులచే న్యాయమూర్తులుగా ప్రమాణం స్వీకారం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాధ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏదీ ప్రజాస్వామ్యం?

>> కలు జరిగాయంటే.. ఎక్కడైనా ఏ ఊరి ఓటర్లు ఆ ఊరిలోనే ఓట్లు వేస్తారు. ఎప్పుడైనా, ఎక్కడైనా అదే జరుగుతుంది. ఓటర్లు వారి సొంత ఊళ్లలోనే ఓటేయడం సహజం. ఎప్పుడూ అదే జరుగుతుంది.కానీ, ఇక్కడ చంద్రబాబు కుట్రలు ఎలా ఉన్నాయంటే.. పోలింగ్ బూత్‌లు మార్చేశారు. ఎర్రబల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, నల్లగొండవారిపల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, మళ్లీ నల్లపురెడ్డిపల్లి వారు ఎర్రబల్లికి.. ఇంకా నల్లపురెడ్డిపల్లి నుంచి నల్లగొండవారిపల్లికి పోయి ఓటు వేయాలంట. 4 కి.మీ నడిచి పోవాలని చూశారు. అలా పోలింగ్ సెంటర్లు అక్కడిది ఇక్కడ.. ఇక్కడిది అక్కడికి మార్చారు. ఓట్లు వేయకూడదు. అదే వారి లక్ష్యమన్నారు.దాదాపు 10,600 ఓట్లకు గానూ, 4 వేల ఓట్లకు సంబంధించిన పరిస్థితి ఇది. స్కెచ్ అక్కడే మొదలైంది. అంటే, ఇంకా వారి ఆలోచన ఏమిటంటే, ఓటర్లు 4 కి.మీ నడిచి పోతుంటే బెదిరించాలి. దాడి చేసి అడ్డగించాలి. ఓటేయకుండా చూడాలి. నిన్న అదే జరిగింది. పులివెందుల జడ్పీటీసీ కింద ఆరు పంచాయితీలు, 15 పోలింగ్ కేంద్రాలు ఉంటే.. ఆ ఆరు పంచాయితీల్లో భద్రత పేరుతో 700 మంది పోలీసులను పెట్టారు. ప్రజలకు భద్రత కోసం కాదు. కేవలం వారిని భయపెట్టడం కోసమే అంత మంది పోలీసులు. ఉ.4 గం. కల్లా ఇతర గ్రామాల నుంచి వచ్చిన వారు ఆయా గ్రామాల్లో మకాం వేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఒక్కో బూత్‌కు దాదాపు 400 మంది పాగా వేశారు. పోలీసుల సమక్షంలోనే అదంతా జరిగిందని ఆరోపించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లుఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఎపి

>> ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు.

**బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించాలి..**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్థంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని సిఎం అధికారులకు సూచించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు.

మరోవైపు సెన్సార్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సిఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికికూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సిఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపైస్పందించిన సిఎం విద్యుత్ డిమాండ్‌కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలనిఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్‌స్వాపింగ్ లాంటి విధానాలనుఅనుసరించాలని సూచించారు.

**విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గాలి..**

విద్యుత్ ఉత్పత్తి వ్యయంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్‌ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్‌ఉత్పత్తి సాధ్యమనితద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్‌కు రూ.56 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఎపిలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

**సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి..**

రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్‌టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవల్ని వాట్సప్ మనమిత్రద్వారా అందించాలని పేర్కొన్నారు. ఎపి జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్ర నుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లోవోల్టేజి సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాతబడిన విద్యుత్ లైన్లను కూడా ఎఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సిఎంసూచించారు. దీని కోసం ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సిఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా విద్యుత్‌సరఫరా జరగాలని సిఎం విద్యుత్ అధికారులను ఆదేశించారు.

# తిరుమల సమాచారం

## అన్నమయ్యకీర్తనలు భక్తప్రపంచానికి అందాలి

### - రాష్ట్రస్థాయిలో యువతకు పోటీలు నిర్వహించాలి :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య కీర్తనలను సకాలంలో రికార్డ్‌చేసి భక్తప్రపంచానికి అందించేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నమయ్య 14,973 కీర్తనలను ఆలపించారని, ఇందులో 4,850 కీర్తనలను ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ రికార్డుచేసి 4,540 కీర్తనలను మాత్రమే అప్‌లోడ్‌చేశారన్నారు. అన్నమయ్య కీర్తనలపై రాష్ట్రస్థాయి,ప్రాంతీయస్థాయి. జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించి యువతను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అన్నమాచార్యప్రాజెక్టుపై బుధవారం రాత్రి టిటిడి ఇఒ శ్యామలరావు ,జెఇఒ వీరబ్రహ్మం, ధార్మికప్రాజెక్టుల ప్రత్యేక అధికారి రాజగోపాల్; అన్నమాచార్యప్రాజెక్ట్ సంచాలకురాలు డాక్టర్‌సి.లత, ఎస్వీరికార్డింగ్ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి విబీషణశర్మతో సమావేశం నిర్వహించారు.అన్నమయ్యకీర్తనలను ప్రాచుర్యంలోనికి తీసుకువచ్చేందుకు యూట్యూబ్‌ఛానెల్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలన్నారు. టిటిడి నిబంధనల మేరకు యువనవతరం గాయకులతో అన్నమయ్య కీర్తలను రికార్డ్‌చేయాలని సూచించారు. యువతకు మరింత చేరువయ్యేలా చూడాలన్నారు.

## రూ.25లక్షలు విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన బంగారులక్ష్మీపతకం విరాళం



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన బంగారుదేవుడు ...కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఓ దాత వజ్రం,వైజయంతి పొదిగిన బంగారులక్ష్మీపతకాన్ని విరాళంగా అందించాడు. బెంగుళూరుకు చెందిన దాత కెఎం శ్రీనివాసమూర్తి శ్రీవారి పంచభేరాల్లో ఒకరైన భోగశ్రీనివాసమూర్తికి అలంకరించేందుకు 148గ్రాముల బరువుగల 25లక్షలు రూపాయలు విలువైన లక్ష్మీపతకాన్ని అందజేశారు. బుధవారం ఉదయం ఆలయంలోపల రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత అందజేశారు. తిరుమలేశునిపై భక్తివిశ్వాసాలతో ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు.

## ఎస్వీ అన్నప్రసాదానికి రూ.కోటి విరాళం



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఓ దాత బుధవారం ఉదయం ఒకకోటి రూపాయలు విరాళాలిచ్చాడు. బెంగుళూరుకు చెందిన కల్యాణ్‌రామన్ కృష్ణమూర్తి అనే దాత ఈ భారీ విరాళాలకు సంబంధించి డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశాడు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం తెలంగాణ బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమెరికాలోనూ శ్రీవారి ఆలయం నిర్వహణ అద్భుతంగా ఉంది

### - తెలంగాణ మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, అమెరికాలోనూ శ్రీవారి ఆలయం నిర్వహణ అద్భుతంగా ఉందని తెలంగాణమాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తిరుమల గతంలోకంటే ఇప్పుడు చాలా బావుందని, ఆలయంలోపల చక్కటి దర్శన ఏర్పాట్లు చేశారని అభినందించారు. తెలంగాణ నుండి తిరుమలకు వచ్చే భక్తులకు టిటిడి మంచి దర్శనాలు చేయిస్తోందన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాల తెలుగువారంతా ఒక్కటేనని అన్నారు. తెలంగాణలో ఉన్న ఆంధ్రవాసులూ ఆత్మీయులేనని మాజీమంత్రి వ్యాఖ్యానించారు. దేవుని ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల్లో మంచివర్షాలు కురుస్తున్నాయని, నీటికొరత లేదన్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని ఆయన దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి భక్తులను మోసంచేస్తున్న నకిలీ వెబ్‌సైట్‌లు తొలగింపు

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులను దర్శనం, వసతి,లడ్డూల పేరుతో పలురకాలుగా మోసం చేసి అందినకాడికి వసూలుచేస్తున్న మోసగాళ్ళకు చెక్‌పెట్టేలా తిరుపతి జిల్లా పోలీసులు చర్యలు తీసుకున్నారు. భక్తుల నుండి అందుతున్న ఫిర్యాదులతో టిటిడి అదికారుల సూచనలతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల పోలీసులు, తిరుపతి జిల్లా పోలీస్ ఐటి విభాగం నకిలీ వెబ్‌సైట్‌లను గూగుల్ సెర్చ్‌నుండి 30వరకు తొలగించారు. ఆ 30 నకిలీ వెబ్‌సైట్‌లు నిర్వాహకులపై చర్యలకు సిద్దమవుతున్నారు. తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులు టిటిడి అధికారిక వెబ్‌సైట్"డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఒఆర్‌జి"లోనే దర్శనం, వసతి బుక్‌చేసుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు కోరారు. భక్తులు నకిలీ వెబ్‌సైట్‌లో విశ్రాంతి గృహాలు, అఖిలాండం వంటి సైట్లు ఏవీకూడా అధికారికం కాదని, నకిలీవిగా తెలుసుకోవాలన్నారు.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

NIWAS HOUSING FINANCE

**స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) వడ్డీ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది. చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNLEALAP-10230036703 | 1. కాకర వెంకటేష్ (రుణగ్రహీత) 2. కాకర లీలా వరలక్ష్మి (సహ-రుణగ్రహీత) 3. కాకర అప్పమ్మ (సహ-రుణగ్రహీత) | రూ.7,05,808/- (రూపాయలు ఏడు లక్షల ఐదు వేల ఎనిమిది వందల ఎనిమిది మాత్రమే) తేదీ: 20-మే-2025 | 12-08-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : ఇ.నం.3-140 కలిగి, S. నం.49/2, అసెస్‌మెంట్ నం.753, రామాలయం గుడి దగ్గర, వెంకట కృష్ణరాయపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సామర్లకోట మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533434. 151.11 చ.గ. కలిగి ఉన్నది, ఆస్తి యొక్క మొత్తం అదంతా. ఈ విధంగా సరిహద్దులు: తూర్పు: 34"-0" తిరగటి అప్పారావుకు చెందిన ఇల్లు, పడమర: 34"-0" కాకర సత్తిరాజుకు చెందిన ఇల్లు, ఉత్తరం: 40"-0" పైలా పెద్ద సన్యాసిరావుకు చెందిన ఇల్లు, దక్షిణం: 40"-0" రోడ్.

ప్రదేశం : తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్
తేదీ : 14.08.2025

సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున


## గ్రంథాలయాలకు కంప్యూటర్లు,టివిలు, స్మార్ట్ ఫోన్లు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ, ఠాగూర్ గ్రంథాలయంలో బుధవారంఉదయం శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్,,శిక్షణ ఫౌండేషన్ (బెంగుళూరు) కృష్ణాజిల్లాలో ఎంపిక చేసిన శాఖా గ్రంథాలయాలకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను, రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఏ కృష్ణమోహన్,ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ అందజేసారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లాలో 70 శాఖా గ్రంథాలయాలను ఎంపిక చేశారన్నారు,ఈరోజు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందచెయ్యడం జరిగినది.యువతకు,, మహిళలకు,, నిరుద్యోగులకు,, విద్యార్థులకు,,ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా ఎంతో ఉపయోగం ఉందని తెలియజేశారు. ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ మాట్లాడుతూ ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ చాలా అవసరమని,, ఎంపిక చేసిన గ్రంథాలయాలకు రెండు.కంప్యూటర్స్,,ఒక స్మార్ట్ టీవీ, ఒకస్మార్ట్ ఫోన్,,ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ ఫౌండేషన్ టీం ప్రతినిధులు డి. సత్యనారాయణ. రాజారావు, బి. బుచ్చిబాబు, బి. కార్తీక్ మరియు కార్యదర్శి పాల్గొన్నారు.




## వర్షాలు, వరదలపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దు

### - సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాలు,వరదలపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలకు విజ్ఞప్తి చేసారు.భారీ వర్షాల రీత్యా అన్ని సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు.ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు.ఇందుకు అన్ని స్థాయిల అధికార యంత్రాంగం అందుబాటులో ఉందని తెలిపారు . ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో రేపు.. అంటే గురువారం కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని.. ఈ క్రమంలోర జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి కీలక సూచన చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి కీలక సూచన చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు. వరద ప్రవాహం కారణంగా.. మొదటి ప్రమాద హెచ్చరిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు.

నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, చెట్ల వద్ద ఉండరాదని ప్రజలకు మంత్రి అనిత సూచించారు.

మరోవైపు భారీ వర్షాలు, అల్ప పీడనం ఏర్పడిన వేళ.. సోషల్ మీడియాలోని వదంతులును నమ్మవద్దంటూ ప్రజలకు కీలక సూచన చేశారు. చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శి జి. జయలక్ష్మీ, డైరెక్టర్ ప్రఖర్ జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.NIT No.1269/22/E/TO/2025-26, Dt.12-08-2025.
Selection of Architect / Consulting Firm for
"Preparation of DPR for construction of Modern abattoir, Vizianagaram"

| | |
|---|---|
| Download start date & time | Dt.14-08-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.29-08-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date & Time | Dt.29-08-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt: 29-08-2025 after 4.30 P.M. |

Contact Nos.9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in.
COMMISSIONER


## ఆక్వాకల్చర్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలుపుతాం

### వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త ప్రతినిధి** ఆక్వాకల్చర్ రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో నిలుపుతామని వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని మత్స్య సంపద, ఉత్పత్తి నాణ్యత, ఎగుమతి అవకాశాలు, మరియు రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో అక్వాకల్చర్ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అనుకూల పద్ధతులు, శాస్త్రీయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంపుతో పాటు, అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యకారులు, ఆక్వా రైతులు, పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యావరణం మరియు ప్రజారోగ్యం రక్షణ ప్రథమ కర్తవ్యమని, రైతుల సంక్షేమం, ఎగుమతుల ప్రోత్సాహం, కొత్త ఉపాధి అవకాశాల దిశగా రాష్ట్రానికి మైలురాయిగా నిలుస్తాయని మంత్రి స్పష్టం చేశారు తమ ఆక్వా చెరువులను ఆన్లైన్లో సులభంగా నమోదు చేసుకోవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడానికి ప్రతి అక్వాకల్చర్ రైతు తమ చెరువులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సముద్ర ఆహార ఎగుమతుల నాణ్యతను, ట్రేసబిలిటీని మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. డిపట్టా, అసైన్, సీజేఎఫ్ఎస్ భూములపై చేపల పెంపకం చేస్తున్న రైతులకు ఏపీ ఎస్ ఏ డి ఏ చట్టం ప్రకారం సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని తెలిపారు. దీని ద్వారా వారు ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయం పొందే అవకాశం కలుగుతుందని తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో పౌల్ట్రీ వ్యర్థాలను చేపల ఆహారంగా వాడుతున్నట్లు గుర్తించామని మంత్రి అన్నారు. ఇది ప్రజారోగ్యానికి హానికరంతో పాటు నీటి కాలుష్యం కావడంతో ఈ ప్రక్రియను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రైతులు వెంటనే ఈ విధానాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. చెరువుల యజమానులు చికెన్ వ్యర్థాలను చేపల ఆహారంగా వేసినట్లు రుజువైతే వెంటనే వారి లైసెన్స్ లను రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సముద్ర . జలాశయ ఫిష్ కల్చర్ విధానాలకు ఆమోదం..రాష్ట్రంలో మారికల్చర్ రిజర్వాయర్ కేజ్ కల్చర్ విధానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా సముద్ర తీరప్రాంతాలు మరియు జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి, మత్స్యకారులు మరియు మహిళా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యం. అనువైన 4-5 ప్రాంతాలను ఎంపిక చేసిన తీరప్రాంతాల్లో సముద్ర నాచు సాగును ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. భవిష్యత్ లో మరింత విస్తరించేందుకు చర్యలు తీసకుంటారు. 2025 ఆగస్టు 27 నుండి భారతీయ రొయ్య ఎగుమతులపై అమెరికా విధిస్తున్న 50 టారిఫ్‌ల ప్రభావాన్ని తగ్గించేందుకు మంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎంపీఇడిఏ సహకారంతో దక్షిణ కొరియా, యూరోప్, యూకే, మిడిల్ ఈస్ట్, రష్యా, ఆఫ్రికా వంటి కొత్త మార్కెట్లను అన్వేషించాలని సూచించారు. యూకేతో కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల చెక్కును అందించిన డిజిపి

**విజయవాడ ఆగస్ట్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదంలో మరణించిన అనంతపురానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ వి. నారాయణ నాయక్ కుటుంబానికి కోటి రూపాయల చెక్కును బుధవారం తన కార్యాలయంలో అందజేసిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బందికి ఎస్‌బిఐ పోలీస్ శాలరీ ప్యాకేజీ లో భాగంగా కోటి రూపాయల చెక్కును నారాయణ నాయక్ సతీమణి శాంతిబాయికి అందజేసిన డీజీపీ. అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ జనవరి 17, 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఫిబ్రవరి 7, 2025న మరణించిన నారాయణ నాయక్. నారాయణ నాయక్ కు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## దువ్వాడలో సెనర్జిస్ కంపెనీ ఉద్యోగుల ఆందోళన


**గాజువాక, ఆగష్టు 13,ప్రభాతవార్త:** దువ్వాడ వీఎస్సీ జెడ్ ఆవరణలో సెనర్జీస్ కంపెనీ ఉద్యోగులు బుధవారం ఆందోళన బాట చేపట్టి రోడ్డెక్కి నినాదాలు చేశారు. రాజీవ్ నగర్ నుంచి కూర్మన్నపాలెం వరకు ర్యాలీ నిర్వహించి యాజ మాన్యం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లా డుతూ ఏడాది కాలంలో ఆరు నెలలు మాత్రమే జీతాలు ఇచ్చారని, బకాయిలు చెల్లిస్తామని యాజమాన్యం లిఖితపూర్వకంగా హామీ ఇచ్చింది.

## భక్తుల ఫీడ్‌బ్యాక్ ప్రామాణికం!

### విఐపి బ్రేక్ దర్శనాలు మార్పుదిశగా ఆలోచన

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ గోవిందా.. వడ్డీకాసులవాడ గోవింద నామస్మరణ చేస్తూ ఎంతో భక్తివిశ్వాసాలతో తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు దేవదేవుని దర్శన అవకాశాలు మరింత సులభతరం చేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆలోచన చేస్తోంది. ఇప్పటికే తిరుమలలో టిటిడి పాలకమండలి తీసుకున్న కొన్ని దర్శనాల నిర్ణయాలతో సామాన్యభక్తులు సంతోషంగా,సంతృప్తికరంగా గోవిందుని దర్శనం చేసుకోగలుగుతున్నారు. తెల్లవారుజామున 3.30గంటలకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో వేచివుండే సామాన్యభక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం 5.30గంటలకే విఐపి బ్రేక్ దర్శనాలు ప్రారంభించి 7.30-8గంటలలోపే ముగించేలా చూస్తున్నారు. ఆ తరువాత ఉదయం 10గంటల వరకు సామాన్యభక్తులకు నిరంతరాయంగా ఆలయంలోపలకు అనుమతించి శ్రీవారిని దర్శించుకునే విధానం బావుందని భక్తులు అభిప్రాయం . ఉదయం 10.15గంటల నుండి మధ్యాహ్నం 12.30-1గంట వరకు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు భక్తులు, టిటిడి ఉద్యోగులు భక్తులకు దర్శనాలు చేయిస్తున్నారు. ఈ విధానం వల్ల సామాన్యభక్తుల దర్శనాల్లో కొంత తేడాలొస్తున్నాయనేది భక్తుల నుండి సేకరించిన అభిప్రాయం. దీంతో విఐపి బ్రేక్ దర్శనాలను దశాబ్దకాలం క్రింద అమలుచేసిన తరహాలోనే మళ్ళీ సాయంత్రం వేళ విఐపి బ్రేక్ దర్శనాలు అమలుచేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలనలోకి తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలపై 2వేల వరకు టిక్కెట్లు మంజూరవుతున్నాయి. కేంద్రమంత్రులు, రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు వారి సిఫార్సులేఖలపై 1,500వరకు బ్రేక్ టిక్కెట్లు ,టిటిడి పాలకమండలి ఛైర్మన్ ,సభ్యుల లేఖలపై 500వరకు ,దాతలు, స్వయంగా వస్తున్న ప్రోటోకాల్ విఐపిలకు 600వరకు దర్శనాల విఐపి బ్రేక్‌లు, 1,500వరకు శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లుపై భక్తులు పలు రకాల సమయాల్లో శ్రీవారిని దర్శనం చేసుకోవడం జరుగుతోంది.

## రైల్వే మజ్దూర్ యూనియన్ స్టేషన్ బ్రాంచి కొత్త పాలక మండలి



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 13,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు స్టేషన్ బ్రాంచికు కొత్త పాలక మండలిని సభ్యులు ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన స్టేషన్ బ్రాంచి సర్వసభ్య సమావేశంలో కార్మికులు ఈ మేరకు రానున్న మూడేళ్ల కాలవ్యవధికి కొత్త పాలకమండలిని ఎన్నుకున్నారు. స్టేషన్ బ్రాంచి చైర్మన్‌గా జి రాజేష్, కార్యదర్శిగా జాఫర్ ఖాన్, కోశాధికారిగా జి మహబూబ్ బాషలతో పాటు నలుగురు వైస్ చైర్మన్‌లను, మరో ముగ్గురు సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు.


**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ)**
లెనిన్ సెంటర్, గవర్నరుపేట్, విజయవాడ - 520002

**నోటీసు**

ఆన్‌లైన్ ప్రతిపాదన నెం.:FP/AP/REDIV/536825/2025 తేది:26/06/2025
విషయం: అమరావతి రాజధాని నగరంలోని E13 ట్రంక్ రోడును NH 16 కు అనుసంధానించే రోడు నిర్మాణం కోసం గుంటూరు డివిజన్‌లోని తాడేపల్లి RF లోని కంపార్ట్‌మెంట్ నెం. 132 లో 0.21 హెక్టార్ల పునఃమళ్లింపు ప్రతిపాదన. కమిషనర్, APCRDA, విజయవాడ.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం ప్రాదేశిక అధికృత కమిటీ ఆమోదం ఆధారంగా పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ప్రాదేశిక కార్యాలయం, చెన్నైకు అనుబంధంగా విజయవాడలోని ఉప కార్యాలయం వారి నుంచి ముందస్తు అనుమతి కోరుతూ.., 18-06-2025న మార్పులు చేసిన 1980 వన సంరక్షణ అధినియం సెక్షన్ 2(1) కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన FP/AP/REDIV/536825/2025 ను సూచించడమైనది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత, అమరావతి రాజధాని నగరంలోని E13 ట్రంక్ రోడును NH 16కి అనుసంధానించే రోడు నిర్మాణం కోసం తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ (RF), గుంటూరు డివిజన్‌లోని కంపార్ట్‌మెంట్ నెంబర్ 132లో 0.21 హెక్టార్ల పునఃమళ్లింపు ప్రతిపాదనకు వన సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియం, 1980 సెక్షన్ 2(1) కింద కేంద్ర ప్రభుత్వం ఫేజ్-I క్లియరెన్స్ ఈ క్రింది షరతులకు లోబడి, కమిషనర్, APCRDA, విజయవాడకు, సూత్రప్రాయంగా ఆమోదం మంజూరు చేయబడింది. ఈ అనుమతి క్రింది నిబంధనలకు లోబడి మంజూరు చేయబడింది:

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 1. | సాధారణ షరతులు |
| 1.1 | మార్చబడిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితిలో ఎటువంటి మార్పు లేదు. |
| 1.2 | ప్రాజెక్టు కోసం ఉపయోగించిన మొత్తం అటవీ ప్రాంతం 0.21 హెక్టార్లకు మించకూడదు. |
| 1.3 | బదిలీ చేయబడిన అటవీ భూమి సరిహద్దును, ప్రాజెక్టు ఖర్చుతో గుర్తించాలి. అందులో నాలుగు అడుగుల ఎత్తులో సిమెంట్ కాంక్రీట్ స్తంభాలను ఏర్పాటు చేయాలి. ప్రతి పిల్లర్‌కు సీరియల్ నంబర్ ఉండాలి. ప్రతి పిల్లర్ ముందు, వెనుక బేరింగ్ మరియు స్తంభానికి స్తంభానికి మధ్య సరైన దూరం ఉండాలి. అటవీ భూమి యొక్క ఛాయాచిత్రాలు హద్దు నిర్ధారణను సమ్మతి నివేదికతో పాటు సమర్పించాలి. |
| 1.4 | పరిహార అటవీ పెంపకానికి మరియు నిర్వహణకు అయ్యే ఖర్చును యూజర్ ఏజెన్సీ ప్రస్తుత వేతన రేటు ప్రకారం రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ చేస్తుంది. ఈ పథకంలో తదుపరి సంవత్సరాలకు షెడ్యూల్ చేయబడిన పనులకు అంచనా వేసిన వ్యయ పెరుగుదలకు తగిన నిబంధనలు ఉండవచ్చు. |
| 1.5 | గౌరవనీయులైన భారత సుప్రీంకోర్టు తేదీ 28.03.2008, 24.04.2008 మరియు 09.05.2008 తేదీలలో రిట్ పిటిషన్ (సివిల్) నం. 202/1995 మరియు ఈ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రతిపాదన ప్రకారం, మళ్లించబడుతున్న అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ (NPV) ను అటవీ శాఖకు బదలాయించవలెను. ఈ విషయంలో ఈ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు 05.02.2009 తేదీ 5-3/2007-FC ద్వారా ఇవ్వబడ్డాయి. |
| 1.6 | ప్రస్తుత రేటు ప్రకారం నికర ప్రస్తుత విలువ (NPV) చెల్లించే సమయంలో, గౌరవనీయులైన భారత సుప్రీంకోర్టు తుది నిర్ణయం ప్రకారం, వినియోగదారు ఏజెన్సీ నిర్ణయించబడితే, అదనపు NPV మొత్తాన్ని చెల్లించడానికి ఒక హామీని ఇవ్వాలి. |
| 1.7 | యూజర్ ఏజెన్సీ పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతి పొందాలి. |
| 1.8 | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అటవీ భూమిలో ఎటువంటి కార్మికుల క్యాంపులు నిర్వహించకూడదు. |
| 1.9 | వినియోగదారు ఏజెన్సీ, సైట్‌లో పనిచేస్తున్న కార్మికులు మరియు సిబ్బందికి ఇంధనం, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ ఇంధనం అందించాలి. తద్వారా సమీప అటవీ ప్రాంతాలకు ఎటువంటి హాని మరియు ఒత్తిడి రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. |
| 1.10 | అటవీ భూమి ప్రతిపాదనలలో ఉద్దేశించిన ప్రాజెక్టులో నిర్దేశించినవి మినహా మరే ఇతర ఉద్దేశ్యాలకు ఉపయోగించకూడదు. |
| 1.11 | ప్రతిపాదించిన లేఅవుట్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదం లేకుండా మార్పు చేయకూడదు. |
| 1.12 | మార్పుటకు ప్రతిపాదించబడిన అటవీ భూమి కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏదేని ఇతర ఏజెన్సీ, శాఖ, లేదా వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలోనూ బదలాయించకూడదు. |
| 1.13 | అటవీ భూమి పరిసర ప్రాంతాలలో వృక్ష, జంతుజాలమునకు ఎటువంటి నష్టం కలుగకూడదు. |
| 1.14 | వృక్షాలను నరికే పనిని తప్పనిసరి అయినప్పుడే మాత్రమే చేయాలి మరియు రాష్ట్ర అటవీ శాఖ యొక్క పర్యవేక్షణలో మాత్రమే ఆ పని చేయాలి. |
| 1.15 | అటవీ భూమిని మళ్లించాల్సి ఉంటే, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయేతర అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 ప్రకారం, MoEF జారీ చేసిన సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా హక్కుల పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలి. |
| 1.16 | వినియోగదారు ఏజెన్సీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు వర్తించే విధంగా, ప్రస్తుతానికి అమలులో ఉన్న అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలు మరియు మార్గదర్శకాల నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. |
| 1.17 | అడవులు మరియు వన్యప్రాణుల పరిరక్షణ, రక్షణ మరియు అభివృద్ధి దృష్ట్యా, ఈ మంత్రిత్వ శాఖ యొక్క సంబంధిత ప్రాంతీయ కార్యాలయం ఎప్పటికప్పుడు నిర్దేశించే ఏదైనా ఇతర షరతు వర్తిస్తుంది |
| 1.18 | ఏదైనా షరతులు పాటించుటలో ఉల్లంఘనకు వన(సంరక్షణ్ ఇవం సంవర్ధన్) అధినియం, 1980 చట్టం, నియమావళి మరియు సంబంధిత మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన విధంగా చర్యలు తీసుకోబడును. |
| 1.19 | ఈ ఆమోదం కింద మళ్లింపు వ్యవధి, వినియోగదారు ఏజెన్సీ లేదా ప్రాజెక్ట్ జీవితకాలం తరపున మంజూరు చేయబడే లీజు వ్యవధిలో సహ-ముగింపు అవుతుంది, ఏది తక్కువైతే అది. |
| 2. | ప్రామాణిక షరతులు |
| 2.1 | N/A |
| 3. | నిర్దిష్టమైన షరతులు |
| 3.1 | వర్తించే పరిహార అటవీకరణకు సంబంధించిన ఛార్జీలు, ఏవైనా ఉంటే, యూజర్ ఏజెన్సీ నుండి వసూలు చేయబడతాయి. |
| 3.2 | ఈ ప్రతిపాదన కింద మళ్లించబడుతున్న అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ (NPV), వర్తించే విధంగా, ఏదైనా ఉంటే, మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకం ప్రకారం 06/01/2022 తేదీ నం.5-3/2011-FC (వాల్యూం-I) ద్వారా యూజర్ ఏజెన్సీ ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తుంది. అవసరమైన నిధులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సంబంధిత రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం యొక్క CAMPA ఖాతాకు బదిలీ చేస్తారు. |
| 3.3 | మళ్లించబడే అటవీ ప్రాంతం మరియు CA ప్రాంతం యొక్క KML ఫైల్, వర్తిస్తే, e-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. |

పైన పేర్కొన్న నిబంధనలు అమలైనట్లుగా నివేదిక అందిన అనంతరం, ఈ ప్రతిపాదనను 1980 వనం సంరక్షణ ఏవం సంవర్ధన్ అధినియం యొక్క విభాగం 2 (1) ప్రకారం తుది అనుమతికి పరిశీలించబడుతుంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం పొందే వరకు అటవీ భూమి బదిలీ అమలు చేయబడదు. అదనంగా, ఈ ప్రాథమిక అనుమతి ఈ లేఖ జారీ తేదీ నుండి 2 సంవత్సరాల పాటు మాత్రమే చెల్లుబాటుగా ఉంటుందని గమనించాలి. నిర్దేశించిన 2 సంవత్సరాల్లో పై నిబంధనలను పాటించకపోతే, ఈ ప్రాథమిక అనుమతి దానికదే రద్దయినదిగాపరిగణించబడుతుంది.

Sd/-కమిషనర్, ఏపి సిఆర్‌డిఏ, విజయవాడ.

వార్త

తోటి వారికి మీ వల్ల హెచ్చు ఉపకారమూ, సాధ్యమైనంత తక్కువ అపకారమూ జరిగేటట్టు చూసుకోవడమే సరైన ప్రవర్తన.

-హెచ్. లాంగ్‌ఫెలో


# ఈ వాచాలత దేనికోసం?

ఇరు దేశాల మధ్య లేదా ఇరు వర్గాల మధ్య సంబంధాలు బెడిసికొట్టినప్పుడు అటువారు ఇటు వారిపై, ఇటు వారు అటువారిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ఎంతో సంయమనం అవసరం. కానీ దాయాది దేశం ఎన్నోసార్లు భంగపడినా ఇండియాపై తన వాచాలత ప్రదర్శిస్తూనే ఉంది. మీదు మిక్కిలి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్ మాత్రం అనేకసార్లు తమ దేశ వైషమ్యాలను పదేపదే కుట్రపూరిత మాటలతో హెచ్చరికలతో భారత్ మీద తెగబడుతున్నాడు. ఒకవక్క రెండు దేశాల మధ్య 'కాల్పుల విరమణ ఒప్పందం' అమలులో ఉన్నా మునీర్ మాత్రం తన అక్కసునంతా వెళ్లగక్కుతున్నారు. తన ద్వేషపూరిత వ్యాఖ్యానాలతో భారత్‌కు హెచ్చరికలు పంపడంలో ద్వేషాన్ని రగల్చడంలో ఆయనకు ఆయనే సాటి. ఆ కారణంచేతనే ఆనాటి పుల్వామా దాడి జరిగింది. పహల్గామ్‌లో యాత్రికులపై ఉగ్రదాడి జరిగిందంటే మునీర్ వ్యాఖ్యల పర్యవసానమే. ఉగ్రదాడులకు ప్రేరేపించింది. ఇన్నాళ్లు తన స్వదేశంలో నుంచే భారత్ మీద అవాకులు చవాకులు పేలిన అసీంతాజాగా అమెరికా గడ్డ మీదనుంచి భారత్‌కు హెచ్చరికలు చేస్తున్నాడు. అమెరికా నుంచి ఆ దేశ మిత్రదేశమైన భారత్‌పై ప్రేలాపనలుఎవరి వత్తాసుతో చేసినవో అర్థంచేసుకోలేని పరిస్థితి లేదు. భారత్ ఈ విషయంలో ఎంతో అప్రమత్తమై ఉన్నా యుద్ధకాంక్షతో ఉన్న పాక్ వైపరీత్యాలను అడుగడుగునా గుర్తించి ఎదుర్కోవాల్సిందే. ఇప్పుడు భారత్ అదే ధోరణిలో ముందడుగు వేస్తోంది. అమెరికా భారత్‌తో ట్రేడ్ డీల్స్ కుదుర్చుకోవడానికి ఒత్తిడి చేసే క్రమంలో పాక్‌ను ప్రయోగిస్తోందనే అభిప్రాయం కలుగుతోంది. భారతదేశ విభజన క్రమంలో దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారు. ఆ తర్వాతైనా ఎవరికి వారు వారి దేశాలను అభివృద్ధి చేసుకోవడంలో నిమగ్నమవ్వాల్సి ఉండగా పాకి స్థాన్ భారత్‌పై కయ్యానికి కాలుదువ్వుతోంది. నిన్నమొన్నటి కాల్పుల విరమణతో బుద్ధి తెచ్చుకోవాల్సింది పోయి పాక్ మళ్లీ మునీర్‌ను ముందుకు తెస్తోంది.మరోపక్క బెనజీర్ భుట్టో తనయుడు బిలావల్‌భుట్టో కూడా భారత్‌పై రెచ్చిపోతున్నాడు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌తో సింధుజలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. ఇప్పుడు సింధుజలాల గురించి పాక్ ఆర్మీ అధ్యక్షుడు ఆసిం మునీర్, బిలావల్ ఇద్దరూ కవ్వింపు మాటలు మాట్లాడుతున్నారు. సింధు నదిపై భారత్ ఆనకట్ట కడితే క్షిపణులతో పేల్చేస్తామని అమెరికాలోని ప్రవాస పాకిస్థానీ యుల సభలో ఆసిమ్ మునీర్ అన్న మాటలివి. భారత్ అనేది తళతళమెరిసే మెర్సిడెస్, హైవేపై ఫెరారీలా పరుగెడ్తుంది. పాకిస్థాన్ ఇసుక రాళ్లతో నిండిన డకోటా ట్రక్కు. ఎవరు ఎవరిని ఢీకొంటే ఎంత నష్టమో అర్థం చేసుకోవడం మంచిదని మునీర్ హితోక్తి హెచ్చరికలు చేస్తున్నాడు. పాకిస్థాన్‌తో పెట్టుకుంటే భారత్‌కు నష్టమని పాక్ ఆర్మీచీఫ్ వ్యాఖ్య. మేం మునిగితే సగం ప్రపంచాన్ని తమతోనే తీసుకెళ్తామని అందుకు అణుప్రయోగంసిద్ధంగా ఉందని హెచ్చరికలు చేశాడు.పాక్ ఉనికికి ముప్పువాటిల్లు తోందంటే చూస్తూ ఊరుకోబోమని, సగం ప్రపంచాన్ని తమతో తీసుకెళ్తామని యుద్ధం తీసుకొస్తామన్న ఆరోపణలు చేశారు. మునీర్ చేసిన వ్యాఖ్యలన్నీ భారత్ లక్ష్యంగాచేసినవే. అమెరికాలో ఉండగా మరో దేశస్థుడెవరూ భారత్ మీద అణుబెదిరింపులు చేయరు,చేయలేరు. కానీ మునీర్ తనకు ట్రంప్ ఇస్తున్న ప్రాముఖ్యాన్ని బట్టి భారత్ మీద మరింత రెచ్చిపోయాడు.పాకిస్థాన్ వద్ద క్షిపణులకుకొదవేం లేదు. కాల్పుల విరమణ సందర్భంగా జరిగిన వ్యవహారంలో భారత్‌కు స్పష్టత లేనందున మునీర్ తన పాక్‌ను మోస్తూ యుద్ధకాంక్షను వ్యక్తం చేస్తున్నాడు. ఇదంతా విభజన తాలూకు ఆవేదన, ఇటీవల యుద్ధాల్లో తోకముడిచిన సందర్భంలో అక్కసు.తాజాగా యుద్ధ సమయంలోభారత్ తీసుకున్న కఠిన చర్యలు కారణంగా పాక్ రగిలిపోతోంది. దీనికితోడు పాక్‌కు అనవసర ప్రాధాన్యత కల్పించడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలు కూడా అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సింధుజలాల ఒప్పందం ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం తప్పమరో ప్రత్యామ్నాయం ఉండదని తేల్చి పారేశారు. కాల్పుల విరమణ జరిగి మూడు నెలలు అయిపోయింది. భారత్ కూడా సర్దుకుంటోందనే అంచనాతో పాక్ ప్రధాని కూడా యూటర్న్ తీసుకున్నట్లు మాట్లాడుతున్నారు.పరోక్షంగా కూడా ఆయనకు భారత్‌తో సంధి కలిసి రాదనే ఉద్దేశంతో ఉన్నారు. అయితే భారత ప్రధాని నరేంద్రమోడీ 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతూనే ఉందనిభారత్ సైన్యం అప్రమత్తంగానే ఉన్నందున ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలమన్న ఆలోచనతో ఉన్నారు. పాక్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో సింధు నదీ జలాల ఒప్పందం అమలును భారత్ ఆపేసింది. దాంతో పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. పండే పంటలకు కూడా నీళ్లు అందని పరిస్థితి. ఈ నేపథ్యంలో బిలావల్ ప్రజల తరపున తానున్నానంటూ చెప్పుకునే ప్రయత్నంలో భారత్‌కు వార్నింగ్ ఇచ్చారు.పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల ప్రజలు భారత్‌తో పోరాడేందుకు ముందుకు కదిలి భారత్‌ను ఓడిస్తారని, భారత్‌కు ఓటమి తప్పదన్న ధోరణిని వ్యక్తం చేశారు.సింధునదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250మిలియన్‌ల మంది పాకిస్థాన్ వాసులకుఆహార కొరతఏర్పడే ప్రమాదముందని ఆదేశ ఆర్థిక వేత్తల అంచనా. మళ్లీ అలాంటి పరిస్థితి ఏర్పడకుండా భారత్‌తో చెలిమికి ముందడుగు వేయాల్సిన పాకిస్థాన్ యుద్ధ జ్వాలలు రేకెత్తించే ప్రయత్నాల దిశగా కదులుతోంది. ఈ దశలో పాక్ దుశ్చేష్టలపైన, ట్రంప్ ఆగడాలపైన ఓ కన్నేసి ఉండాల్సిన సమయం ఆసన్నమైంది.



అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.

మహాత్మా గాంధీ



మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.

షేక్స్‌పియర్


# ట్రంప్ టారిఫ్‌లు భారత్‌కు సమస్యే!

**ట్రంప్ రాజనీతిజ్ఞుడుగా కాకుండా రాజకీయ నాయకుడిగా ఈ రెండవ టర్మ్‌లో వ్యవహరిస్తుండటం అత్యంత దురదృష్టకరం. ప్రధాని మోడీని నిజమైన స్నేహితుడిగా అభివర్ణించి, ఆ దేశంలోని భారతీయుల సహకారాన్ని ఎన్నికలలో వాడుకోటానికి వేసిన ఎత్తుగడగా ఇప్పుడు అందరూ అంటున్నారు. అయినా ఏం లాభం! మన దేశ రాజకీయ నిపుణులు, వారి ఆలోచనలు కూడా పదును పెట్టి, వ్యూహ, ప్రతివ్యూహాలతో ఇలాంటి సమస్యలను పరిష్కరిస్తేనే భారత్ సాధించిన ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా ఉంటుంది. అమెరికా ఇప్పటికే యు.కె, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, జపాన్, సౌత్‌కొరియా దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నది. రష్యాతోపాటు అరబ్ దేశాలతో సామరస్య ఒప్పందాలు త్వరితగతిన ఏర్పరుచుకుంటేనే, చమురు సమస్యతోపాటు అమెరికన్ హెచ్చుటారిఫ్‌ల సమస్యను భారత్ అధిగమించగలదు. భారత్ ఈ విషయంలో వెనుకడుగు వేయదనే ప్రస్తుతం ఆశావాదంతో ఉండక తప్పదు.**



రావులపాటి సీతారాం రావు

అమెరికా 'టారిఫ్'ను ఆయుధంగా వాడి ఆర్థికంగా పోయిన ప్రాముఖ్యతను పున:ప్రతిష్టించుకోవాలని చూస్తున్నది. డొనాల్డ్ ట్రంప్ రాజకీయాల్లో ఉన్నా బిజినెస్ పరంగా ఆలోచించే నాయకుడు. అందుకనే దౌత్య వ్యవహారాల్లో ఏది ఆయన ప్రకటించినా రాజకీయ వాసన బదులు వాణిజ్య వాసనలు గుభాళిస్తుంటాయి. ఏ విధంగా ట్రంప్ తలపెట్టిన హెచ్చు టారిఫ్‌లు భారత్‌ను ప్రభావితం చేస్తాయని విశ్లేషించినప్పుడు ఆర్థిక నష్టాలు మెండుగానే ఉండే సూచనలు కనపడ్తున్నాయి. వాటిని అధిగమించడానికి భారత్ ప్రభుత్వం నడుం బిగించి కొన్ని చర్యలు తలపెట్టినట్లు ఉంది. ఆ హడావిడి ప్రభుత్వంలోని అధికారుల మాటలు, చేతల ద్వారా బహిర్గతమవుతున్నాయి. జులై 30 నాడు యు.ఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఇండియా దేశ దిగుమతులపై 25 శాతం టారిఫ్‌తోపాటు పెనాల్టీలు వేస్తున్నట్లుగా ప్రకటించడం అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రకటనతో ముందు ముందు అమెరికాతో చేసుకోబోయే ద్వైపాక్షిక ఒడంబడికల ప్రభావం ఏరకమైన అనిశ్చిత వాతావరణం భారత్ ఆర్థిక స్థితిగతులపై ఉంటుందో అని ఆర్థిక నిపుణులు లెక్కలు వేస్తున్నారు. ప్రభుత్వమూ ఆ పనిలోనే మునిగి తేలుతున్నది. ఆక్వారంగంలో కూడా దిగుమతులపై దాదాపు 50 శాతం టారిఫ్ ఉంటుందని హెచ్చరించటం వల్ల తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకంగా నిరాశకు లోనవుతున్నాయి. ఆ రంగంలో ఉన్నవారు ఎదుర్కోబోయే ఒడిదుడుకులలో తలపట్టుకొని, ప్రభుత్వాలు ఏవిధంగా తమకు సహాయపడగలవో అని సంబంధిత అధికారుల, పలుకుబడి ఉన్న ప్రభుత్వంలో ఉన్న నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. సమస్యకు పరిష్కారం ప్రధాన మంత్రి మోడీ చేతుల్లో ఉంది. అయితే ప్రపంచ దేశాల మధ్య నడిచే ఏ ఒప్పందం అయినా రాజకీయంగా ఎవరు ఏ ప్రకటనలు చేసినా,వాస్తవ పరిస్థితులు దేశాల మధ్య సంబంధాలు, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవటంలో ప్రభావం చూపుతాయి. అందుకనే ఒక్కొక్కప్పుడు దేశ నాయకుల ప్రకటనలకు వాస్తవ ఒప్పందాలకు పొంతన కుదరదు. అనుకోనిరీతిలో బెదిరిస్తున్న దేశం స్థానంలో మరో దేశం రంగం మీద ప్రత్యక్షమయి, మేమున్నాం పర్వాలేదు అని భరోసా ఇవ్వటం కూడా కొత్తేమీ కాదు. అందుకనే కొంచెం దూరంగా ఉన్న రష్యా, భారత్ విషయంలో అమెరికా వ్యవహారం న్యాయబద్ధంగా లేదు. నేనున్నాను భారత్‌కు చేయూతనివ్వడానికి అనే సంకేతం ఇవ్వడం భారత్‌కు అనుకూలమైన పరిణామంగా భావించక తప్పదు. ప్రధాని మోడీకి నిర్ణయాలు తీసుకోవటంలో ఒక వెసులుబాటు కల్పించినట్లయింది. అమెరికా ఒక అడుగు వెనక్కు వేయడానికి అవకాశం దొరికినట్లయింది. దౌత్య సంబంధాలు ఎప్పుడూ ఒకే మాదిరి ఉండవు. కాలానుగుణంగా మార్పులు అనివార్యం. ట్రంప్ ప్రకటన, ఇండియా, రష్యాతో ఎనర్జీ మిలటరీ ఎక్విప్మెంట్



పరంగా పెట్టుకున్న సంబంధాల వల్ల ఈ టారిఫ్ విధానాలు మేము అవలంబించాల్సి వస్తున్నది అని చెప్పకనే చెప్పినట్లు అయింది. ఇంతకు మునుపు 'బ్రిక్స్ దేశాల మీద వేసిన పెనాల్టీలను దృష్టిలో పెట్టుకొని అంచనాలు వేస్తే భారత్ దాదాపు 35 శాతం టారిఫ్‌కు లోబడి ఉండాల్సి వస్తుంది. అమెరికాలో భారత్ నుంచి వస్తువులు దిగుమతులు చేసుకుంటున్నవారు ఈ టారిఫ్‌లు చెల్లించాల్సి వస్తుంది. అంటే ఇండియన్ ఇంపోర్టెడ్ గుడ్స్ ఎక్కువ ధరలు చెల్లించాల్సి వస్తుంది. భారత్‌కు ఈ పరిణామం రానున్న కాలంలో సమస్యగా మారుతుంది. దుస్తులు, విలువైన రాళ్లు, ఆటోపార్ట్స్, లెదర్ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాల్లాంటివి దారుణంగా ఈ టారిఫ్ వల్ల నష్టపోతాయి. వియత్నాం, కాంబోడియా లాంటి దేశాలు, భారత్‌తో పోలిస్తే తక్కువ టారిఫ్ చెల్లింపుల వల్ల లాభపడ్తాయి. భారత్‌ను ఇరుకునపెట్టే ఈ ట్రేడ్ సమస్య నుంచి అనేక రకాల చర్యలు తీసుకుంటేనే అధిగమించగలదు. ట్రేడ్ డీల్స్‌లో ఒప్పందాలు దేశాల మధ్య కుదుర్చుకోవటానికి చాలా కాలం పడుతుంది! 2025 ఫిబ్రవరిలో నరేంద్రమోడీ, డొనాల్డ్ ట్రంప్ ఒక ప్రకటన చేశారు. వారు కుదుర్చుకోబోయే ట్రేడ్ ఒప్పందపు మొదటి భాగం కొద్ది రోజుల్లో పూర్తవుతుందని! ఇప్పటివరకు ఆ ఒప్పందం కుదిరిన సంగతి ఇరు దేశాలూ మాట్లాడటం లేదు. మీడియాలో వివరాలు కనపడటం లేదు. ఈ మధ్యనే భారత్ - బ్రిటన్‌ల మధ్య కుదిరిన కాంప్రహెన్సివ్ ఎకనామిక్, ట్రేడ్ ఒప్పందం దాదాపు మూడేళ్లచర్చల తర్వాతనే సాధ్యపడింది. ఇండియా ఈ హెచ్చు టారిఫ్‌లు చెల్లించాల్సిందేనా? ఏదో ఒక ఒప్పందంతో రెండు దేశాల మధ్య ఏర్పడిన ఈసమస్య తీరిపోతుందని, ట్రంప్ టారిఫ్‌లను వెనక్కి తీసుకుంటదని ఊహాగానాలు వినిపిస్తున్నా భారత్‌లోని అధికారులూ, ప్రభుత్వంలోని నాయకులూ మౌనంగా ఉండటమే ఈ సమస్యకు పరిష్కారం లేదని చెప్పకనే చెప్పినట్లు భావించక తప్పదు. ట్రంప్ మాత్రం టారిఫ్‌లు వెనక్కి తీసుకోవటం లేదని ఖండితంగా చెప్తున్నారు. అయితే 2025 సంవత్సరంలోని మొదటి భాగం ట్రేడ్ ఒప్పందం కుదిరినట్లేనని ఇరుదేశాలూ సంకేతాలు ఇస్తున్నా ఎంతవరకు సాధ్యం అవుతుందో చెప్పటం కష్టం. రష్యాను ట్రంప్ ఈ టారిఫ్ సమస్యతో ఇండియాకు ముడిపెట్టి అంతకు మునుపు రష్యా, అమెరికాల సానుకూల ఒప్పందాలను పక్కకు నెట్టేసి భారత్‌కు దౌత్య పరంగా ఇబ్బందిని కలిగించడానికి ప్రయత్నిస్తున్నది నూటికి నూరుపాళ్లు నిజం. ట్రంప్ రాజనీతిజ్ఞుడుగా కాకుండా రాజకీయ నాయకుడిగా ఈ రెండవ టర్మ్‌లో వ్యవహరిస్తుండటం అత్యంత దురదృష్టకరం. ప్రధాని మోడీని నిజమైన స్నేహితుడిగా అభివర్ణించి, ఆ దేశంలోని భారతీయుల సహకారాన్ని ఎన్నికలలో వాడుకోటానికి వేసిన ఎత్తుగడగా ఇప్పుడు అందరూ అంటున్నారు. అయినా ఏంలాభం! మన దేశ రాజకీయ నిపుణులు,వారి ఆలోచనలు కూడా పదును పెట్టి, వ్యూహ, ప్రతివ్యూహాలతో ఇలాంటి సమస్యలను పరిష్కరిస్తేనే భారత్ సాధించిన ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా ఉంటుంది. అమెరికా ఇప్పటికే యు.కె, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, జపాన్, సౌత్‌కొరియా దేశాలతో ఒప్పం దాలు కుదుర్చుకున్నది. రష్యాతోపాటు అరబ్ దేశాలతో సామరస్య ఒప్పందాలు త్వరితగతిన ఏర్పరుచుకుంటేనే, చమురు సమస్యతోపాటు అమెరికన్ హెచ్చుటారిఫ్‌ల సమస్యను భారత్ అధిగమించగలదు. భారత్ ఈ విషయంలో వెనుకడుగు వేయదనే ప్రస్తుతం ఆశావాదంతో ఉండక తప్పదు. •

# ప్రమాదం అంచున ప్రజాస్వామ్యం!

ఫిరోజ్ ఖాన్

ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకు వస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగాసమాధి చేస్తుంది.జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు,రచయితలు చేసిన వ్యాఖ్యలివి. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాం తాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది.ఈ అనుమానం వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడి, ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు.అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్‌లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబ సభ్యులపై ఈడీ, సిబిఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్రవేసి అనేకసంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. సీఏఏ, ఎన్‌ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మత మార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్‌పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలాఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బిజెపి ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హై కోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేకమంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్లలో మగ్గుతున్నారు. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చే వారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్‌యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి. 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతిసంవత్సరం వివిధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్‌చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్‌లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది. భారతదేశ ప్రధాన ప్రతిపక్షనేత లేవనెత్తిన సందేహాలను దేశవ్యాప్తంగా అనేక పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకపోవడం, అప్రధాన వార్తగా ప్రచురించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు, సోషల్ మీడియా కంటెంట్‌ను బ్లాక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం దేశపాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజల్లో ఒకరకమైన అనుమానం, భయాన్ని సృష్టిస్తున్నాయి. చరిత్ర చెప్పిన పాఠాలనుంచి ప్రజలు ఇప్పటికైనా నేర్చుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు కదలాలి.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతిపౌరుడీ బాధ్యత. •

## ప్రజావాక్కు



### నిజాయితీకి తూట్లు..

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యావ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి.ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియామకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పని ఒకటే.కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్ని రకాలఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒక రూపంలో పని చేయించుకొని పబ్బంగడుపుకొనే ధోరణే తప్ప మానవతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు.అంతే కాదు గెస్ట్ లెక్చరర్ల వంటికొన్ని నియామకాలు,అనుభవానికి, ఉన్నత విద్యలకు, అవకాశమివ్వాలని ఉన్నతాధికారుల గైడ్లైన్స్ ఉన్నప్పటికీ,ప్రజాప్రతినిధులు సిఫారసు చేసినప్పటికీ లక్ష్య పెట్టక అక్కడి అధికారులు లంచాలు, బంధుప్రీతితో తన జాబులో పనిలా తమకనుకూలురను నియమించుకొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### వైవిధ్యమే దేశ బలం

భారత దేశ వైవిధ్యం గురించి మనం పుస్తకాలలో భారత దేశ వైవిధ్యమే భారత దేశ బలం అని చదివాము. కానీ ఇప్పుడు ఆ వైవిధ్యత స్థానాన్ని ఆధిపత్య భావనలు ఆక్రమించాయి.అయితే ఆవైవిధ్యత కేవలం మనుషుల మధ్యనే కాదు జీవరాశుల మధ్య కూడా ఉంది. తెలంగాణలో కూడా దక్కని ఉర్దూ భాషా ఈ ప్రాంత సంస్కృతిలోను సాంప్రదాయంలోను కలిసి ఈ ప్రాంతానికి వైవిధ్యం అందింది. కానీ ఈ దేశ పాలకులు బీహార్‌లో చేస్తున్నదేమిటి సర్ పేరుతో దేశ పౌరులకు ఓటు లేకుండా చేస్తున్నారు.

- భారత అవినాష్, జనగామ

### బలి పశువులను చేస్తున్నారు

ఎలక్షన్ కమిషన్ పై రాహుల్ గాంధీ పేల్చిన బాంబు చిన్నదేమి కాదు. ఓట్లు చోరీ జరిగిందని నిరూపించడానికి ఆయన విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈనాటికి కూడా ఇంకా పాత పద్ధతిలోనే ఓటింగ్ జరుపుతున్నారు. రాజకీయపార్టీలు రాజకీయ నాయకులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ప్రయోజనాల కోసం, ఉన్నత అధికారులను,ఉద్యోగులను బలి పశువులుగా చేస్తూ ఉంటారు.

- వీరగంట భాస్కర్ రావు,బొబ్బిలి

### మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారి ఆలోచన శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం ఇవ్వడం ద్వారా నేర్చుకున్న విషయాలను జీవితంలో అన్వయించగలిగే సామర్థ్యంపెరుగుతుంది.మాతృభాషలో విద్యకుప్రాధాన్యమివ్వడం భావనాత్మక స్పష్టతకుదోహదం చేస్తుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అన్నిటికి అమెరికా పై ఆధారమేనా?

మన దేశంలో విద్య నుండి ఉద్యోగం వ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలో ఉద్యోగం. మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య. అమెరికాలో వరుడితోనే వివాహం. ఇలా ప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధార పడిన మనం ఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అనే పరిస్థితిలోఉన్నాం.కావునా ఇకనైనా అమెరికా పై అతిగా ఆధార పడవద్దు. ప్రపంచంలో అనేక దేశాలున్నాయి అని గ్రహించాలి. అగ్రరాజ్యం అహంకారం తొలగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### మూగ జీవులపై ప్రేమ

మూగ జీవులను రక్షించండి అంటూ గోలపెడుతున్న ఈ మానవతావాదులు, ఈ జంతు ప్రేమికులకు ఆ వీధి కుక్కల స్వైర్య విహారం వల్ల ఎంత మంది పసిపిల్లల ప్రాణాలకు హానికరం వస్తోందో, ఎంతమంది రేబిస్ వాత పడి బాధ పడుతున్నారో కనబడుట లేదా. ఇటువంటి సమయంలో సుప్రీం కోర్ట్ వారి వాత కొంతవరకూ ఎంతో సమంజసం. జంతు జాలంపై మక్కువ చూపేవారిని ఒక డాగ్స్ క్లబ్‌గా ఏర్పడి చక్కగా చూసుకోమంటే ఒక్కడు మళ్ళీ కనపడడు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థిక క్రమశిక్షణతోనే కుటుంబాల్లో ఆనందాలు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

ధనం మూలం ఇదం జగత్ ప్రపంచంధనంతోనే నడుస్తుంది. డబ్బు ఎవరికీ చేదుకాదు. ధనమేరా అన్నిటికీ మూలం. ధనం విలువ తెలుసుకొనుట మానవ ధర్మం. డిజిటల్ యుగంలో ఆర్థిక వనరులే అన్నింటినీ శాసిస్తున్నాయి. నేటి మానవ బంధాలన్నీ వాణిజ్య బంధాలుగా మారాయి. డబ్బు సంపాదించడం ఒక ఎత్తు, సంపాదించిన డబ్బును వినియోగించడం మరోఎత్తు. ఎంత సంపాదించామన్న దాని కన్న ఎంత ఆదా చేస్తున్నామన్నది ముఖ్యమని మన జీవిత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాలు బజారున పడడం చూస్తున్నాం. ఆదాయాన్ని క్రమ ప్రణాళికతో ఖర్చుచేయడం వల్ల ఆ వ్యక్తితో పాటు కుటుంబం కూడా సుఖసంతోషాలతో, ధైర్యంగా జీవనయానం కొనసాగిస్తారు. అనాలోచితంగా, విచ్చలవిడిగా ఖర్చు చేసిన వారు ఎంత సంపాదించినా ప్రయోజనం శూన్యమే. నేటి ఆదాయం రేపటికి పునాది కావాలి. ఆర్థిక క్రమశిక్షణ చిన్నతనం నుంచే అలవాటు కావాలి. ఉన్నత విద్యావంతుల్లో కూడా ఆర్థిక నిరక్షరాస్యత కనిపిస్తున్నది. ఆర్థిక అవగాహన లేమితో కుటుంబాలు అశాంతి నెలవులుగా మారుతున్నాయి. నేటి పిల్లలు, యువతలో ఆర్థిక నిరక్షరాస్యత రాజ్యమేలుతున్నది. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఆదాయంలో ఎంత పొదుపు చేశామన్నదే ప్రధానమని మరిచిన ఏఐ ప్రపంచంలో మనం ఉన్నాం. నేటి పిల్లల నుంచి కురువృద్ధుల వరకు అందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పించటానికి ప్రతి ఏటా 14 ఆగస్టున 'జాతీయ ఆర్థిక అవగాహన దినం' లేదా నేషనల్ ఫైనాన్సియల్ అవేర్నెస్ డే' పాటించడం జరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో కూడా ఆర్థిక అక్షరాస్యతను బోధించడం లేదు. చిన్న పిల్లలకు పాకెట్ మనీ ఇచ్చినప్పుడు వారు గల్ల గురిగిలో వేసి దాచుకోవడం మనకు తెలుసు. అదే అలవాటు క్రమంగా ఆర్థిక క్రమశిక్షణకు పునాదిగా మారుతుంది. చిన్నతనంలోనే విచ్చలవిడిగా ఖర్చు చేయడం అలవాటు అయితే రేపటి వారి భవిత అంధకారంలోకి జారిపోవడం ఖాయమని తెలుసుకోవాలి. పిల్లాడి స్థాయిలో అలవాటు అయిన ఆర్థిక క్రమశిక్షణ రేపటి కుటుంబ శాంతికి పునాదిగా మారుతుంది. జాతీయ ఆర్థిక అవగాహన దినం వేదికగా వేతనం పొందడం, పొదుపు చేయడం, ఆర్థిక ప్రణాళికలు వేయడం, కనీస ఖర్చులు చేయడం, తప్పని పరిస్థితుల్లో అప్పు చేయడం, ఆస్తులను పెట్టుకోవడం లేదా కాపాడుకోవడం లాంటి అంశాలను అవగాహన కలిగించాలి. మన నెలసరి ఆదాయంలో కొంత కుటుంబ ఖర్చులకు, కొంత పిల్లల చదువులకు, కొంత అత్యవసర సామాజిక ఖర్చులకు వెచ్చించిన పిదప తప్పనిసరిగా కొంత డబ్బును పొదుపు లేదా ఆదా చేయడం అలవాటుగా మారాలి. నేడు పొదుపు చేసినధనం రేపటి ఊహించని అత్యవసర సమయాల్లో మనల్ని ఆదుకుంటుంది. పొదుపు చేసిన డబ్బును సరైన పద్ధతిలో పెట్టుబడి పెడుతూ, మన ఆస్తిని పెంచుకోవచ్చు. ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలున్నట్లే, మన ఆదాయాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేసే ఆర్థిక నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. చిరిగిన బట్టలు వేసుకోవడం, తెగిన చెప్పును తిరిగి తిరిగి



వాడడం, కనీస అవసరాలకు ఖర్చు చేయకపోవడం, తింటే ఖర్చు అవుతుందని కాలే కడుపుతో పడుకోవడం లాంటివని పిసినారి గుణాలుగా భావిస్తాం. విలాసాలను కూడా కనీస అవసరాలు అనుకుంటూ, గోరుతో పోయే దానిని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్లు, తక్కువ ఖర్చుతో జరిగే పనికి అనేక రెట్లు అధికంగా ధనాన్ని నీటి వలె ఖర్చు చేయడం వల్ల భవిష్యత్తు చిక్కుల్లో పడుతుంది. రుణ విష వలయంలోకి నెట్టి వేస్తుంది. డబ్బు ఉన్నపుడు ఎగిరి పడడం, లేనప్పుడు కుంగి పోవడం ధీరత్వం కాదు. అప్పులు చేయడం, ఆర్థిక చిక్కులతో ఆత్మహత్య చేసుకోవడం వీరత్వం కాదు. ప్రాధాన్యాలను మరిచి విచక్షణారహితంగా ఖర్చు చేయవద్దు.కనీస అవసరాలకు, విలాసాలకు మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలి. మన పిల్లలకు పాఠశాల స్థాయి నుంచి కంప్యూటర్ లిటరసీ నేర్పినట్లే, ఆ చిన్నారులకు ఫైనాన్సియల్ లిటరసీ కూడా నేర్పాలి. ఆకర్షణీయ వేతనం అందించిన విద్యకు సరి సమానంగా ఆదాయాన్ని ఖర్చు చేసే ఆర్థిక అక్షరాస్యత కూడా అవసరమని తెలుసుకోవాలి. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకున్నట్లు, ఆదాయ పరిమితులను గమనించి ఖర్చులను కుదించుకోవాలి. అనారోగ్యాలు, ప్రమాదాలు చెప్పి రావు కాబట్టి రేపటి అత్యవసరాలను నేటి పొదుపు ఆదుకునే విధంగా ప్రణాళికలు వేసుకోవాలి. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్క బెట్టుకున్నట్లు, డబ్బు ఉన్నప్పుడే ఆదా చేయడం నేర్చుకోవాలి. మన నెలసరి ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. ఆదా చేసిన వ్యక్తుల్లో ధైర్యం, మనో శాంతి, భయం తొలగడం, ప్రతికూల సమయాలను ఎదుర్కోగలగడమనే ధీమా, కుటుంబ సభ్యుల భద్రత, ఆనంద ఆరోగ్యకర వాతావరణం, పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవడడం, ఆస్తులను పెంచడం, పిల్లలకు ఉన్నత చదువులను అందించగలగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ప్రేమ పేరుతో గాని లేదా ఫాల్స్ ప్రిస్టేజ్ కోసం అంటూ పిల్లలు లేదా యువత అడిగినంతనే అధిక మొత్తంలో డబ్బును అందించడం వల్ల ఆ చిన్నారులకు లేదా యువతకు విచ్చలవిడిగా ఖర్చు చేయడం దురలవాటుగా మారుతుంది. నేడు చేసిన పొదుపు రేపటికి భరోసాను అందిస్తుంది. కుటుంబ అవసరాలు, పిల్లల విద్యకు తగిన ఖర్చులకు వెనకాడకుండా కొంత సొమ్మును విధిగా పొదుపు చేయాలి. ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేదీ ఖరారు అవుతుంది కాబట్టి తొలినాళ్ల నుంచే పొదుపుమార్గం ఎంచుకోవాలి. ఆర్థిక క్రమశిక్షణతో వృత్తిలో ఎదుగుదల, సాఫీగా వైవాహిక జీవితం కొనసాగడం, సొంత ఇల్లు కల సాకారం కావడం, పిల్లలకు ఉన్నత విద్య అందించడం, ఊహించని ఖర్చులను తట్టుకోవడం, వాహనాలను కలిగి ఉండడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. తెలియక పోవడం తప్పుకాదు, తెలిసి పొదుపు చేయకపోవడం తప్పు అని గమనించాలి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాల్లో గొడవలు, అప్పుల బాధలు, అశాంతి, భవిష్యత్తు పట్ల అనిశ్చితి,మానసిక ఒత్తిడితో అనారోగ్యాలు, కుటుంబ పోషణలో ఇబ్బందులు, పిల్లల పెంపకంలో అవాంతరాలు లాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురవుతాయి. నాడు నగదుతో మాత్రమే జరిగిన క్రయవిక్రయాలు నేటి యువత చేతుల్లో క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ వాణిజ్యాలు లాంటి సౌకర్యాలు కొన్ని సందర్భాల్లో ప్రమాదకర పరిస్థితులకు దారి తీయడం చూస్తున్నాం. నేటి యువత ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యాన్ని తెలుసుకొని, పొదుపుకు ప్రాధాన్యమిస్తూ, ఖర్చులకు పరిమితులను ఏర్పరచుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తు సాఫీగా, ఆనందంగా కొనసాగుతుంది.. •

# ట్రంప్, మోడీ మధ్య త్వరలో చర్చలు!



## సెప్టెంబర్ 26న అమెరికాకు ప్రధాని మోడీ

## ఐరాస సర్వసభ్యసమావేశంలో ప్రసంగం

## అనంతరం సుంకాల వివాదంపై ట్రంప్‌తో భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత్‌తో వాణిజ్యసుంకాలు అధికంగా విధించి వాణిజ్య యుద్ధానికి తెరతీసిన ట్రంప్ ఇపుడు భారత్‌తో సంప్రదింపులకు ఆసక్తిచూపిస్తున్నారు. 50శాతం సుంకాలు విధించి భారత్‌ను చిక్కుల్లోకి నెట్టాలని చూస్తున్న ట్రంప్ మరోవైపు పాకిస్థాన్‌తో దోస్తీకి తహతహలాడుతున్నారు. ఐఎంఎఫ్ రుణమంజూరులో ప్రాధాన్యత ఇవ్వడం, ఆసిమ్‌మునీర్‌కు రెండుసార్లు ఆతిథ్యం ఇచ్చి భారత్‌పై రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడుతున్న సంగతి ప్రపంచదేశాలకు తెలిసిందే. మరోపక్క భారత్‌తో చర్చలు సంప్రదింపులకు ఆసక్తిచూపిస్తున్న ట్రంప్‌ను దారిలోకి తెచ్చుకోవాలని భారత్‌సైతం పావులు కదుపుతోంది. కయ్యానికి కాలుదువ్వే వైఖరి లేదని, మిత్రదేశంతో చర్చలు సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలనే చూస్తోంది. ఆదిశగా వచ్చే సెప్టెంబరు 26న న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించేందుకు మోడీ వెళ్తున్నారు. సమితికు చెందిన ఈ ప్రతిష్ఠాత్మక సమావేశాల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలు దేశాల ప్రభుత్వాధినేతలతో భారత ప్రధాని భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రత్యేకించి ట్రంప్ మోడీ భేటీకి అధికారికంగా షెడ్యూల్‌ను ఫిక్స్ చేయించేందుకు భారత విదేశాంగ శాఖ కసరత్తు మొదలుపెట్టిందని సంబంధిత వర్గాలు అంటున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా మోదీతో భేటీకి ఆసక్తితోనే ఉన్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం ద్వారా అమెరికాతో ఏర్పడిన పొరపొచ్చాలను తొలగించుకొని, రాజీకి వచ్చే దిశగా భారత్ ప్రయత్నాలు చేసే ఛాన్స్ ఉందని పరిశీలకులు అంటున్నారు. ఒకవేళ ఈ భేటీ సవ్యంగా జరిగితే, అక్టోబరులో క్వాడ్ సదస్సు కోసం భారత్‌కు రావాల్సిందిగా ట్రంప్‌ను ప్రధాని మోడీ ఆహ్వానించే అవకాశం ఉంది. క్వాడ్ కూటమిలో అమెరికా, భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్యదేశాలుగా ఉన్నాయి. వాస్తవానికి జూన్ నెలలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో పాటు భారత ప్రధాని మోడీని వైట్‌హౌస్‌కు ట్రంప్ ఆహ్వానించారు. అయితే ఆ ఆహ్వానాన్ని భారత్ తిరస్కరించింది. మునీర్‌తో కలిసి ట్రంప్‌తో భేటీ అయ్యేందుకు నో చెప్పింది. నాటి నుంచే భారత్ అమెరికా మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చింది. చివరిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్ హౌస్ వేదికగా ట్రంప్‌తో నరేంద్రమోదీ సమావేశమయ్యారు. ఏడు నెలల గ్యాప్ తర్వాత సెప్టెంబరు చివరి వారంలో ఈ ఇద్దరూ మళ్లీ భేటీ కాబోతున్నారు. ట్రంప్ మోదీ భేటీకి సంబంధించిన అజెండాలో భారత్ అమెరికా మధ్య జరగాల్సిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఉండే అవకాశం ఉంది. భారత వ్యవసాయ రంగాన్ని, డైరీ రంగాన్ని అమెరికా కంపెనీల కోసం తెరిచేందుకు భారత్ విముఖంగా ఉంది. అయితే ఆ రంగాల్లోనూ తమ కంపెనీలకు ప్రవేశాన్ని కల్పించాల్సిందే అని అమెరికా వాదిస్తోంది. ఈ విభేదాల వల్లే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల నడుమ పలు విడతలుగా చర్చలు జరిగినా, ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. దీంతో తొలుత భారతదేశానికి చెందిన వస్తు, ఉత్పత్తులపై అమెరికా 25 శాతం అదనపు దిగుమతి సుంకాన్ని విధించింది. ఆ తర్వాత కూడా ట్రేడ్ డీల్‌పై పురోగతి జరగకపోవడంతో ఈ సుంకాన్ని రెట్టింపు చేసి 50 శాతానికి చేర్చింది. ఇది ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానుంది. అంటే భారత్‌పై 50 శాతం సుంకం అమల్లోకి వచ్చిన దాదాపు నెల రోజుల తర్వాత ట్రంప్‌తో మోడీ భేటీ కాబోతున్నారు. ఈ సుంకాలను పూర్వ స్థితికి చేర్చాలని, వాణిజ్య ఒప్పందంపై చర్చలను ముందుకు తీసుకెళ్లాలని అమెరికాను భారత్ కోరే అవకాశం ఉంది. కేంద్ర బిందువుగా రష్యా ముడి చమురు ప్రస్తుతం భారత్‌పై అమెరికా ఆగ్రహం పెరిగేందుకు కారణమవుతున్న మరో ప్రధాన అంశం రష్యా ముడి చమురు. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను కొనే అతిపెద్ద దేశంగా భారత్ ఉండటం అనేది అమెరికాను కలవరపరుస్తోంది. ముడి చమురును కొని భారత్ అందిస్తున్న నిధుల వల్లే ఉక్రెయిన్‌తో నేటికీ రష్యా యుద్ధాన్ని కొనసాగించగలుగుతోంది అనేది అగ్రరాజ్యం అభిప్రాయం. దీనిపై ట్రంప్‌కు మోడీక్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. చౌక ధరకు లభిస్తోందనే ఏకైక కారణంతోనే రష్యా నుంచి ముడి చమురును కొంటున్నామని భారత్ మొదటినుంచీ చెబుతోంది. భారతదేశ ఇంధన భద్రత కోసమే రష్యా ముడి చమురును కొంటున్నాం తప్ప, ఉక్రెయిన్ రష్యా యుద్ధంపై తమకు ఆసక్తి లేదని భారత్ అంటోంది. ఈ అంశాలను వివరించి భారత్‌పై ట్రంప్‌కు ఏర్పడిన దురుద్దేశాలను దూరం చేసేందుకు ప్రధానమంత్రి మోడీ ప్రయత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు.

# బీహార్ సర్‌లో 11 ధృవపత్రాల పరిశీలన మంచిదేకదా!



## పిటిషనర్లకు సుప్రీం బెంచ్ సూటి ప్రశ్నలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ (నిది) నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బీహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని, ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బీహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోర్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని, ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.


# కౌన్‌బనేగా కరోడ్‌పతిలో ఆర్మీ అధికారులు!

## యూనిఫామ్‌తో రావడంపై నెట్టింట విమర్శల వెల్లువ

**న్యూఢిల్లీ,ఆగస్టు 13:** ప్రముఖ రియాలిటీ షో ఖికౌన్ బనేగా కరోడ్‌పతిఖి (కేబీసీ)లో భారత సైనిక అధికారులు పాల్గొనడం వివాదానికి దారితీసింది. పహల్గామ్ దాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలు వెల్లడించిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ షోలో కనిపించడంతో సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది. సాయుధ దళాలను వ్యక్తిగత ప్రచారం (పీఆర్), రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారంటూ నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15న ప్రసారం కానున్న ఈ ప్రత్యేక ఎపిసోడ్‌కు సంబంధించిన టీజర్‌ను నిర్వాహకులు ఇటీవలే విడుదల చేశారు. ఇందులో హోస్ట్ అమితాబ్ బచ్చన్ సైనిక అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రోమోలో కల్నల్ ఖురేషి మాట్లాడుతూ పాకిస్థాన్ పదేపదే ఉగ్ర చర్యలకు పాల్పడుతోంది. దీనికి గట్టిగా బదులివ్వడం అవసరం, అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని వివరించారు. ఈ ఎపిసోడ్‌లో వీరితో పాటు, భారత నావికాదళంలో యుద్ధనౌకకు కమాండర్‌గా నియమితులైన తొలి మహిళా అధికారి కమాండర్ ప్రేరణా దేవ్‌స్థలే కూడా పాల్గొన్నారు. అయితే, అత్యంత కీలకమైన ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులు ఇలా యూనిఫాంలో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ షోలో కనిపించడంపై నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఏ దేశంలోనైనా కీలకమైన సైనిక ఆపరేషన్ తర్వాత అధికారులు ఇలా టీవీ షోలలో పాల్గొనడం చూశామా అన్నారు.



# బ్రిటన్ జైళ్లనుంచి 26 వేలమంది ఖైదీల విడుదల



**లండన్, ఆగస్టు 13:** సుమారు 26 వేల మంది ఖైదీలను బ్రిటన్ సర్కారు విడుదలచేసింది. జైళ్లలో సరిపోను స్థలం లేకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ప్రధాని కీర్ స్టార్మర్ సాఫ్ట్‌జస్టిస్ కార్యక్రమాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటికే బ్రిటన్ జైళ్లలో ఉన్న సుమారు 26 వేల మంది ఖైదీలు రిలీజైనట్లు తెలుస్తోంది. సుదీర్ఘ కాల శిక్షను అనుభవిస్తున్న ఖైదీలు కూడా ఫ్రీ అయినట్లు వెల్లడించారు. ఖైదీలతో జైళ్లు నిండిపోయాయని, జైళ్లను ఫ్రీగా మార్చాలన్న ఉద్దేశంతో సాఫ్ట్ జస్టిస్ ప్రోగ్రామ్‌ను మొదలుపెట్టినట్లు ప్రధాని స్టార్మర్ ఇటీవల తెలిపారు. ప్రభుత్వ డేటా ప్రకారం సెప్టెంబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు 14 ఏళ్లకుపైగా శిక్ష పడిన సుమారు 248 మంది జైళ్ల నుంచి రిలీజయ్యారు. విడుదలైన ఖైదీల్లో 2600 విదేశీయులు కూడా ఉన్నారు. స్టార్మర్ ప్రభుత్వ స్కీమ్ కింద ప్రతి నెల సగటున 3461 మందిని విడుదల చేస్తున్నారు. 40 శాతం శిక్షను అనుభవించిన ఖైదీలను ఎక్కువగా రిలీజ్ చేశారు. అయితే ఈ ఏడాది కాలం పూర్తి అయ్యేలోగా దాదాపు 45 వేల మంది ఖైదీలు జైళ్ల నుంచి విడుదల అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రిలీజైన ఖైదీలు ప్రధాని స్టార్మర్‌కు థ్యాంక్స్ తెలిపారు. జీవితకాలం లేబర్‌పార్టీ ఓటర్లుగా మిగిలిపోతామన్నారు. కానీ కొందరు ఖైదీలు రిలీజైన వెంటనే మళ్లీ నేరాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. జైళ్లలో రద్దీని తగ్గించేందుకే ఖైదీలను విడుదల చేస్తున్నట్లు న్యాయశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.



# బీహార్ బిజెపి నేతలకు రెండేసి ఓట్లు!

## ఆర్జేడి చీఫ్ తేజస్వియాదవ్ ధ్వజం

**పాట్నా,ఆగస్టు 13:** కేంద్ర ఎన్నికల సంఘంపై ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. బీహార్‌లోని బిజెపినేతలు, కార్యకర్తలకు ఒకే అసెంబ్లీ స్థానాల్లో రెండు చొప్పున ఓటరు ఐడీలను ఈసీ జారీ చేస్తోందని ఆయన ఆరోపించారు. విపక్ష నేతలు, కార్యకర్తల ఓట్లను మాత్రం తొలగిస్తోందన్నారు. తద్వారా రాష్ట్రంలోని ఓటరు జాబితాను తారుమారు చేసేందుకు బిజెపితో కలిసి ఈసీ పనిచేస్తోందని తేజస్వి ఆరోపించారు. బుధవారం పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకుముందు బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా గురించి తాము చెప్పామని, ఆ తర్వాతే అది నేరం, తప్పు అని అందరూ చెప్పడం మొదలుపెట్టారని గుర్తుచేశారు. ముజఫర్‌పుర్ మేయర్, ఆమె బంధువులకు రెండు ఓట్లున్నాయని బీహార్‌లోని ముజఫర్‌పుర్ మేయర్, బిజెపి నేత నిర్మలాదేవికి కూడా ఒకే అసెంబ్లీ స్థానంలో 2 ఓటరు ఐడీలు ఉన్నాయని తేజస్వి ఆరోపించారు. వాటిలోనూ సమాచారం భిన్నంగా ఉందన్నారు. నిర్మలాదేవికి చెందిన ఇద్దరు సమీప బంధువులకు కూడా 2 చొప్పున ఓటరు ఐడీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ సందర్భంగా ఇతర రాష్ట్రాలకు చెందినవారి పేర్లను ఓటరు జాబితాల్లో చేర్చారని తేజస్వి ధ్వజమెత్తారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఇలా జరగడం దారుణమన్నారు. గుజరాత్ ప్రజలు ఇప్పుడు బీహార్ ఓటర్లుగా మారుతున్నారని తేజస్వి చెప్పారు. గుజరాత్ వాస్తవ్యుడైన బీహార్ రాష్ట్ర బిజెపి ఇంఛార్జి భీఖూభాయ్ దల్సానియాకు కూడా పట్నాలో ఓటుహక్కు వచ్చిందన్నారు.

# యశ్వంత్‌వర్మ పై పార్టీల నోటీసును అనుమతించిన స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించాలంటూ వివిధ పార్టీలు ఇచ్చిన నోటీసును లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. దీంతో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లయింది. నిబంధనల ప్రకారం ఈ అభియోగాలపై విచారణకు త్రిసభ్య కమిటీని ఆయన నియమించారు. దీనిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.విఆచార్య ఉన్నారు. 91 సంవత్సరాల ఆచార్య దాదాపు ఆరు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్నారు. కమిటీ వీలైనంత త్వరలో నివేదిక సమర్పిస్తుందని, అది అందేవరకు న్యాయమూర్తి తొలగింపు ప్రతిపాదన పెండింగ్‌లో ఉంటుందని ఓం బిర్లా ప్రకటించారు. జస్టిస్ వర్మను పదవి నుంచి తొలగించాలని 146 మంది లోక్‌సభ సభ్యులు ప్రతిపాదన సమర్పించారని తెలిపారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీ హైకోర్టులో సేవలందిస్తున్నప్పుడు అధికారిక నివాసంలో మార్చి 14న పెద్ద ఎత్తున నోట్లకట్టలు లభ్యమయ్యాయి. దానిపై అంతర్గత త్రిసభ్య సంఘం విచారణ జరిపింది.

# సుప్రీం తీర్పును పునఃపరిశీలిస్తాం

## చీఫ్‌జస్టిస్ గవాయి



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఢిల్లీలో తీవ్రమైన సమస్యగా మారిన వీధికుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. వీటి వల్ల రేబిస్ మరణాలు పెరుగుతున్నాయని, 8 వారాల్లోపు వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ తీర్పుపై పలువురు ప్రముఖులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తీర్పుపై పునరాలోచించాలని కోరతూ చీఫ్ జస్టిస్ కు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. ఈ విషయంలో ప్రజల భద్రతకు, మూగజీవాల హక్కులకు మధ్య కచ్చితమైన సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. వీధికుక్కల సమస్యకు భావోద్వేగాలతో కాకుండా హేతుబద్ధమైన పరిష్కారం కనుగొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధికుక్కల దాడులు, వాటి నియంత్రణకు సంబంధించిన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ, సమాజంలో వీధికుక్కలకు ఆహారం పెట్టే జంతు ప్రేమికులు ఉన్నారు, అదే సమయంలో వాటిని చూసి భయపడే సామాన్య ప్రజలూ ఉన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేటప్పుడు ఇరువర్గాల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. సమస్య తీవ్రతను తాము గుర్తిస్తున్నామని, దీనికి ఒక ఆచరణాత్మకమైన పరిష్కారం కనుగొనడమే లక్ష్యమని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో వీధికుక్కలు ప్రజలపై, ముఖ్యంగా పిల్లలపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. అయితే, వాటిని విచక్షణారహితంగా చంపడం కూడా పరిష్కారం కాదని స్పష్టం చేసింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని గుర్తుచేసింది. ఈ సమస్యను మానవజంతు సంఘర్షణగా చూడకుండా, ఇద్దరికీ ఆమోదయోగ్యమైన మార్గాన్ని అన్వేషించాలని సూచించింది. ఈ అంశంపై ఒక సమగ్రమైన పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తామని చెబుతూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# సంక్షిప్తంగా..

## భారత్, చైనా మధ్య నేరుగా విమాన సర్వీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ చైనా దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్ పునఃప్రారంభం కాబోతున్నాయి. భారత్‌చైనా మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను సెప్టెంబర్ నెలలో పునరుద్ధరించే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర విమానయాన సంస్థలు చైనాకు సర్వీసులను నడిపేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించినట్లు తెలిపింది. గల్వాన్ లోయలో 2020లో జరిగిన సైనిక ఘర్షణలతో భారత్‌చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే రెండు దేశాల మధ్య డైరెక్టుగా నడిపే విమాన సర్వీసులను రద్దుచేశారు. అదేవిధంగా చైనాకు సంబంధించిన పలు యాప్‌లను భారత్ నిషేధించింది. చైనా పెట్టుబడులపై కూడా కేంద్ర ప్రభుత్వం సుముఖత చూపలేదు. చైనా దిగుమతులపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. అయితే ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా చర్యలు కొనసాగించడంతో సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి.

## ఐర్లాండ్‌లో మరో జాత్యంహంకార దాడి

డబ్లిన్, ఆగస్టు 13: డబ్లిన్‌లోని ఫెయిర్‌వ్యూ పార్క్‌లో ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ఒక భారతీయుడిపై ముగ్గురు టీనేజర్లు దాడి చేశారు. ఈ ఘటనలో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి ఆసుపత్రిలో ఎనిమిది కుట్లు వేయాల్సి వచ్చింది. బాధితుడు తన అనుభవాన్ని వివరిస్తూ, నేను పార్క్ నుంచి ఇంటికి నడుస్తుండగా, ఒక టీనేజర్ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై వచ్చి నా కడుపులో తన్నాడు. నేను దూరంగా వెళ్లడానికి ప్రయత్నించగా, మరో ఇద్దరు వచ్చి నన్ను కొట్టడం ప్రారంభించారు. నేను నేలపై పడిపోయిన తర్వాత కూడా వారు నాపై దాడి కొనసాగించారు. ఒక వ్యక్తి తన మెటల్ వాటర్ బాటిల్‌తో నా కంటి మీద కొట్టాడని తెలిపాడు. ఈ ఘటన సమయంలో అక్కడ ఉన్న కొంతమంది చూస్తూ ఉన్నారే తప్ప జోక్యం చేసుకోలేదని, అయితే ఇద్దరు టీనేజ్ యువకులు తనకు సహాయం చేసి పోలీసులకు సమాచారం అందించారని బాధితుడు చెప్పాడు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణకు భారత్ బిడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యం దిశగా భారత్ ఒక కీలక ముందడుగు వేసింది. ఈ మెగా క్రీడల నిర్వహణకు భారత్ దాఖలు చేయనున్న బిడ్‌కు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధికారికంగా ఆమోదముద్ర వేసింది. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో (ఎస్‌జీఎం) ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని ప్రధాన వేదికగా ప్రతిపాదిస్తూ ఈ బిడ్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ పోటీ నుంచి కెనడా వైదొలగడంతో 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులను పొందేందుకు భారత్‌కు అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఇప్పటికే ప్రాథమిక ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్, తుది బిడ్ పత్రాలను ఆగస్టు 31 లోపు సమర్పించాల్సి ఉంది. ఈ క్రీడల నిర్వహణకు అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఐఓఏ స్పష్టం చేసింది. ఈ సమావేశం అనంతరం ఐఓఏ జాయింట్ సెక్రటరీ కల్యాణ్ చౌబే మాట్లాడుతూ, జనరల్ హౌస్ ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించింది.

## ఎదురు కాల్పుల్లో భారత్ జవాను మృతి

**ఉరి, ఆగస్టు 13:** జమ్మూకశ్మీర్‌లోని ఉరి సెక్టార్ సమీపంలో ఇవాళ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. నియంత్రణ రేఖవద్ద జరిగిన కాల్పుల్లో ఓ సైనికుడు మృతిచెందాడు. ఇండియా, పాక్ సైనిక దళాలు ఫైరింగ్‌కు దిగాయి. చొరబాటు యత్నాన్ని ఆపే సమయంలో ఈ ఘటన జరిగింది. ఆర్మీ వర్గాల ప్రకారం ఈనెల 12వ తేదీ రాత్రి కొందరు చొరబాటుకు ప్రయత్నించారు. అయితే రెగ్యులర్‌కు భిన్నంగా ఈ చొరబాటు సాగినట్లు చెబుతున్నారు. చొరబాటు దారులకు అండగా పాకిస్థాన్ ఆర్మీ ఫైరింగ్ జరిపినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌లు ఈ ప్రయత్నానికి సహకరించినట్లు స్పష్టమవుతోంది. చొరబాటు జరిగే సమయంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఆ సమయంలో గాయపడ్డ జవాను ప్రాణాలు కోల్పోయాడు.



# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుని సతీమణి అరెస్టు




**సియోల్, ఆగస్టు 13:** దక్షిణకొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సతీమణి, మాజీ ఫస్ట్ లేడీ కిమ్ కియోన్ హీని అరెస్టు చేశారు. స్టాక్ మార్కెట్‌లో అవకతవకలు, మోసాలకు పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. మార్షల్ చట్టం అమలు చేసిన కేసులో ఇప్పటికే మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను జైల్లో వేసిన విషయం తెలిసిందే. సియోల్‌లో సుమారు నాలుగు గంటల పాటు మాజీ ఫస్ట్ లేడీ కిమ్‌ను విచారించారు. తాను ఏ తప్పు చేయలేదని ఆమె పేర్కొన్నారు. కానీ కోర్టు మాత్రం అరెస్టు వారెంట్ జారీ చేసింది. సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో కోర్టు ఆ ఆదేశాలు ఇచ్చింది. గతంలో కూడా మాజీ దేశాధ్యక్షులను జైలుకీడ్చిన ఘటనలు ఉన్నాయి.

# నిన్న ఆసిఫ్‌మునీర్.. నేడు ప్రధాని షరీఫ్!

## సింధుజలాలపై నోరుపారేసుకుంటున్న పాక్ ప్రముఖులు

**ఇస్లామాబాద్, ఆగస్టు 13:** సింధు నదీ జలాల విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తమ దేశానికి చెందిన ఒక్క నీటి చుక్కను కూడా శత్రువులు లాక్కోలేరని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా భారత్‌ను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మా నీటిని అడ్డుకుంటామని బెదిరిస్తే, ఒక్క చుక్కను కూడా మీరు తీసుకోలేరని గుర్తుంచుకోండి. అలాంటి ప్రయత్నం చేస్తే గట్టి గుణపాఠం చెబుతామని వ్యాఖ్యానించారు. పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజైన ఏప్రిల్ 23న, 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నీటి ప్రవాహాన్ని అడ్డుకునే ఏ ప్రయత్నాన్నైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని పాకిస్థాన్ పలుమార్లు స్పష్టం చేసింది. కేవలం ప్రధాని మాత్రమే కాకుండా, పాక్ సైన్యాధిపతి జనరల్ అసిమ్ మునీర్ కూడా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ప్రవాస పాకిస్థానీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత్ డ్యామ్ కట్టే వరకు వేచి చూస్తాం, కట్టిన తర్వాత దాన్ని నాశనం చేస్తాం. సింధు నది భారతీయుల కుటుంబ ఆస్తి కాదని హెచ్చరించారు. పాక్ సైన్యాధిపతి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్ పదేపదే అణు బెదిరింపులకు పాల్పడటం వారి నైజమని, ఉగ్రవాద గ్రూపులతో అక్కడి సైన్యం కుమ్మక్కైందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. ఇటువంటి బెదిరింపులకు భారత్ తలొగ్గదని, దేశ భద్రత కోసం అన్ని చర్యలూ తీసుకుంటుందని స్పష్టం చేసింది. స్నేహపూర్వక దేశమైన అమెరికా గడ్డపై నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం విచారకరమని కూడా తెలిపింది. ఇదే అంశంపై



పాక్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేత, నటుడు మిథున్ చక్రవర్తి ఘాటుగా బదులిచ్చారు. శాంతిని ప్రేమించే పాక్ ప్రజలతో తమకు ఎలాంటి విరోధం లేదని, కానీ అక్కడి ప్రభుత్వ పెద్దలకే తమ హెచ్చరిక అని ఆయన స్పష్టం చేశారు.



## అక్టోబర్ 7న పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం

**విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ఖరారయ్యింది. అక్టోబరు 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 7న సిరిమానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు ప్రకటించారు. అమ్మవారి దేవస్థానం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఉత్సవ వివరాలను వెల్లడించారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు సెప్టెంబరు 12న పందిరాటతో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఆరోజున చదురగుడి వద్ద ఉదయం 9.30 గంటలకు, వనం గుడివద్ద 11 గంటలకు పందిరి రాట వేస్తామని చెప్పారు. అదే రోజున అమ్మవారి మండల దీక్ష, ఉదయం 8 గంటలకు చదురగుడి వద్ద ప్రారంభిస్తామన్నారు. అక్టోబరు 2న అర్ధమండల దీక్ష ప్రారంభమవుతుందన్నారు. 6వ తేదీ సోమవారం తొలేళ్ల ఉత్సవం, 7వ తేదీ మంగళవారం సిరిమానోత్సవం జరుగుతుందని తెలిపారు. పెద్ద చెరువులో 14న తెప్పోత్సవాన్ని, 19వ తేదీ ఆదివారం కలశజ్యోతి ఊరేగింపు వనం గుడివద్ద సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు.

21వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని నిర్వహిస్తామని, 22న చండీహోమం, పూర్ణాహుతితో పైడిమాంబ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. అదేరోజు అమ్మవారి దీక్షదారులు దీక్ష విరమణ చేస్తారని చెప్పారు.

## రైళ్ల ఆపరేషన్ ఈగిల్ ద్వారా భారీగా గంజాయి,చాక్లెట్లు స్వాధీనం : డిజిపి హరీష్ కుమార్ గుప్తా

### - ఈగల్ జరిపిన ఆపరేషన్ లో 43 కేజీల గంజాయి, 436 గంజాయి చాకెట్లు స్వాధీనం

**విజయవాడ, ఆగస్ట్ 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా రైళ్ల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చేపట్టిన "ఆపరేషన్ ఈగల్" వరుస విజయాలు సాధిస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. ఏజెన్సీ ఏరియాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి, గంజాయి ఉనికే రాష్ట్రంలో లేకుండా చేసామన్నారు. గంజాయి స్మగ్లర్లు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించామన్నారు., సరిహద్దు రాష్ట్రమైన ఒరిస్సా నుండి రైళ్ల ద్వారా రాష్ట్రం మీదుగా గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న నేపథ్యంలో, వారిని లక్ష్యంగా చేసుకుని ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ నేతృత్వంలో, జీఆర్పీ, ఆర్పీఎఫ్, సీఆర్పీఎఫ్ స్థానిక పోలీసుల సమన్వయంతో చేపట్టిన "ఆపరేషన్ ఈగల్" ద్వారా రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లలో గంజాయి.గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.53 రైళ్లలో ఈగల్ జరిపిన ఈ ఆపరేషన్ లో 43 కేజీల గంజాయి, 436 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకోని 10 ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) విజయవాడలో 445 గ్రాముల (79 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం, బీహార్ కు చెందిన ఒకరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. రాయఘడ గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244) విజయనగరం.4.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కర్నూలుకు చెందిన ముగ్గురి అరెస్ట్ చేసామన్నారు. కోర్బా విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (18517) విజయనగరం.15.8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని రాజస్థాన్, ఢిల్లీకి చెందిన ఇద్దరి అరెస్ట్ చేసామన్నారు.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్ ప్రెస్ (20853) తెనాలిలో 107 గంజాయి చాక్లెట్లు స్వాధీనం. కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) విజయవాడలో 220 గ్రాములు (40 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం చేసుకుని ఝార్ఖండ్ కు చెందిన వ్యక్తి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వివేక్ ఎక్స్ ప్రెస్ (22851) ఒంగోలులో 3.72 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. టాటానగర్ ఎర్నాకులం ఎక్స్ ప్రెస్ (18189) గూడూరులో 12 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని తమిళనాడుకు చెందిన ఒకరి అరెస్ట్ చేసామన్నారు. కొత్తవలస రైల్వే స్టేషన్, ప్లాట్ ఫామ్ రెండులో 1.133 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసారు. కొత్తవలస రైల్వే స్టేషన్, ప్లాట్ ఫామ్‌లో 26.289 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ కేసులో నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు.ప్రశాంతి ఎక్స్ ప్రెస్ (18463) అనంతపురంలో 1050 గ్రాముల (210 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన వ్యక్తి అరెస్ట్ చేసామన్నారు. ఆపరేషన్ ఈగల్ అమలు ద్వారా రైల్వే మార్గంలో మత్తు పదార్థాల రవాణా నెట్వర్క్ లపై పటిష్ట పర్యవేక్షణ, నిఘా ద్వారా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. రైళ్ల ద్వారా ఒడిశా నుండి ఇతర రాష్ట్రాలకు తరలి వెళుతున్న గంజాయిని అడ్డుకోవడంలో ఈ ఆపరేషన్ కీలకపాత్ర పోషించిందని డీజీపీ అన్నారు. ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్ మీదుగా బీహార్, ఢిల్లీ, తమిళనాడు, ఝార్ఖండ్ కు అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్న గంజాయి నెట్ వర్క్ మీద పెద్ద ఎత్తున విజయం సాధించడం జరిగిందని డీజీపీ తెలిపారు.

ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని అన్నారు.

ఈ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీసు సిబ్బంది. అధికారులను డీజీపీ ఈ సందర్భంగా అభినందించారు.



## ప్రభుత్వానికి వంత పాడుతున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల పరిస్థితి ఏమిటి?

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజం

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో పనిచేసే కొందరు అధికారులు, ప్రజాప్రతిథులు అడ్డు అదుపు లేకుండా పనిచేస్తున్నారని, గత ప్రభుత్వంలో పనిచేసిన కొందరు ఐఎఎస్, ఐపీఎస్‌లపై ఇప్పుడు కేసులు పెట్టారని విషయాన్ని గుర్తు పెట్టుకోకుండా ఇప్పుడు కూటమీ ప్రభుత్వంలో కొందరు అధికారులు అదే రూట్లో వ్యవహారించడంలో అర్థం ఏమిటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వంలో పనిచేసే అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు చట్టానికి అతీతులుగా పనిచేస్తున్నారని వీరి మూలంగా రాష్ట్ర ప్రజలు భయాందోళనలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలు, ఆ క్రమలకు పాల్పడుతుంటే కూటమి ప్రభుత్వం ఎందుకు మోనంగా ఉందని ఆయన విమర్శించారు. బుధవారం అనంతపురంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మహాసభ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 1952 నుండి అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంతోమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మహనీయులు గెలుపొందారని వారంతా అభివృద్ధి, ప్రజా సంక్షేమ అభివృద్ధి బాటలు వేశారని అయితే కూటమి ప్రభుత్వంలో గెలిచిన అనంతపురం ఎమ్మెల్యే బరితెగించారని కబ్జాలు, రౌడీయిజం, ధగాకోరుకు పాల్పడే వాటికి పూనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నగరంలో పేదలు, మధ్యతరగతి ప్రజలు జీవించే హక్కు కూడా కోల్పోతున్నారని ఆందోళన చెందారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులమంటూ చెప్పుకుని, పబ్లిక్‌గా దందాలు చేస్తూ భూకబ్జాలు చేస్తూ భయాందోళనలు రేకెత్తిస్తున్నారని దీనికి పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన ఐఎఎస్, ఐపీఎస్‌లు ఎక్కడున్నారని నిలదీశారు. సుపరిపాలన తొలి అడుగు అంటూ చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే తొలి ఏడాదిలోనే అనంతపురంలో కబ్జాలు దందాలు చేస్తుంటే ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అధికార పక్షానికి వంతుపాడి ఇష్టారాజ్యంగా వ్యవహారించిన ఆరుగురు ఐపీఎస్‌లు కేసులు ఎదుర్కొంటున్నారని డిజి ర్యాంకు ఆరు మంది అధికారులు జైలుకెళ్లడం బాధగా లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అధికార పక్షానికి వంతు పాడుతున్న ఐఎఎస్, ఐపీఎస్‌లు జ్ఞానోదయం కలిగి చట్టానికి దగ్గరగా పనిచేయాలని సూచించారు.

చంద్రబాబు నాయుడు వైఖరిలో మార్పు రాకపోతే ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ కనుమరుగవుతుందన్నారు.

## నిరతాన్న ప్రసాద వితరణకు విరాళం



దాతలకు అమ్మవారి చిత్రపటం ప్రదానం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 13, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన ప్రసాద వితరణకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన పిల్లా రవి దంపతులు రూ.2,00,000/లు విరాళమును ఆలయ అధికారులకు అందించారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేసి, దర్శనానంతరం వేదపండితులచే వేదాశీర్వచనం, స్వామి అమ్మవార్ల వస్త్ర ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందచేశారు.

## గిరిజన మహిళపై ఎస్సై రాజశేఖర్ లైంగిక వేధింపులు

### - కోరిక తీర్చమని రాత్రివేళల్లో వీడియో కాల్స్

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ వికృత చేష్టలు పోలీస్ శాఖలో విమర్శలకు దారితీసింది. ఒక మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న విచారణకు ఆదేశించడంతోపాటు ఎస్సైని విధుల నుంచి తప్పించి వీఆర్ పంపడం చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన సంబంధించి వివరాల్లోకెళ్తే ... న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు గిరిజన మహిళ వెళ్తే ఆ గిరిజన మహిళను ఎస్సై రాజశేఖర్ వేధింపులకు గురిచేశాడు. నా కోరిక తీరిస్తే నీ జీవితం అందలం ఎక్కిస్తానని నీకు నీ భర్తకు ఇబ్బందులు తప్పవని ఎస్సై బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ముదిగుబ్బ మండల పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్ గరువు తాండ గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ తన బంధువుల సమస్యపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా మీ సమస్య తీరుస్తాను మీ ఫోన్ నెంబరు ఇవ్వండి అంటూ నంబర్ తీసుకొని అప్పటి నుండి రోజు మహిళను లొంగ తీసుకునేందుకు మాట మాట కలుపుతూ వచ్చాడు. గత రెండు నెలలుగా ఆ మహిళను వేధిస్తూ వచ్చాడు. వేధింపులు ఎక్కువ కావడంతో తన భర్తకు విషయం తెలపడంతో అతను ఎస్ఐ రాజశేఖర్‌కు ఫోన్ చేసి ఇలాంటి అసభ్యకర మాటలను మాట్లాడవద్దు అంటూ నీ బుద్ధి మార్చుకోండి అంటూ హెచ్చరించడంతో అతనికి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే అతను రక్షక భటుడు అనే పదాన్ని మర్చి రాత్రిపూట వీడియో కాల్స్ చేసి తను న్యూడ్ వీడియోలను

ఆ మహిళకు చూపించాడు ఆ మహిళ ఎస్సై రాజశేఖర్ చేసిన వీడియో కాల్‌ను రికార్డ్ చేశారు. ఎస్సై పై చర్యలు తీసుకోవాలంటూ ఆ గిరిజన మహిళ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న కలిసి ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన ఎస్సై రాజశేఖర్ ఇలాంటి ప్రవర్తన పోలీసు వ్యవస్థకే మచ్చ లాంటిది అన్నారు. పోలీస్‌స్టేషన్ ఒక దేవాలయం లాంటిది అంటూ ఉన్నతాధికారులు పదే పదే చెప్తూ ఉంటారు.

## లిక్కర్ స్కాం నిందితులకు మళ్లీ రిమాండ్ పొడిగింపు

### - హడావిడి చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ కేసులోని 12 మంది నిందితులకు ఏసీబీ కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆగస్ట్ 26వ తేదీ వరకు వీరికి రిమాండ్ పొడిగిస్తున్నట్లు ఏసీబీ కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం నిందితులను కోర్టు నుంచి పోలీసులు జైలుకు తరలించారు. ఆ క్రమంలో వారిని జీపు ఎక్కించే క్రమంలో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మరోసారి హడావుడి చేశారు. తానేమీ తప్పు చేయలేదని.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికించారంటూ చెవిరెడ్డి ఆవేశంతో బిగ్గరగా అరిచారు. అక్రమంగా తమపై కేసులు పెట్టిన అధికారులు తప్పకుండా శిక్ష అనుభవిస్తారంటూ మండిపడ్డారు. తాను బ్రాహ్మణ పిల్లల కోసం వేద పాఠశాలను నడుపుతున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా మొదటి నుంచీ తాను మద్యానికి దూరమని స్పష్టం చేశారు. తాను మద్యం ముట్టను.. విక్రయించను.. విక్రయించలేదంటూ చెవిరెడ్డి బిగ్గరగా వ్యాఖ్యలు చేశారు.తమపై రాజకీయంగా కక్ష ఉంటే మరో కేసు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తాను చిన్ననాటి నుంచి దూరం పెట్టిన మద్యం కేసును తనపై మోపడం అన్యాయమన్నారు. ఈ ప్రభుత్వ పెద్దలు తప్పు చేశారని విమర్శించారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు ఇంకో తప్పు చేస్తున్నారని ఆరోపించారు. భగవంతుడు అన్నీ చూస్తూ ఉంటాడు.. తప్పకుండా తగిన శిక్ష అనుభవిస్తారంటూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి నిప్పులు చెరిగారు. సీటలిక్కర్ కేసులోని 12 మంది నిందితులను ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ క్రమంలో కోర్టులో రాజ్ కసిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సిట్ అధికారులపై విమర్శలతో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో లిక్కర్ కేసులో భాగంగా సిట్ సీజ్ చేసిన రూ.11 కోట్లపై తనకు అనుమానాలు ఉన్నాయని రాజ్ కసిరెడ్డి కోర్టులో వాదించారు. అధికారులు రూ.11 కోట్ల విషయంలో.. ఆధారాలు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కాల్ డేటా రికార్డ్స్‌ను స్వచ్ఛంద సంస్థతో విచారణ జరిపితే.. అసలు విషయం బయటకు వస్తాయని కోర్టుకు విన్నవించుకున్నారు. సీబీఐ, సిట్ కలిసి ఆధారాలను ధ్వంసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. గతంలో కూడా సిట్ అధికారులపై రాజ్ కసిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తనకు బెయిల్ రాకుండా అడ్డుకునేందుకు సిట్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలే లీడర్లు

### మంత్రి పయ్యావుల కేశవ్



**సచివాలయం,ఆగష్టు 13,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే లీడర్లని వారు ఇచ్చే తీర్పును ఆమోదించడానికి ప్రతి ఒక్కరూ సిద్ద పడాలని రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పులివెందుల్లో ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిగాయని,అక్కడి ప్రజలు పండుగ చేసుకుంటున్నారని దీంతో ప్రజలకు భయం పోయి జగన్‌కు భయం మొదలైందన్నారు.పులివెందుల ప్రజలు 11మందికి ఇచ్చిన తీర్పును మీరు ఆమోదించలేదన్నారు.భవిష్యత్తులో వచ్చే తీర్పులను కూడామీరు ఆమోదించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.పులివెందుల్లో జడ్పిటీసీ ఉప ఎన్నికలు జరుగుతుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనాలు వస్తున్నాయి.మాజీ సీఎం జగన్మోహనరెడ్డి నిరాశతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని ఎద్దేవ చేశారు. వైసీపీ క్యాడర్ పార్టీని వదిలిపోతున్నారని ప్రజలు ఛీ కొడుతున్నారని పేర్కొన్నారు.జగన్ లిక్కర్ స్కామ్ పరిణామాలతో గత మూడు మాసాల నుంచి ఆందోళన చెందుతున్నాడన్నారు.ఆయన పదవీకాలంలో మొదటి మూడేళ్ళలో మూడుసార్లు,చవరి సమయంలోరెండుసార్లు పాత్రికేయులు సమావేశాల నిర్వహించారని తెలిపారు.ఎస్ఈసి ని నిమ్మలగడ్డ రమేష్‌పై వ్యక్తిగత దూషణలు చేయడానికి ఒక ప్రెస్ మీట్ పెట్టాడన్నారు.కానీ ఆయన ఇప్పుడు ప్రతిరోజూ పాత్రికేయుల సమావేశాలు పెడుతూ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు.ఆయన సీఎంగా ఉన్నప్పుడు 2020లో కడపలో 79శాతం జెడ్పిటీసీలు,76శాతం ఎంపిటీసీలు ఏకగ్రీవంగా జరిగాయంటే ఆయన పిరియడ్ లో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఫరిఢవిల్లిందో ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.జగన్ సిఎం గా ఉన్నప్పుడు దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సిబిఐ అవినాష్‌రెడ్డిని కనీసం టచ్ చేయలేక పోయింది.కానీ ఇప్పుడు ఒక కానిస్టేబుల్ వెళ్ళి మీరు ప్రివెంటివ్ అరెస్టులో ఉన్నారని తీసుకురావడం జరిగిందన్నారు.దటీజ్ ద పవర్ ఆఫ్ గవర్నమెంట్ ఇన్ దిస్ గవర్నమెంట్ అని తెలిపారు.మొదటి సారి మీరు ప్రజాస్వామ్యం,రాజ్యాంగం,చట్టాల గురించి మాట్లాడుతుంటే మాకుఎంతో సంతోషంగా ఉందని వాటిపై మరింత అవగాహన కల్పించేందుకు అసెంబ్లీల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.మీరు,మీ ఎమ్మెల్యేలు హాజరు కావాలన్నారు.

## సారథ్యం పేరుతో రాష్ట్రంలో విస్తృతంగా పర్యటన

### ప్రజల్లో మంచి స్పందన : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**నెల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త-అగ్రికల్చర్ :** పార్టీ బలోపేతం కోసం సారథ్యం పేరుతో రాష్ట్రమంతటా పర్యటించి నిస్తేజంగా ఉన్న పార్టీని పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ పేర్కొన్నారు. నెల్లూరులోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సారథ్యంలో భాగంగా బిజెపి పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నానని పివిఎన్. మాధవ్ తెలిపారు. గత నెల 27వ తారీకున కడప నుంచి ప్రారంభమై అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ నెల్లూరు జిల్లాకు రావడం జరిగిందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలతో పార్టీకి వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. తన పర్యటనలో ప్రముఖ వ్యక్తుల్ని కలవడం, ప్రధాన సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకోవడం, ఆయా ప్రాంతాల్లో ఉన్న మహానుభావుల గురించి పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తూ, పార్టీ క్యాడర్ ప్రేరణ పొందేలా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఎక్కడికెళ్లినా పార్టీ కార్యకర్తల్లో, నాయకత్వంలో మంచి స్పందన లభిస్తోందని అన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభపరిణామం అని, 460 కోట్ల రూపాయలతో ఈ పరిశ్రమ రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కాబోతుందని వివరించారు. రాష్ట్రానికి వివిధ అభివృద్ధి పథకాలకు కేంద్రం నుంచి పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రావడం మంచి శుభ పరిణామం అన్నారు. తిరుపతిలో ఎలక్ట్రానిక్ పరిశ్రమ, భోగాపురం, అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులు 1,84,000 కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమ, విశాఖలో ఆదానీ డేటా సెంటర్, మూలపేట పోర్టు, మచిలీపట్నం పోర్టు, తదితర అభివృద్ధి కార్యక్రమాలతో గుజరాత్ ను దాటి మన రాష్ట్రం అభివృద్ధిని సాధించబోతుందన్నారు. అంతే కాకుండా దుబాయ్ లో సక్సెస్ అయిన లూ లూ కంపెనీ ద్వారా మెగా మాల్స్, ఇంటర్నేషనల్ స్థాయి కన్వెన్షన్ సెంటర్లు వస్తాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో మీర్నుడి నామినేటెడ్ పదవుల్లో మీ పార్టీకి ఎందుకు అన్యాయం చేసుకుంటున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, నామినేటెడ్ పదవుల్లో మా పార్టీనే జనసేన పార్టీ, టిడిపి పార్టీలో కూడా కొంత అసంతృప్తి ఉందని వాటన్నిటిని సరి చేసేందుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులతో సంప్రదింపులు జరిపామని వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పదవి సురేష్ రెడ్డికి, తెలుగు సంస్కృతి భాషల పరిరక్షణ చైర్మన్గా ఆర్డీ విల్సన్ కు పదవులు రావడం మంచి పరిణామం అన్నారు. పార్టీలో కార్యకర్తలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే విధంగా కార్యకర్తల్లో చైతన్యం తీసుకొస్తున్నామని చెప్పారు. నెల్లూరు ఎయిర్పోర్ట్ విషయంలో కొంత జాప్యం జరుగుతుందని దీనిపై కూడా అధినాయకత్వంతో చర్చిస్తామని చెప్పారు. రాబోయే పరిశ్రమలతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 128 దేవాలయాలపై దాడులు జరిగాయని చెప్పారు. కొండ బిట్రగుంట అంతర్వేదిలో గత ప్రభుత్వంలో రథాలు తగలబెట్టినా ఎలాంటి విచారణ చేపట్టకుండా చిన్నచిన్న కారణాలతో జరిగాయి అంటూ, కేసులు మూసి వేయడం జరిగిందన్నారు. వీటిని సహించబోమని హిందూ దేవాలయాల పైన దేవుళ్ళ పైన దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, కర్నాటి ఆంజనేయ రెడ్డి, గుండ్లపల్లి భరత్ కుమార్, వంశీధర్ రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, దయాకర్ రెడ్డి, విజయలక్ష్మి, సురేంద్ర రెడ్డి, తదితరులు

## సింగూరు ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తివేత

### ఇన్ ఫ్లో 4,336 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 8,959 క్యూసెక్కులు

**పుల్‌కల్,అగస్టు 13ప్రభాతవార్త:** పుల్కల్ మండలంలోని ఎం. బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీటి ప్రవాహం వస్తున్నది. ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద తీవ్రత అంతకంతకు పెరుగతున్నది.బుధవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 4.338 క్యూసెక్కుల నీరు వరద రూపంలో వచ్చి చేరుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.ప్రాజెక్టు 11వ నంబరు క్రస్టు 1.5 మీటరు ఎత్తు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఇందులో క్రస్ట్ గేట్ ద్వారా 7,694 క్యూసెక్కులు, జెన్కో గేట్ ద్వారా 1.265 క్యూసెక్కులు మొత్తంగా 8.959 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతున్నట్లు ఆ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా ప్రాజెక్టులో 29.917 టీఎంసీల నీటి సామర్థ్యానికి గాను, ప్రస్తుతం ప్రాజెక్టులో 22284 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదలవుతున్న దృష్ట్యా మత్స్యకారులు. గొర్రెల కాపరులు నది పరివాహక ప్రాంతానికి వెళ్ళ కూడదని పుల్కల్,చౌటకూర్ తహసీలార్లు కృష్ణ, అనుదీప్‌లు సూచించారు.

## కేంద్ర నిరక్ష్యంపై పోరాటం: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్రానికి అవసరమైన యూరియా ఎరువుల సరఫరాలో కేంద్రం నిర్లక్ష్యం చూపుతోందని, దీనిపై పోరాటం చేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులతో, వ్యవసాయంతో కేంద్రం ఆటలాడుతోందని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్రం తరపున ఎన్ని లేఖలు రాసిన కూడా చేసింది ఏమీ లేదన్నారు. కేంద్రం రాష్ట్రం మీద సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని చెప్పారు. ఈ ఖరీఫ్‌లో రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయించినా, ఏప్రిల్ నుండి జూలై వరకు 32 శాతం కొరత ఏర్పడిందని తెలిపారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం

### ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్ల్యూయెన్షియల్ పీపుల్ ఇన్ ఎఐ-2025 జాబితాలో చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025 జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు ; మంత్రి శ్రీధర్ బాబు :** ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపుకాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌర వం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించాలనన్నారు.

## పికప్ వ్యాన్ ట్రక్కు ఢీ: 11 మంది మృతి

**దౌసా,(రాజస్థాన్), ఆగస్టు 13:** రాజస్థాన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 11మంది స్పాట్లోనే మరణించారు. రాజస్థాన్ లోని దౌసాజిల్లాలో బుధవారం తెల్లవారు జామున ప్యాసింజర్ పికప్ వ్యాన్ ట్రక్కును టీకొట్టడంతో ఏడుగురు చిన్నారులు సహా 11మంది మరణించారు. మరో 9మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. బాధితులంతా ఉత్తర ప్రదేశ్‌కి చెందిన వారుగా తెలుస్తోంది. వీరంతా ఖాతు శ్యామ్, సాలాసర్ బాలాజీ ఆలయాలకు సందర్శించి తిరిగి వస్తుండగా మనోహర్పూర్ హైవేపై తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని దౌసా పోలీసు సూపరింటెండెంట్ సాగర్ తెలిపారు. ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన పికప్ వ్యాన్‌లో 20మంది ప్రయాణిస్తున్నారని, హైవే సర్వీస్ లేన్‌లో ఆగి ఉన్న వ్యాన్ ఢీకొట్టిందని అధికారులు చెప్పారు. గాయపడిన ముగ్గురువ్యక్తులు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారని, తొమ్మిదిమందిని తదుపరి వైద్యసంరక్షణ కోసంసూచించామన్నారు.

## వారంరోజుల్లో లొంగిపోవాలని రెజ్లర్ సుశీల్‌కు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఒలింపిక్ పతక విజేత రెజ్లర్ సుశీల్‌కుమార్‌కు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దుచేసింది. వారం రోజుల్లో లొంగిపోవాలని ఆదేశించింది. గత మార్చి నాలుగోతేదీ ఢిల్లీ హైకోర్టుజారీచేసిన బెయిల్ ఉత్తర్వులను జస్టిస్ సంజయ్ కరోల్,జస్టిస్‌ప్రశాంత్‌కుమార్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ రద్దుచేసింది. జూనియర్ జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌సాగర్ ధన్కర్ హత్యకేసులో సుశీల్‌కుమార్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. తనకుమారుడి హత్యకేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న సుశీల్‌కుమార్‌కు ఇన్నిరోజులు బెయిల్ ఇవ్వడంపై సాగర్ తండ్రి అశోక్ ధన్కర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. కుమార్ తరపున ప్రముఖ న్యాయవాది మహేశ్ జెత్మలానీ, ధన్కర్ తరపున సిద్ధార్థ మృదుల్ వాదనలు వినిపించారు.

2021లో ఢిల్లీ ఛత్రసాల్ స్టేడియంలో ధన్కర్‌తోపాటు ఆతడి ఇద్దరుస స్నేహితులపైసుశీల్‌కుమార్ దాడి చేసినట్లు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో తీవ్ర గాయాలతో ధన్కర్ ప్రాణాలు విడిచినట్లు పోస్టుమార్టంలో తేలింది. అరెస్టునుంచి 18 రోజులపాటు సుశీల్‌కుమార్ తప్పించుకున్నాడు. చివరికి ముంద్కా ప్రాంతంలో ఒక అథ్లెట్‌నుంచి నగదు తీసుకుని పరారవుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

# యర్రవరంలో పొలం పిలుస్తోంది



**ఏలేశ్వరం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

పొలం పిలుస్తోందిలో భాగంగా యర్రవరంగ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ డి శ్రీనివాసరావు, హార్టికల్చర్ మండల అధికారి దివ్యశ్రీ,ఏ. ఓ నరసింహారావు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాల ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయముసాగుకు,క్రిమి కీటకాల నిర్మూలనకు అవలంబించవలసిన పద్ధతులపై అధికారులు వివరించారు. లాభసాటిగా ఉన్న వ్యవసాయాన్ని ఎంచుకోవాలని రైతులకు వారు సూచించారు. ఆర్టికల్చర్ లో ఆయిల్ ఫామ్ వ్యవసాయ వలన రైతులకు లాభసాటిగా ఉంటుందని,భూమి సారవంతముగా వుంటుందని అధికారులు తెలిపారు. ఎరువులు ఉపయోగములో పాతపద్ధతులను పాటించడం వలన భూమి సారవంతంగాఉంటుందని, మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టికల్చర్ ఏ. డి శ్రీనివాసరావు. మాట్లాడుతూ. రైతులకు ఆధునిక పద్ధతిలో వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం సబ్సిడీల రూపంలో అందించు చున్నారని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియాతోపాటు నానో యూరియా పిచికారిపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. రైతులు కు మరింత సమాచారం కొరకు రైతు సేవా కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,ఆకుల నాని, రైతులు బీసెట్టి ప్రసాద్,బద్ది దివాణం,కొల్లుమల్ల జగ్గారావు,బొరుసు ప్రసాద్,వ్యవసాయ శాఖ సిబ్బంది,మనోజ్ ,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



**అంబాజీపేట , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించే మెడికల్ క్యాంపులను సదినియోగం చేసుకొని అవసరమైన పరికరాలను ఉచితంగా పొందాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ తెలిపారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ పి.గన్నవరం. అంబాజీపేట,అయినవిల్లి మండలాల్లోని దివ్యాంగులకు మెడికల్ క్యాంపును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగు లకు అవసరమైన ఉపకరణాలకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. అంబాజీపేట 20,పి.గన్నవరం 20, అయినవిల్లి 23 మంది హాజరయ్యారన్నారు. వీరికి అవసరమైన ఉపకరణాలను త్వరితగతిన అందజేస్తామన్నారు. అనంతరం దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ ఎస్.కె. బేగం, ఎం.ఆశ, సీఆర్పీలు నాగరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**ఆత్రేయపురం , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

అతి పురాతన ఆలయంగా వెలుగొందుతున్న ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాలస్వామి వారి ఆలయానికి బుధవారం అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ స్వామివారి దర్శించుకున్నారు.ఐదు బుధవారాలు , ఐదు ప్రదక్షిణాలు చేసే భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి.. ఈ ఆలయం అతిపురాతన ఆలయం కావడంతో తెలుగు రాష్ట్రాలేనుండే కాక విదేశాలనుండి కూడ భక్తులు రావడం విశేషం. బుధవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివార్ని దర్శించుకొని స్వామివారి సన్నిధిలో జరిగే నిత్యాన్నదానంలో అన్నప్రసాదాలు స్వీకరించారు. పి. గన్నవరం చెందిన రామేశ్వరపు పెద్దిరాజు దంపతులు శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం అన్నదాన పథకానికి రూ. 5,116,లు విరాళాం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు, వేద ఆశీర్వచనం అందించగా ఆలయ కార్యనిర్వా హణాధి కారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ మేడిద శ్రీను, దత్తు,శ్రీ స్వామి వారి చిత్రపటం ,ప్రసాదాలను అందజేశారు.

# పొతుకుర్రు సొసైటీ చైర్మన్ గా రమేష్ రాజు భాధ్యతలు స్వీకారం



**అయినవిల్లి , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త )**

మండలంలోని పొతుకుర్రు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా చిలువూరి రమేష్ రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన సహకార పరపతి సంఘాలా త్రీమెన్ కమిటిలో భాగంగా పొతుకుర్రు సొసైటీ చైర్మన్ గా చిలువూరి రమేష్ రాజు,పర్సన్ గా మద్దెల రామకృష్ణ, చింతలపూడి సీతారాముడు తో కలిసి రమేష్ రాజు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన సమవేశంలో పలువురు మాట్లాడుతూ రమేష్ రాజు రెండవ సారి సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా రమేష్ రాజు మాట్లాడుతూ తనపై గ్రామ ప్రజలు రైతులు చూపుతున్న ప్రేమ అభిమానులు ఎప్పటికీ మరువలేనని పదవిని బాధ్యతగా తీసుకొని రైతుల సంక్షేమం అభివృద్ధి కొసం కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలొ సర్పంచ్ సయ్యపరాజు సుబ్బలక్ష్మి, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపరాజు సత్యనారాయణ రాజు,చిలువూరి విజ్జి బాబు రాజు,చిలువూరి కొటిబాబు రాజు,వాశంశెట్టి పుల్లం శెట్టి,మానే నారాయణరావు, గుమ్మళ్ల సాగర్, మెండి రద్దమ్మ,మెల్లం సత్యనారాయణ, చిలువూరి గణపతి రాజు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

అంబాజీపేట బస్సు స్టేషన్ ఎదురుగా కొర్లపాటివారిపాలెం కి వెళ్లే రహదారిని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. దాదాపు 30 ఏళ్ల క్రితం బీటీ రోడ్డుగా అభివృద్ధి చేసిన ఈ రహదారిని సిసి రోడ్డుకు అభివృద్ధి చేసేందుకు నాబార్డ్ నుండి రూ.1.10 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ నుండి కొర్లపాటివారిపాలెం శ్రీ వనువులమ్మ తల్లి ఆలయ సమీపంలోని తూము వరకు సిసి రోడ్డు, అమ్మవారి ఆలయం నుండి ప్రధాన రహదారి వరకు బీటీ రోడ్డు రోడ్డుగా అభివృద్ధి చేస్తామన్నారు.రహదారి అభివృద్ధి పనులకు త్వరలోనే భూమి పూజ చేస్తామని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. ఆయన వెంట కొర్లపాటి గోపి,మైపాల తాతాజీ, నైనాల ప్రభాకర్, కొప్పినీడి ఈశ్వరరావు, మేడిది శ్రీను,పేరాబత్తుల సుబ్బరాజు తదితరులు ఉన్నారు

# ఆదిత్య ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు దుస్తులు పంపిణీ



**గండేపల్లి , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

వ్యవసాయ క్షేత్రాల్లో కష్టపడుతున్న మహిళల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఆదిత్య యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల ఆధ్వర్యంలో ఎర్రంపాలెం గ్రామంలో మహిళా వ్యవసాయ కూలీలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం" నిర్వహించినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళా కూలీలకు సూర్యకాంతి, దుమ్ము, కీటకాల నుంచి రక్షణ కల్పించే విధంగా ఫుల్ హాండ్స్ చొక్కాలు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సహకారంతో సేకరించిన 85 కొత్త ఉపయోగ యోగ్యంగా ఉన్న చొక్కాలు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఎం. దుర్గారావు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులు తీసుకున్న ఈ మంచి ఆలోచనను అభినందించారు. చొక్కాలు అందుకున్న మహిళలు తమ కృతజ్ఞతలు తెలుపుతూ ఇవి తాము పొలాల్లో పని చేసేటప్పుడు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని సంతోషం వ్యక్తం చేసారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్. ఐ.వి.వీరాంజ నేయులు వాలంటీర్ ల కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సమాజపరంగా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# బాధ్యతలు చేపట్టిన సొసైటీ త్రి సభ్య కమిటీలు



**అంబాజీపేట , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సొసైటీ త్రి సభ్య కమిటీలు బుధవారం బాధ్యతలు చేపట్టాయి. గంగలకుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రి సభ్య కమిటీ చైర్ పర్సన్ గా అల్లాడ సూర్యనారాయణమూర్తి (రవి), సభ్యులుగా కాగితాపల్లి పద్మావతి, నెల్లి వరలక్ష్మిలు బాధ్యతలు చేపట్టారు. అలాగే పుల్లేటికుర్రు పిఎసిఎస్ చైర్ పర్సన్ గా దొమ్మేటి సురేష్ కుమార్, సభ్యులుగా పెచ్చెట్టి శివ సత్య హరిబాబు, గొలకోటి వీర సత్య నరేష్ లు బాధ్యతలు పెట్టారు. త్రి సభ్య కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు,గూడాల ఫణి, దొమ్మేటి సాయికృష్ణ, అరిగెల సూరిబాబు, అడపా బాబ్జి, బందన రాంబాబు, కాగితాపల్లి సుబ్బారావు, నెల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షానికి చెరువులా మారిన వారపు సంత



**అంబాజీపేట , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

గత రెండు రోజులుగా చెదురు మదురుగా కురుస్తున్న వర్షం బుధవారం భారీగా కురిసింది. దీంతో అంబాజీపేట వారపు సంత ప్రాంగణం చెరువులా తయారయింది. దీంతో అమ్మకాలు జరగక కూరగాయలతో పాటు మటన్, చికెన్, పచ్చి,ఎండుచేపల వ్యాపారులు డీలాపడ్డారు. అలాగే భారీగా కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు పారడంతో ప్రయాణించేందుకు ఇబ్బందులు పట్టారు.

# జాతీయ జెండాలతో భారీ బైక్ ర్యాలీ




**కోనసీమ బ్యూరో, ఆగష్టు 13,( ప్రభాతవార్త )**

పశ్చిమగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, హర్ ఘర్ తిరంగా యాత్ర జోనల్ ఇంచార్జి నల్లా పవన్ కుమార్, తిరంగా యాత్ర జిల్లా ఇంచార్జీ లు ఆకుల లీలా కృష్ణ, పెరిచెర్ల సుభాష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని నినాదాలు చేశారు. అనంతరం జాతీయ జెండాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# సహకార సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**సీతానగరం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త )**

మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు (త్రీ మేన్ కమిటీ) బుధవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. చినకొండేపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా కాండ్రు శేఖర్, పర్సన్స్‌గా పప్పుల సురేష్, ఎ.పద్మనాభం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి అచ్యుత రామారావు, కురుకూరి సుబ్రహ్మణ్యం, కోసూరి త్రిమూర్తుల రాజు, శ్రీమందపాటి కృష్ణబాబు, లక్కిశెట్టి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా మండ వెంకటేశ్వరావు, పర్సన్స్‌గా పాలడుగుల ప్రమీల, మండ వెంకటేశ్వరావు ప్రమాణ స్వీకారంచేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఆర్ చౌదరి, పాలడుగుల శ్రీవిద్య, గుర్రాల ఉదయ భాస్కరరావు, కోడేబత్తుల శ్రీరామ్, కలగల బాల కృష్ణ, మండ రాంబాబు, దాసరి సుబ్బారావు తది తరులు పాల్గొన్నారు. రఘుదేవపురం ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా కవల గంగా రావు, పర్సన్స్‌గా పెందుర్తి విజయభాస్కర్, వాతాడ సత్తి బాబు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో గెద్దాడ త్రిమూర్తులు, చుండ్రు సత్యప్రసాద్, సీఈవో గెద్దం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. సీతానగరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా మట్ట వెంకటేశ్వరావు, పర్సన్స్‌గా ముళ్ళ సుబ్బారావు, అంచురి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో వలవల రాజా, పెందుర్తి అచ్యుత రామారావు, కొడవాటి వెంకట రామారావు ,కుచ్చర్ల చంటి, పిండి వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల మహోత్సవానికి శ్రీకారం



**అంబాజీపేట , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

గణపతి నవరాత్రుల మహోత్సవానికి బుధవారం శ్రీకారం చుట్టారు.తొలి పూజలు అందుకునే గణపతి ఉత్సవాలు ఈ నెల 27న ప్రారంభమవుతాయి. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సమీపంలో శ్రీ బాల గణపతి నిర్వాహకుల ఆధ్వర్యంలో పందిరి రాటను ముహూర్తం చేసారు. తొలుత గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి చవితి ఉత్సవాలకు సంబంధించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అరిగెల శివ కళ్యాణ్, కొర్లపాటి బాబి, వీరా సతీష్, పళ్ళ రాజు,పళ్ళ భాను సత్యకుమార్,వీరా వీరబాబు, వంగా సతీష్,పిల్లా విజయ్, మేడిది సతీష్, పళ్ళ సురేష్, ఆకుల శ్రీరంగ, రవణం హరిబాబు,రవణం రాము, మేడిది దొరబాబు, బడుతు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కత్తిపూడిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**శంఖవరం , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శంఖవరం మండలంలోని కత్తిపూడిలో దేశ భక్తి చాటుతూ హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ, ఎస్ఆర్ కళాశాల విధ్యార్థులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ర్యాలీ కత్తిపూడిలోని జాతీయ రహదారిని ఆనుకుని వున్న సర్వీసు రోడ్ల వెంబడి నిర్వహించారు. కత్తిపూడి కాంప్లెక్స్ ఎదురుగా బిజెపి నేతలు, విధ్యార్థులు జాతీయ జెండాలను పట్టుకుని దేశ భక్తి నినాదాలు చేస్తూ మానవహారం ఏర్పాటు చేసారు. ప్రత్తిపాడు నియోజకవర్గం పూర్వ బాధ్యుడు ఘంటా బాలుదొర ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ భారతీయుడు దేశ భక్తి, విధేయత, భారతీయుల పట్ల సోదర భావం పెంపొందించుకోవా లన్నారు. భారతీయుల ఐక్యత, దేశ ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంతోనే మన దేశం విశ్వగురువుగా ఎదుగు తుందన్నారు. నేటి ఆధునిక సమాజంలోని ప్రపంచ దేశాలన్నీ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నా యన్నారు. భారతీయులు ఐక్యతకు, దేశ భక్తికి చిహ్నామే హర్ ఘర్ తిరంగా ర్యాలీ అని అన్నారు. ప్రతీ భారతీయుడు ఆగష్టు 15న ప్రతీ ఇంటిపైన జాతీయ జెండా ఎగుర వేసి, మన సమైక్యతను, దేశ భక్తిని చాటాలని బాలుదొర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరబాబు, ఎన్ సిసి కో ఆర్డినేటర్ మొగిలి అక్కారావు, బిజెపి మండల అధ్యక్షుడు అదట్రా వరహాలబాబు, ఉపాధ్యక్షుడు బొమ్మిడి లోవరాజు, ప్రధాన కార్యదర్శి బొండాడ సత్యనారాయణ, కార్యదర్శి బుర్రా కాశీ, మునశాల రాజు, జంగం శివశంకర్, మెరపల శివ, నాగశివ దొర, విధ్యార్థులు పాల్గొన్నారు.

# దెయ్యాల కట్టును పరిశీలించిన ఎమ్మెల్యే



**రౌతులపూడి, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

మండలంలోని బలరాంపురం నుండి ఏ మల్లవరం వెళ్లే రహదారిలో దెయ్యాల కట్టు ఉంది. గత రెండు రోజుల నుండి కురుస్తున్నఅకాల వర్షాలకు దెయ్యాలకట్టుకి చేరిన నీటి ప్రవాహంతో ఆ రెండు గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఏ. మల్లవరం నుండి బలరాంపురం హై స్కూల్ కి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆమె స్పందించి దెయ్యాల కట్టును పరిశీలించారు. శాశ్వత పరిష్కారం పై అక్కడే ఉన్న తాసిల్దార్ ఎస్ వి నరేష్ ని అడిగి తెలుసుకున్నారు. నీటి పారుదలశాఖ అధికారులతో మాట్లాడాలని తాసిల్దార్ పేర్కొన్నారు.


వెంటనే నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో సంప్రదించారు. ఈ సమస్యని శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. అకాల వర్షాలకు ఎటువంటి ప్రాణ నష్టం,పంట నష్టం జరగ కుండా చూడాలని తాసిల్దార్ ని ఎమ్మెల్యే ఆదేశిం చారు. ఈ ప్రాంతంలో వి. ఆర్. ఏని పరిరక్షణగా ఉంచామని తహసీల్దార్ తెలిపారు.

# ఆగష్టు 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**ఆత్రేయపురం , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) :**

స్వయంభుక్షేత్రంగా విరాజిల్లుతున్న ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాల స్వామి వారి ఆలయం నందు ఆగస్టు 22వ తేది శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనే మహిళలు దేవస్థానం కార్యాలయం నందు గోత్ర నామాలు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

## ఎమ్మెల్యే బండారుకు మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు పరామర్శ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : ఆలమూరు రైతు సంబరం కార్య క్రమంలో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావును రాష్ట్ర ఐటీ, మానవవనరుల శాఖామంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు ఫోన్లో పరామర్శించారు. మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే బండారుతో ఫోన్లో మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్ యువ నాయకులు బండారు సంజీవ్ తో మాట్లాడి తరువాత ఎమ్మెల్యేతో సంభాషించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం ఎమ్మెల్యే బండారు సత్యానందరావును ఫోన్లో పరామర్శించారు.


## రావులపాలెం లో భారీ వర్షం- లోతట్టు ప్రాంతాలు జలమయం



రావులపాలెం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : రావులపాలెం మండల పరిధిలో బుధవారం సాయంత్రం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. సుమారు నాలుగు గంటలపాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మోకాలు లోతున రోడ్లపైకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గోపాలపురం, పొడగట్లపల్లి, ఈతకోట తదితర గ్రామాల్లో భారీ వర్షం కారణంగా పలు చోట్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రహదారులు చెరువులు మారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షం కారణంగా పలు ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులను ఆలస్యంగా పంపించడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు.

# స్వాతంత్రోద్యమ చిహ్నం..వాడపల్లి అమరవీరుల స్మారక స్తూపానికి మహర్దశ

## నేటి తరానికి స్వాతంత్రోద్యమ చరిత్ర తెలిసేలా ఎమ్మెల్యే బండారు కృషితో సెల్ఫీ పాయింట్ ఏర్పాటుకు కలెక్టర్ చే అనుమతులు



ఆత్రేయపురం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : ఏడువారాల వెంకన్నగా బాసిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో స్వయంబూ క్షేత్రం వెలుగొందుతుంది. కోరిన కోర్కెలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విశిష్టత ప్రపంచ నలుమూలలకు విస్తరించిన విషయం అందరికి తెలిసిందే. అయితే ఈ తరం వారికి తెలియని చరిత్ర ఇక్కడ ఉంది. స్వాతంత్రోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల చరిత్ర స్తూపం ఇక్కడ తూర్పు రాజగోపురం ఎదురుగా ఉంది. అది 1931 మార్చి 30వ తేదీ చైత్ర శుద్ధ ఏకాదశి పర్వదినం. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో చిరస్మరణీయం. స్వాతంత్ర్య యోధులు బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలనను సంఘటితంగా ప్రతిఘటించిన దినం. తమ ప్రియతమ నేత బాపూజీ చిత్ర పటాన్ని, త్రివర్ణ పతాకాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ వేడుకల్లో భక్తితో పాటు దేశభక్తి చాటిచెప్పేందుకు ఎగరవేశారు. ఈ మువ్వెన్నెల జెండాకు అప్పుడున్న గౌరవం వేరు. ఆ జండా పేరు చెబితే తెల్లవాడికి ముచ్చెమటలు పట్టేవి. మన వాళ్లకు నరాలు బిగిచుకునేవి. దానికి తోడు గాంధీజీ ఫోటోను రథానికి తగిలించారు. రథం కదిలింది. శత్రు స్థావరం మీదకు దండెత్తుతున్న సైనికుల్లా పల్లె ప్రజలు కదలివచ్చారు. అప్పటి రాజమండ్రి డిప్యూటీ సూపరింటెండెంట్ పోలీస్ గా పనిచేసే ముస్తఫా ఆలీఖాన్ రంగంలో దిగారు. ఆయన అప్పటికే సీతానగరంలోని గాంధీ ఆశ్రమాన్ని చిన్నాభిన్నం చేసి అక్కడ వారిని రక్తమోడేలా కొట్టడంతో బ్రిటిష్ అధికారుల వద్ద మంచి గుర్తింపు పొందాడు. అలాంటి అలీ ఖాన్ రథం పై జాతీయ జెండా తీసేయాలని, గాంధీ చిత్రాన్ని తొలగించాలని హెచ్చరించారు. అయితే అక్కడ ప్రజలు ఎవరు వెనక్కి తగ్గలేదు. రథాన్ని ముందుకు తీసుకెళుతున్న తరుణంలో గాలిలో కాల్పులు జరిపించారు. అయినప్పటికీ ఎవరూ బెదరలేదు. దీంతో పరిస్థితి చేజారుతుందని గుర్తించిన ఆలీఖాన్ ప్రజలపైకి తన బలగాలతో తూటాల వర్షం కురిపించారు. ఎందరో నేలకొరిగి అమరు లయ్యారు. మరెందరో గాయాలతో క్షతగాత్రులయ్యారు. అయినప్పటికీ ప్రజలు ప్రాణభయంతో పారిపోలేదు. బ్రిటిష్ సైనికులపై తిరగబడ్డారు . ముఖ్యంగా అలీఖాన్ తుదిముట్టించేదుకు కధం తొక్కారు. ఆలీఖాన్ ఎవరో గుర్తుపట్టలేక పోయారు. ఖాకీ దుస్తులతో ఉన్న వ్యక్తి అలీఖాన్ అనుకుని మీదపడటంతో అతడు ప్రాణాలు విడిచాడు. అయితే ఆతర్వాత తెలిసింది అలీఖాన్ అప్పటికే అక్కడినుండి పరారయ్యాడని. వాడపల్లిలో జరిగిన ఈ వీరోచిత సంఘటన బ్రిటిష్ వారినే అబ్బురపరిచింది. ఆ సంకుల సమరంలో అసువులు బాసిన అమర వీరులు, క్షతగాత్రులు అయిన ధన్య జీవుల కన్నోడురుధిర ధార పరిప్లావితమైన ఆ పవిత్ర ప్రదేశంలో నిర్మించిన స్మారక చిహ్నమే ఈ స్తూపం. స్వర్గీయ కటలూరి సత్యనారాయణ (కట్టంగ గ్రామం), స్వర్గీయ పాతపాటి వెంకటరాజు (ఆలమూరు గ్రామం), స్వర్గీయ వాడపల్లి గంగాచలం, స్వర్గీయ బండారు నారాయణస్వామి(రెండు కాళ్లు తీసివేశారు బుల్లెట్ గాయాలతో). అయితే ఆరోజు జరిగిన ప్రజా ప్రతిఘటనను కుట్రగాను, స్వాతంత్ర సమరయోధులను ముద్దాయిలుగాను అప్పటి సాయుధులు పోలీసుల చిత్రించారు. నంబూరి జగ్గరాజు, నామన బాపన్న, పెన్మెత్స సత్యనారాయణ రాజు, దాట్ల సత్యనారాయణ రాజు, పెన్మెత్స వెంకట నరసింహరాజు, చేకూరి సూర్యనారాయణ రాజు, చేకూరి రామరాజు, ముదునూరి గనిరాజు, మెర్ల శాస్త్రులు, సాగిరాజు వెంకట సుబ్బరాజు, సాగిరాజు వెంకటరాజు, తూము వెంకన్న, ముదునూరి నారాయణరాజు, ఇందుకూరి సూర్య నారాయణ రాజు, సఖినేటి సుబ్బరాజు, నంబూరి తాతరాజు, దంతులూరి లక్ష్మీపతి రాజు, పడాల సుబ్బారెడ్డి, దండు జగ్గరాజు, ముదునూరి సుబ్బరాజు, మైపాల రామన్న, ఇందుకూరి రామరాజు, ముదునూరి సూర్యనారాయణ రాజు, మద్దిపాటి సత్యనారాయణ ఈ ముద్దాయిలందరూ నిర్దోషులని పోలీసుల అభియోగాన్ని దారుణమని జిల్లా న్యాయాధికారి 23 నవంబర్ 1931వ తేదీన తీర్పునిచ్చారు. న్యాయాధిపతులు జస్టిస్ కె పి లక్ష్మణరావు, జస్టిస్ ఎం ఆర్ శంకరయ్య, ముద్దాయిలకు అండగా కేసును సాక్షులను సేకరించిన వారు కళా వెంకట్రావు. ఈ సంఘటనకు గుర్తుగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు స్వాతంత్ర సమరయోధుల శిలాఫలకంను కొత్తపేట మాజీ ఎమ్మెల్యే మంతెన వెంకట సుబ్బరాజు 1987 అక్టోబర్ 2 గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ప్రారంభించారు. బాధాకరమైన విషయం ఏమిటంటే వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులు చెప్పులను ఈ స్తూపం వద్ద విడిచి దేవాలయంలోకి వెళుతున్నారు. అంటే వారికి దేశభక్తి లేదని కాదు. అక్కడ అంత చరిత్ర కలిగిన స్తూపం ఉందని తెలియకనే. అలాగే భక్తులు స్తూపంపై చేతులు వేసేయడం వల్ల తరచూ రంగులు చెరిగిపోయి మసివారిపోతుంది. వాడపల్లి వచ్చే భక్తులు రోజురోజుకు విపరీతంగా పెరుగుతూ వస్తున్నారు. శనివారం వచ్చిందంటే లక్షలాది భక్తులు ఆ స్తూపాన్నిదాటుకొని ఏడు ప్రదిక్షణలు చేస్తుంటారు. కానీ అది ఎంతో చరిత్ర కలిగిన స్తూపం అని ఈ తరం వారికి ఎవరికి తెలియదు. అయితే తూర్పు రాజగోపురం ఎదురుగా నిరోపయోగంగా ఉన్న ఈ చరిత్ర స్తూపాన్ని ఈ తరం వారికి తెలియజేయాలని ఆలోచన డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర రావు రావడంతో వెంటనే కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు తెలిపారు. దాంతో జిల్లా కలెక్టర్ తెలియజేశారు. దీంతో చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ప్రస్తుతం ఉన్న ప్రదేశం నుంచి ఈ స్మారక స్తూపాన్ని కొత్తగా నిర్మిస్తున్న కోనేరు వద్ద ఏర్పాటు ప్రతిపాదనకు జిల్లా కలెక్టర్ రవిరాలమహేష్ కుమార్ నుంచి అనుమతులు వచ్చాయి. దేశ వ్యాప్తంగా తరలివస్తున్న భక్తులకు ఇక్కడ దేశభక్తుల విశిష్టతను తెలియజేయడానికి ఈ సెల్ఫీ పాయింటు ఎంతో దోహదపడనుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థమహోత్సవాల్లో రథం పై జాతీయ జెండా ఎగరేసినందుకు బ్రిటిష్ వారు చేసిన ఈ దుర్మార్గపు చర్య, దానిని ఎదుర్కొన్న అమరవీరుల చరిత్ర పది కాలాలు పాటు పదిలంగా ఉండేందుకు డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి, నల్లం సూర్య చక్రధరరావు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లు చేస్తున్న ఈ నూతన ఏర్పాట్లు ఎంతో దోహదపడతాయని చెప్పవచ్చు. శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు బ్రిటిష్ వారిని ఎలా ఎదిరించారు, తుపాకీల తూటాలకు ఎలా ప్రాణాలు కోల్పోయారు వంటి చరిత్ర ఈ కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం తెలియజేస్తుంది.





## వాడపల్లి 'వెంకన్న'నిత్య కళ్యాణం

- అష్టోత్తరపూజలో పాల్గొన్న భక్తులు
- స్వామివారి ఒక్కరోజు ఆదాయం, రూ 3లక్షలు



ఆత్రేయపురం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి బుధవారం వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామివార్ని దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నలుమూలలనుండి స్వామివారి దర్శనం, అలాగే ఏడువారాలు పూర్తి అయిన భక్తులు అష్టోత్తరపూజలు, స్వామి వారి నిత్యా కళ్యాణంలో పాల్గొనేందుకు రావడంతో ఆలయ పరిసరాలన్నీ గోవిందనామ స్మరణతో మార్మోగాయి. వసంత మండపంలో అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం బాలభోగం గోపూజ నివేదన పవళింపు సేవ తదితర కార్య క్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ, 3లక్షల 764లు ఆదాయం సమాకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.



## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన



ప్రత్తిపాడు, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద బుధవారం విద్యార్థులకు మత్తు పదార్థాలపై ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ డిసిపిఒ సుధాకర్, సూపర్వైజర్ వరలక్ష్మి, హెచ్ఎం జాన్ ప్రసాద్ లు మాట్లాడుతూ సమాజ భివృద్ధిలో యువతదే కీలకపాత్రని చెప్పారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటికి ఏమాత్రం బానిసలైనా యువత నిర్వీర్యమైపోతుందని వారు తెలిపారు. మత్తు పదార్థాల పట్ల దూరంగా అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. అనంతరం వారు విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఏవో

కె.గంగవరం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : కె.గంగవరం మండలం సత్యవాడ, పాణింగపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ నాటిన 20 రోజులలోపు డిఏపి ఎరువు వేయడం ద్వారా మెరుగైన వేరు వ్యవస్థ ఏర్పాటుకు తోడ్పడుతుంది అని, అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంలో లబ్దిపొందని, అర్హత గల రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం లో సంప్రదించాలని, అలాగే పంటలు భీమా పథకంలో ఈనెల 15 లోపు మీ సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాణింగపల్లి సర్పంచ్ వీకర్లు సునీత, పాణింగపల్లి సొసైటీ చైర్మన్ బలుసు ప్రసాద్, విఏఏ సాయిప్రియ, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీతానగరం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాబోయే ఐదు రోజుల పాటు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ నుంచి సమాచారం అందినట్లు తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. పిడుగులు, అధిక గాలులు, నీట మునుపు వంటి సమస్య పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మండల, గ్రామ స్థాయి అధికారులు తమ పరిధిలో అందుబాటులో ఉండాలని, ఎవరికీ సెలవులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇన్చార్జిగా ఉంటారని, ప్రజలు సహాయం కోసం 9505132306 నంబర్కు సంప్రదించవచ్చని వెల్లడించారు.

## చిలువూరిని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు



రావులపాలెం, ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : ఆలమూరు రైతు సంబరాల్లో భాగంగా ఎడ్ల బెదరడంతో ఎడ్ల బండి పైనుంచి కింద పడి గాయాలపాలైన జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజును ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ పరామర్శించారు. బుధవారం రావులపాలెం బలరామిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సతీష్ రాజు కు మెరుగైన వైద్యం అందించాలని బండారు డాక్టర్లకు సూచించారు. సతీష్ రాజుకు కాలు ఫ్రాక్చర్ కావడంతో రెండు మూడు, రోజుల్లో శస్త్ర చికిత్స చేయాలని డాక్టర్లు తెలియజేయడంతో ఆ ఏర్పాట్లు చూడాలని ఎమ్మెల్యే బండారు సూచించారు. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే బండారు, ఆకుల రామకృష్ణ తదితరులు స్వల్పగాయాలు పాలయ్యారు. పరామర్శించినవారిలో గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి తదితరులు ఉన్నారు.

## భవిత కేంద్రంకి ప్రింటర్ బహుకరణ



జగ్గంపేట , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : జగ్గంపేట మండలం, మల్లిసాల గ్రామానికి చెందిన టిడిపి ఎస్సీ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఇంజరపు దుర్గ బాబు, మేరీ దంపతులు ప్రతి సంవత్సరం వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గత సంవత్సరం తాళ్లూరు జి ఎ్యన్న ఆలయానికి 25 వేల రూపాయల ఇన్వెర్టర్ బహుకరించారు. తర్వాత సౌండ్ సిస్టం బహుకరించారు. ఈ సంవత్సరం పెళ్లి రోజు సందర్భంగా జగ్గంపేట భవిత కేంద్రంలోని దివ్యాంగుల స్కూల్ కు రూ 13000 ల ప్రింటర్ బహుకరించారు. అనంతరం దివ్యాంగుల కు భోజనాలు ఏర్పాటు చేసి వారితో పాటు భోజనాలు చేశారు. ఈ సందర్భంగా దుర్గ బాబు మాట్లాడుతూ ముందుగా మా ఇష్టదైవం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నామని ప్రతి పెళ్లి రోజుకు మా దంపతులం ఆర్బాటాలకు వెళ్లకుండా ఏదో సేవా కార్యక్రమం చేయాలని సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ సిబ్బంది అప్పాల పెద్దకాపు, చినబాబు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 60 మంది ఎంపిక..

## నియామక పత్రాలు అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారు. వారు వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో బుధవారం జరిగిన జాబ్ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎన్నికైన అభ్యర్థులకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. ఈ జాబ్ మేళాలో ఎల్ %c% టి కంస్ట్రక్షన్ 36, అపోలో 05, ఎం ఆర్ ఎఫ్ 05, వెల్స్పన్ 05 , టై టెక్ 02, వరుణ్ మోటార్స్ 07 మొత్తం 60 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్, కాంచీపురంలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం రామచంద్రపురంలో వారం వారం జాబ్ మేళా నిర్వహిస్తున్న రామ్ కుమార్, అనిల్ ను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 60 మంది మంత్రి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కి, కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈనెల 18,21 తేదీల్లోదిండి - దిగమర్రు జాతీయ రహదారి ట్రాఫిక్ మళ్లింపు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : దిండిబి దిగమర్రు జాతీయ రహదారి 216 బేరింగ్ రీప్లేస్మెంట్ మరమ్మత్తు పనుల నిమిత్తం చించినాడ వంతెన వద్ద ట్రాఫిక్ ఈనెల 18, 21 తేదీ లలో రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పూర్తిగా ట్రాఫిక్కు ను నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీ య రహదారి ఆధారిటీ అధి కారులు మరియు రోడ్డు కాంట్రాక్టర్ బేరింగ్ల కొలతలు మరియు స్లీవ్ స్థానాల ధృవీకరణ కోసం స్కానింగ్ ఎత్తివేయాలని ప్రతిపాదించారని ఆ దిశగా ఈనెల 18 21 తేదీలలో రెండు రోజులు పాటు పూర్తి ట్రాఫిక్ నిలుపుదల కోసం అభ్యర్థించారన్నారు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నిలు పుదల సమయంలో వాహనాల రాకపోకలను సజావుగా మళ్లించడం మరియు నిర్వహించడం కోసం సంబంధిత విభా గాలు మరియు వాహన దారులకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ యొక్క ట్రాఫిక్కు పూర్తి స్థాయి నిలుపుదల కొరకు సంబంధిత విభాగాలు పూర్తి సమన్వయం వహిం చాలని వాహనదారులు కూడా అధికారులకు పూర్తి గా సహకరించాలని ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## రైతుల సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంది : ఎమ్మెల్యే బండారు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 13 , ( ప్రభాతవార్త ) : రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో బుధవారం జరిగిన రైతు సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు తరలి రావడంతో పాటు 200 పైగా ట్రాక్టర్లతో చొప్పెల్ల, నవాబు పేట, కొత్తూరు సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ ప్రదర్శన చేపట్టారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు ధాన్యాభిషేకం నిర్వహించారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2320 కోట్లు రైతులు ఖాతాలో జమ చేసిందని తెలిపారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మహిళా వెల్డర్లు..



**రాజీ చెన్నమ్మ మహిళా బృందం... పేరుకి తగినట్లు అందరూ యోధులే. కాకపోతే చెన్నమ్మ దేశ స్వతంత్రం కోసం ఆంగ్లేయులతో యుద్ధం చేస్తే... వీళ్ల సంప్రదాయ పని విధానాలు, ఆలోచనలతో పోరాడారు. గాజు తెరల్ని బద్దలుకొట్టి వెల్డింగ్ వృత్తిలో రాణిస్తున్నారు. వీళ్ల గురించి తెలుసుకుదాం..**

34 ఏళ్ల సచితది ఉడిపికి సమీపంలోని ఊచిల గ్రామం. బి.కామ్ చదువుకుంది. మంచి ఉద్యోగం చేయాలన్నది ఆమె కల. కానీ స్థానికంగా ఏ అవకాశాలు రాక... ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసేది. "2024లో ప్రాజ్, జెన్ ఎక్స్ కంపెనీ మహిళా వెల్డర్లు కావాలని ఓ ప్రకటన చేసింది. తెలియని రంగమే... కానీ మంచి జీతం, కొత్త పని నేర్చుకునే అవకాశం ఉంటుందన్న ఆశతో ఇంటర్వ్యూకి వెళ్లాను. ఎంపిక చేసుకున్నారు. మొదట్లో చాలా భయపడ్డాను. తోటి వాళ్లను చూశాక, నాకు ధైర్యం వచ్చింది అంటారు సుచిత. అనిషాది కూడా అక్కడికి దగ్గర్లో ఉన్న పడుబిద్రి. డిగ్రీ పూర్తిచేసి, ఫొటోగ్రాఫర్‌గా స్థిరపడింది. నాకు, వెళ్లాలా వద్దా అని ఆలోచించా. వెనకడుగు వేయడం ఇష్టం లేక చేరాను అంటారీమె. కటింగ్ అండ్ డ్రిల్లింగ్ విభాగంలో పనిచేస్తోంది అనిషా. ప్రజు బెంగళూరులోని సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తి చేసింది. కానీ తను ఎంపిక చేసుకున్న రంగంలో సరైన అవకాశాలు లేక చిన్నచిన్న వెల్డింగ్ పనులు చేస్తుండేది. చదువు పూర్తయ్యాక ఈ రంగంలో పనికోసం చాలా ప్రయత్నాలు చేశాను. అమ్మాయిని ఇక్కడ నువ్వేం చేస్తావు అన్నవాళ్లే ఎక్కువ. కానీ ప్రాజ్ మాలో ప్రతిభను చూసింది. దాన్ని నిరూపించుకునే అవకాశం వచ్చింది. దీనిలో రాణించి ఉన్నత పదవుల్ని చేరుకోవాలనేదే నా ఆశ అంటారీమె. వీళ్లే కాదు, ఈ బృందంలో 50 మంది మహిళలు ఉన్నారు. తరచి చూస్తే ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. అందరూ జీవితంలో ఏదైనా సాధించాలి అన్నఆశతో ఉన్నవారే. వీరందరూ శిక్షణ పూర్తిచేసుకుని క్షేత్రస్థాయిలో పనిచేయబోతున్నారు. కొందరు ఇప్పటికే విధుల్లో చేరిపోయారు కూడా. కేటాయించిన విభాగాల్లో తమదైన ముద్ర వేసి విదేశాల్లో పనిచేయాలన్నదే తమ కోరిక అంటున్నారు. అందరికీ ఆల్‌ద బెస్ట్ చెప్పేద్దామా మరి. □

## తెలుసు కుందాం..

ఆడ శిశువులతో పోలిస్తే మగ శిశువులు ఒత్తిడిని ఎక్కువగా తట్టుకోలేరట. ముఖ్యంగా ప్రినేటల్, ప్రసానంతర కాలాల్లో ఒత్తిడి



నియంత్రణకు సంబంధించి మెదడు అభివృద్ధి నెమ్మదిగా ఉండటమేదీనికి కారణమని పరిశోధనలు చెబుతున్నాయి.

# గుర్రపు డెక్కతో బయోడిగ్రేడబుల్ పేపర్

**చెరువులు, కాలువల నిండా అల్లుకువే కలుపు మొక్క ఈ గుర్రపు డెక్క(వాటర్ హాయాసింత్). అది వ్యవసాయానికి చేసే నష్టం గురించి తెలియని వారుండరు. దానితోనే బయోడిగ్రేడబుల్ పేపర్‌ని తయారుచేస్తున్నారు సుస్మితా కృష్ణన్.**



సుస్మితది తమిళనాడులోని తిరుచ్చి. చిన్నప్పట్నుంచి పర్యావరణంపై ఆసక్తి ఎక్కువ. దాంతో లైఫ్ సైన్సెస్‌లో ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ చదవాలనుకున్నారు. భారతీదాసన్ విశ్వవిద్యాలయంలో చేరా. ఇది విద్యార్థుల అవకాశాలకు నెలవు. పరిశోధనలు ఎక్కువ జరుగుతుంటాయి. కాలేజీలో ఇంటర్న్‌షిప్ భాగంగా చాలా సెమినార్లకు వెళ్లేదాన్ని. అక్కడికి వచ్చిన పర్యావరణ శాస్త్రవేత్తలు చెప్పిన ఒక విషయం నన్ను ఆలోచించేలా చేసింది. అదే గుర్రపు డెక్క నీటిపై కనుచూపుమేర ఆకుపచ్చ తివాచీ పరచుకున్నట్లు, దానిపై ఊదా రంగు పువ్వులతో చూడ్డానికి అందంగా కనిపిస్తుంది. కానీ అది నీటిలోని జలచరాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుంది. ఈ మొక్క దాని జీవితకాలంలో దాదాపు 3వేల విత్తనాలను ఉత్పత్తి చేయగలదు. అంతేకాదు, 20సంవత్సరాల తర్వాత కూడా తిరిగి మొలకెత్తే సామర్థ్యం దీని సోతం. అందుకే దాని కాండంతో బయోడిగ్రేడబుల్ పేపర్ తయారుచేయాలనుకున్నా. సరిగ్గా అప్పుడే జర్మనీలో హాంబర్గ్ విశ్వవిద్యాలయంలో ఇంటర్నేషనల్ సస్టైనబిలిటీ అకాడమీ(ఐఎస్ఏ) ఫెలోషిప్‌నకు ఎంపికయ్యాను. అక్కడ గుర్రపు డెక్కను కాగితంగా మార్చే ప్రయోగాలు చేశా. సాధారణంగా కలప నుంచి పేపరు తయారు చేయాలంటే దాదాపు 60 శాతం అవసరం. కానీ గుర్రపు డెక్కతో పేపర్ తయారు చేయడానికి 6 శాతం చాలు. పైగా ఈ పేపర్ నాణ్యత కూడా ఎక్కువే సాంకేతికతను ఉపయోగించి దీన్ని తయారుచేసుకుంటే దీన్ని వృథా చేయనక్కర్లేదు అంటారు సుస్మిత.

అడుగడుగునా అడ్డంకులే...

ఆమె కనిపెట్టిన టెక్నాలజీని సొంతదేశంలో అమలు చేయాలనుకున్నారు. చాలా పరిశ్రమల చుట్టూతిరిగా కొత్తది పైగా పెట్టుబడి, ట్రయల్ రన్‌లు, నియంత్రణ ఆమోదాలు ఇవన్నీ రిస్క్‌తో కూడుకున్నవి మాకు వద్దు అంటూ చాలామంది నిరాకరించారు. అందుకే దీని తయారీ విధానాన్ని విద్యార్థులకు, మహిళలకి నేర్పించా. తిరుచ్చిలో నేషనల్ కాలేజీలో రెండురోజులువర్క్‌షాప్ నిర్వహించాను. తయారీలో ముందుగా




మొక్కను చిన్న ముక్కలుగా కోసి ఎండబెట్టాలి. తర్వాత పీచుని వేరుచేయడానికి ఆల్కలీన్ ద్రావణంలో ఉడకబెట్టాలి. మెత్తని గుజ్జు తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని మెష్ ప్రేముల్లో వేసి ఎండలో అరబెట్టాలి. కిలో గుర్రపు డెక్కతో సుమారు 30 ఏ4 షీట్లు తయారు చేసుకోవచ్చు. ఈ మొత్తం ప్రాసెస్‌కి సుమారు గంట సమయం పడుతుంది అంటారీమె. సుస్మిత ప్రయోగం అక్కడితో ఆగిపోలేదు...తన లక్ష్యం అవగాహన పెంచడం ఒక్కటే కాదు, ఎక్కువమంది దీన్ని నేర్చుకుని, గుర్రపుడెక్క ఎక్కువ పెరిగే ప్రాంతాలు దీన్ని ఆదాయంగామార్చుకోవాలంటున్నారు. మహిళల కోసం నేపాల్‌లోని ఓ ఎన్జీఓతో కలిసి బయోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్స్‌నీ తయారు చేస్తున్నారు. □

# ఎమరాల్డ్ ఆభరణాలు ఎంతందమో!












ఆభరణాలంటే ఇష్టపడని అమ్మాయిలుంటారంటే అతిశయోక్తేనేమో! అందుకే, రోజుకో జ్యూయెలరీ ఫ్యాషన్ వారిని మెప్పించడానికి మార్కెట్లోకి వచ్చేస్తుంది. అయితే, ఈతరం మాత్రం ఎన్ని వెరైటీలొచ్చినా... ఇటు సంప్రదాయంగానూ, అటు ఫ్యూజన్ జ్యుయెలరీగానూ మెప్పించే రాక తమ ఓటు అంటోంది. నవరత్నాల్లో ఒకటిగా, రాచరికానికి గుర్తుగా నిలిచే దీని ప్రత్యేకత గురించి.. ఎంత చెప్పుకొన్నా తక్కువ వేల ఏళ్ల నుంచి విలువైన రత్నాలుగా పేరెన్నికగన్న ఒక్కసారి పాలకులు, ధనవంతులు మాత్రమే ధరించేవారట. అదృష్టం, ప్రేమ, సంపదలకు చిహ్నంగా భావించే ఎమరాల్డ్స్ మీకు అందాన్ని తెచ్చిపెడతాయని ఈతరం అమ్మాయిలు నమ్ముతున్నారట. అందుకే, వీటిల్లో ఎన్నెన్నో రకాలొచ్చేశాయి. అలాగని పుత్తడితో జతకట్టో, ముత్యాల సరసనో, పసిడి చెక్కుళ్లలోనో కలిసిపోయో కనీ కనిపించనట్లు లేదు... పెద్దగానే ఆకట్టుకుంటున్నాయి. స్టేట్మెంట్ పీసుగా సందడి చేస్తున్నారు. హారాలు, గొలుసు నెక్లెస్‌లు... ఏ రకమైనా సరే, చివరన నీటి బిందువుల్లా వేలాడుతూ మురిపిస్తున్నాయి. భలేగున్నాయి కదూ!









# సోంపూ షర్బత్ పౌడర్

నిమ్మకాయ షర్బత్ తరచూ తాగుతాం కదా! ఎప్పుడూ అదేనా అనిపించ కుండా కొత్తగా, నాలుక్కి హితవుగా ఉండాలంటే సోంపూ షర్బత్ ప్రయత్నించండి దీన్ని అప్పటికప్పుడు చేయాల్సిన పని లేకుండా ప్రీమిక్స్ పౌడర్ చేసుకోవచ్చు. ఈ షర్బత్ పౌడర్ కోసం... సోంపు 100 గ్రాములు, పంచదార 400గ్రా, మిరియాల పొడిఅర చెంచా, యాలకులు 20, గసగసాలు 2 చెంచాలు ఎలా తీసుకోవాలి. సోంపు, యాలకులను వేయించాలి. అవి చల్లారాక మిక్సీ జార్లో వేసి.. పంచదార, గసగసాలు,



మిరియాలపొడి జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ ఇన్స్టెంట్ పౌడర్ తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి. తాగదలచుకున్నప్పుడు గ్లాసు చల్లటి నీళ్లలో రెండు చెంచాల షర్బత్ పౌడర్ కలిపితే సరిపోతుంది. పాలు ఇష్టపడేవారు వేడిపాలలో కలిపి తాగొచ్చు. ఇది రుచి కాదు.. ఆరోగ్యం కూడా. □

## చెలి చిట్కా

✦ వాష్ బేసిన్ రంధ్రాల్లో వాసనరాకుండా ఉండటానికి బేకింగ్ సెడావేసి వేడినీరు పోయండి. ✦ ఎండు కొబ్బరి ని సులభంగా తురమా లంటే దానిపై కొద్దిగా నీళ్ల చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి. ✦ ఉల్లి పాయలు తరిగేందుకు అరగంట ముందు వాటిని పాలధిన్ కవర్లోవేసి ఫ్రిజ్‌లో పెడితే తరిగే టప్పుడు కళ్లుమండవు □

# వ్యథ: జాగ్రత్తతో సంతానయోగం



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** మా అబ్బాయికి పెళ్లయి 10 ఏళ్లు కావస్తోంది. చాల ఆరోగ్యంగా ఉంటాడు. అయితే మా కోడలిలో చిన్న లోపం వల్ల పిల్లలు కలగలేదు. ఆమెకు థైరాయిడ్ సమస్య ఉంది. అండం బలహీనంగా ఉండటం వల్ల సంతానం కలుగలేదని డాక్టర్లు గుర్తించారు. మూడు సార్లు ఐవిఎఫ్ చికిత్స చేసినా ప్రయోజనం లేకపోతున్నది. మా అబ్బాయి వయస్సు 35, కోడలి వయస్సు 30 ఏళ్లు. ఇద్దరు బిటెక్ చదివారు. ఇద్దరు ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇద్దరు అన్యోన్యంగా ఉంటారు. అయినా పిల్లలు పుట్టక పోవడానికి జాతకదోషం కారణమని ఒక జ్యోతిష్యుడు చెప్పారు. దీనికోసం ఉపవాస దీక్షలు, పూజలు, పునస్కారాలు సూచించారు. తీర్థయాత్రలు చేస్తే మంచిదని కొందరు పెద్దలు చెప్పారు. ఏడాది నుంచి రకరకాల పూజలు వ్రతాలు చేసున్నాది. అయినా ఫలితంలేక పోతున్నది. మాకు ఒకే అబ్బాయి కావడం వల్ల మానసికంగా చాలా ఆందోళనకు గురవుతున్నాము. మా కోడలు చాల మంచిది. పిల్లల కోసం మరోపెళ్లి చేసుకోమని మా అబ్బాయికి చెప్పింది. అయితే అతను సమ్మతించలేదు. కొన్ని సందర్భాలలో మానసిక లోపాల వల్ల కూడ పిల్లల పుట్టకపోవచ్చునని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహాఇచ్చారు. అలాగే కొన్ని రకాల యోగాసనాలు సాధన చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందని కొందరు చెప్పారు. ధ్యానం చేయడం కూడ మంచిది అంటున్నారు. ఇప్పటికే డాక్టర్ల చుట్టూ తిరిగి పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేసి విసిగిపోయి ఉన్నాము. ఇప్పుడు కౌన్సెలింగ్, యోగ ధ్యానం చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందన్న నమ్మకం కలగడంలేదు. ఈ పరిస్థితుల్లో మాకు తగిన సలహా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

**- ఒక సోదరి, రాజమండ్రి.**

**జవాబు :** అమ్మా మీ ఆవేదన అర్థం చేసుకున్నాను. నిజానికి సంతాన సాఫల్యత, సమస్యలు, చికిత్స లాంటి అంశాలను గూర్చి చెప్పే అర్హత నాకు లేదు. ఈ విషయాలు వైద్య నిపుణుల ద్వారా తెలుసుకోవాలి. అయితే మీరు చేస్తున్న ప్రయత్నాలు, మీ కోడలి పరిస్థితిని గమనించి సాధారణ పరిజ్ఞానంతో మీకు సలహా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను. సహజంగా శారీక దృఢత్వం, మానసిక పటిష్టత, హార్మోన్ల సమతుల్యత, దంపతుల కలయిక సంతాన సాఫల్యతలో కీలకంగా పని చేస్తాయి. అన్ని బాగున్నప్పటికి సిగ్గు, బిడియం, భయం,



ఆందోళన, ఫ్రిజిడిటి, సామర్థ్య లోపం ఉన్న వారికి మానసిక నిపుణుల కౌన్సెలింగ్ వల్ల ప్రయోజనం ఉంటుంది. అంటే వీరిలో వున్న లోపాలను సరిదిద్ది శారీరక కలయిక సాఫీగా సాగేలా చేయడం అన్న మాట. అయితే మీ కోడలిలో అండం బలహీనంగా ఉందని తెలిపారు. ఆమెలో థైరాయిడ్ సమస్య కూడ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఉపవాసాలు వ్రతాల వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ జరుగుతుందని గమనించండి. ఉపవాసాల వల్ల నీరసం, నిస్సత్తువ ఆవహించి గర్భసంచి మరింత బలహీనం అయ్యే అవకాశం ఉంది. ఉపవాసాలు చేస్తూ యోగాసనాలు చేయడం వల్ల కూడ మంచి ఫలితాలు ఉండవు. కాబట్టి తక్షణం వైద్య నిపుణుల సలహాలు తీసుకోండి. థైరాయిడ్ సమస్యను నియంత్రణలో పెట్టండి. ఉపవాసాలు మాని పోషహారం అంటే సమతుల్య ఆహారం తీసుకునేలా జాగ్రత్తపడండి. వ్యాయమాలు, యోగాసనాల సాధన ద్వారా శారీరక దృఢత్వం పెంచుకునేలా చేయండి. పొట్ట, పొత్తికడుపు బలోపేతానికి ఉపయోగపడే వ్యాయామాలు యోగాసనాల ద్వారా గర్భసంచి పటిష్టం అయ్యేఅవకాశాలు ఉన్నాయి. ధ్యానం ద్వారా ఒత్తిడి తగ్గి మనసు కుదుట పడుతుంది. నిపుణుల సలహాల పాటిస్తే సంతాన యోగం సిద్ధిస్తుందని గుర్తించండి. □

# వెచ్చదనం కోసం

రాత్రుళ్లు చలి కాస్త ఎక్కువగానే ఉంటోంది కదూ! ఎన్ని దుప్పట్లు కప్పుకొన్నా సరిపోనట్లే అనిపిస్తుంటుంది. అందుకే వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటిని గదిలో ఉంచుకోవడమో.... రూమ్ హీటర్ వాడటమో చేస్తుంటారు. రాత్రంతా అలాగే ఉంచేస్తున్నారా? ప్రమాదం!మంచం కిందో... గదిలో ఓ మూలనో బొగ్గుల కుంపటిని ఉంచడం చాలామంది చేసేదే! తలుపులు మూసి ఉన్న గదిలో అలా ఉంచడం ప్రమాదం. బొగ్గులు మండినప్పుడు వాటి నుంచి కార్బన్ మోనాక్సైడ్ విడుదల అవుతుంది. ఈ విషవాయువు రక్తంలోని హీమోగ్లోబింతో కలిసిపోతుంది. ఫలితంగా ఆక్సిజన్ శరీరభాగాలకు సరఫరా అవదు. దీనితో మెదడుకు ఆక్సిజన్ అందక ఊపిరాడదు. అందుకే వీటిని గదిలోకి తేకపోవడమే మేలు.. బొగ్గుల నుంచి వచ్చే పొగ వల్ల ఇలా జరుగుతోంది... మేం వాడేది రూమ్ హీటర్ పర్లేదు అనుకుంటున్నారేమో! అదీ ప్రమాదమే. చర్మం పొడిబారడం, కళ్ల మంటలు గమనించారా? అన్ని రూమ్‌టర్ చలవే రోజులో కొద్దిసేపు వాడేవారిలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. రాత్రంతా వాడేవారికి అసిఫిక్సీయా అంటే నిద్రలోనే చనిపోవడానికి కారణం. దీన్నుంచీ కార్బన్ మోనాక్సైడ్ విడుదల అవుతుంది. అందుకే వెచ్చదనం కోసం ఉపయోగించుకున్నా... అది కొద్దిసేపటికే పరిమితమవ్వాలి. కాస్త పరిమితి పెరిగినా తలనొప్పి, కళ్ల తిరగడం, కడుపులో నొప్పి, వాంతులు వగైరా కనిపిస్తాయి. □



# అమ్మ ఎవరికైనా అమ్మ

ఆధ్యాత్మికం

**సాయి అపార కరుణకు నోచుకున్న కుటుంబాలలో ఒకటి** సాయి సచ్చరిత్ర రచయిత హేమాడ్‌పంత్ కుటుంబం ఒకటి. హేమాడ్‌పంత్ కుమార్తె కృష్ణాబాయి. ఆమెకు 1861లో రాజారాం వాలవాలకర్ తో వివాహమైంది. కాన్పు కష్టమవుతుందని హేమాడ్‌పంత్ భయపడ్డాడు. అట్లానే జరిగింది. సాయి ఉండగ దైన్యమేల? సాయి ఆయనకు ధైర్యానిచ్చారు. బిడ్డ జన్మించాడు. పాలు త్రాగడు. పసిబిడ్డను తెచ్చి సాయి చరణాల వద్ద ఉంచాడు హేమాడ్‌పత్. అంతవరకు పాలు తాగని ఆ పసిబిడ్డ నోటిలో తన అంగుష్టాన్నుంచాడు సాయి. ఆ పసికందు అంగుష్టానుంచి వచ్చిన పాలను త్రాగాడు! అది సాయి అమృత హస్తం. ఆ చిన్నవాడు సాయి భక్తుడైనాడు. అనంతీ ప్రభు వాలవాలకర్ అతని నామం, సాయి అతనికి సిద్ధులను కూడా ప్రసాదించారు. ఆయన షిరిడీని దర్శించే వాడు. ఒకసారి ఆయన తల్లికి జబ్బు చేసింది. ఇక ఆమె కాలం సమీపించిందని అనంత గ్రహించాడు. ఆమెకు ఒక మంత్రాన్ని ఉపదేశించి షిరిడికి బయలుదే రాడు. ఆమె ఆ మంత్రాన్ని జపించ సాగింది. అనంత షిరిడి చేరి సాయి సమాధి మందిరం లో శ్రీ సాయి సచ్చరిత్ర (తన తాత వ్రాసినదే) పారా యణ చేయసాగాడు. పారాయణ కొనసాగు తోంది. ఒక రోజు పారాయణ చేస్తుండగా తన తల్లి ఆరోగ్యం చరమ స్థాయికి చేరుకున్నదని తంతి వచ్చింది. మాతృదేవో భవ అని కదా సూక్తి.



సర్వసంగపరిత్యాగి అయిన అది శంకరులకు ఇటువంటి పరిస్థితే కలిగింది. తల్లి అవసాన కాలమున నీ వద్దకు వత్తునని శంకరులు తల్లికి మాట ఇచ్చారు. తన యోగ మహిమచే సూక్ష్మ శరీరంతో తన తల్లి వద్దకు చేరాడు అది శంకరుడు. కానీ, అనంతకు అట్టి శక్తులు లేవు. దూరం ఎంతో ఉన్నది. సమయం తక్కువ. పరబ్రహ్మ స్వరూపి సాయికి తల్లిదండ్రులున్నా లేకున్నా మాతృ దేవికి పెద్ద పీట వేయిస్తాడు భక్తులతో. వెంటనే సాయి ఒక గుర్రాన్ని తెచ్చాడు. దానిపై సాయి, అనంతలు వాయు వేగ మనోవేగాల తో దాదర్‌లో ఉన్న తల్లి వద్దకు చేరి తల్లిని సంతోషపంచాడు. ఆమె సాయిలో లీనమైంది. అనంత ఆ తర్వాత కాలంలో దేవ్‌బాబా అయ్యాడు. దేవ్‌బాబా 25 మే, 1894లో సాయిలో ఐక్యం అయ్యాడు. మనం మనకి జన్మ నొసంగిన మాతృ మూర్తికి సపర్యలు చేసి కొంతైనా ఆమె రుణం తీర్చుకుంటే సాయి మనకు ఆశీర్వదిస్తాడు.

**- యం.పి.సాయినాథ్**

# 'మేనిప్యులేటర్' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

**టాలీవుడ్ సినిమా** పరిశ్రమ కొత్తవారికి ఎప్పుడు స్వాగతం పలుకుతూ ఉంటుంది. 'ఏ స్టార్ ఈజ్ బార్న్' టైటిల్ మార్చి ఇప్పుడు 'మ్యానిప్యూలేటర్'గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మేనిప్యులేటర్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకులు బి.గోపాల్ ఆవిష్కరిం చారు. వీజే సాగర్ కథ, కథనం, మాటలు, దర్శకత్వం అందిస్తున్న ఈ సినిమాకు సి.రవి సాగర్ విజెసాగర్ నిర్మాణ సారథ్యంలో సిఆర్ ప్రొడక్షన్స్, విజె ఫిల్మ్ ఫ్యాక్టరీ నుంచి తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా కల్యాణ్, ప్రియా పాల్, సోఫియా ఖాన్, ఊహ రెడ్డిలను తెలుగు తెరకు పరిచయం చేస్తూన్నారు. క్యారెక్టర్ ఓరియంటెడ్ కాన్సెప్ట్‌తో పక్కా కల్ట్ కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమాగా 'మేనిప్యులేటర్' రాబోతోంది. ఈ సందర్భంగా దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ...



'మేనిప్యులేటర్' టైటిల్ యువతకు కనెక్ట్ అయ్యేలా ఉందని అన్నారు, ఈ సినిమా విజయం సాధించి చిత్ర యూనిట్ సభ్యులం దరికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను, ప్రస్తుతం కంటెంట్ ఉన్న సినిమాల వైపే ప్రేక్షకులు మొగ్గు చూపిస్తు న్నారు, ఈ మ్యానిప్యూలేటర్ సినిమా కూడా అదే వరుసలో ఉంటుందని" అన్నారు. ప్రముఖ సంగీతదర్శకుడు సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం 5 డిఫరెంట్ సాంగ్స్ ఉన్నాయి, తనికెళ్ళ శంకర్, వరికుప్పల యాదగిరి, విశ్వ నాథ్ ఈ సినిమా కోసం సాహిత్యం అందించారు. త్వరలో ఈ చిత్ర ఆడియో లాంచ్ కార్యక్రమం గ్రాండ్‌గా జరుపుకుని, విడుదలకి సిద్ధమవుతుంది. ఈ సినిమా కేవలం నేటి యువతను దృష్టిలో పెట్టుకొని చేసి తీశారు. ప్రస్తుతం ఉన్న యంగ్ స్టర్స్ లైఫ్ స్టైల్‌ను కళ్ళకు కట్టినట్లు దర్శకుడు విజే సాగర్ మ్యానిప్యూలేటర్ సినిమాలో చూపించడం జరిగింది.

# 'త్రిబాణధారి బార్బరిక్' ట్రైలర్ విడుదల

**స్టార్ డైరెక్టర్** మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఆగస్ట్ 22న విడుదల కాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'చూడు బార్బరికా.. ఈ యుద్ధం నీది.. ధర్మ ధ్వజం రెపరెపలాడాలంటే అధర్మం చేసే వారికి



దండన లభించాలి.. 'అనగనగా అందమైన తోట.. ఆ తోటలో తోటమాలి అందంగా పెంచుకుంటున్న ఓ గులాబి మొక్క.. నేను చెప్పిన ఆ కథలో తోటమాలి సామాన్యుడు అనుకుంటే పొరపాటే'.. అంటూ ట్రైలర్‌ను కట్ చేసిన తీరు, లవ్ స్టోరీ, తాత మనవరాలి ట్రాక్ ఇలా అన్నీ పర్‌ఫెక్ట్‌గా చూపించారు.'పాలల్లో నీళ్లే కలుపుత.. విషం కలుప' అంటూ ఉదయభాను మీద పవర్ ఫుల్ సీన్లను చిత్రీకరించినట్టుగా కనిపిస్తోంది. మిస్సింగ్ కేసు, మర్డర్ కేసు చుట్టూ ఈ 'బార్బరిక్ కథ తిరుగుతున్నట్టుగా అనిపిస్తోంది. ఇక విజువల్స్, మ్యూజిక్, ఆర్ఆర్ ఇలా అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయని అర్థం అవుతోంది. ఈ చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఇక ఇందులో సత్య రాజ్‌ని చూస్తుంటే ఓ యోధుడిలా, ఓ సాధారణ వ్యక్తిలా కనిపిస్తున్నారు. ఇక మోహన్ శ్రీవత్స తన మేకింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఓ పురాణ కథకి, ప్రస్తుతం జరుగుతున్న సామాజిక సమస్యల్ని లింక్ చేస్తూ కథను అద్భుతంగా తెరకెక్కించినట్టుగా అనిపిస్తోంది. ఈ కథలో సత్య రాజ్, సత్యం రాజేష్, వశిష్ట సింహ, ఉదయ భాను, సాంచీ రాయ్ ఇలా అందరూ అద్భుతమైన పాత్రలను పోషించినట్టుగా కనిపిస్తోంది. ట్రైలర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. ఈ మూవీని ఆగస్ట్ 22న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

# 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్

**తెలుగు ప్రేక్షకులను** అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు.



నటీనటులు: విజయ్ ఆంటోని, వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బోట్, రియా జిత్తు, మాస్టర్ కేశవ్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: అరుణ్ ప్రభు, నిర్మాత: రామాంజనేయులు జవ్వాజి (సర్వంత్ రామ్ క్రియేషన్స్), సమర్పణ: విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ మీరా విజయ్ ఆంటోని , తెలుగు రిలీజ్: ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ స్పిరిట్ మీడియా, సంగీతం: విజయ్ ఆంటోని, ఎడిటర్: రేమండ్ డెరిక్, యాక్షన్: రాజశేఖర్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీరామన్, తెలుగు రైటర్: రాజశేఖర్ రెడ్డి, డిజిటల్ మార్కెటింగ్ సౌత్ బే,పీఆర్వో: వంశీశేఖర్


# 'వార్ 2' సీక్రెట్స్ రివీల్ చేయకండి

## స్పాయిలర్‌లకు హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్




**ఇండియన్ ఐకానిక్** స్టార్ లైన హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లతో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన ఈ 'వార్ 2' మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు.'వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి.. స్పాయిలర్ లను ఆపండి.. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమా నులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు. వార్ 2 నేడు (ఆగస్ట్ 14) ప్రపంచవ్యాప్తంగా హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది.

# మలైకా అరోరా పరిచయం అవసరం లేదు



**పవన్ కల్యాణ్** గబ్బర్ సింగ్ లో కెవ్వు కేక సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. ముఖ్యంగా సల్మాన్ సోదరుడు ఆర్బాజ్‌ఖాన్ నుంచి విడిపోయాక యువహీరో అర్జున్ కపూర్‌తో ప్రేమాయణం సాగించిన మలైకా నిరంతరం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అర్జున్ నుంచి బ్రేకప్ అయిన మలైకా ఒంటరిగా ఉంది. ఇటీవల పూర్తిగా తన కెరీర్ పైనే ఫోకస్ చేసింది. కొద్దిరోజుల క్రితం కుమారుడు అర్హాన్ ఖాన్ తో కలిసి విదేశీ విహార యాత్ర నుంచి ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది మలైకా. ఈ యాత్రలోను మలైకా ఎక్కడా తగ్గలేదు. వరుసగా బికినీ ఫోటోలను షేర్ చేసి ఆశ్చర్యపరిచింది. మలైకా బీచ్ షికార్లు ఎల్లప్పుడూ చర్చగా మారుతున్నాయి. తాజాగా ముంబైలో గౌరవ్ గుప్తా బ్రైడల్ కాంటూర్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో మలైకా అరోరా గుబులు రేపే రూపంతో కవ్వించింది. ఏజ్ లెస్ బ్యూటీకి 50 వయసు అంటే నమ్మశక్యం కాదు. వైట్ హాఫ్ షోల్డర్ కటౌట్ గౌన్ లో మలైకా దివ్యమైన రూపం యువహృదయాలను కదిలించింది. ముఖ్యంగా మలైకా టోన్డ్ దేహశిరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదిక ఏదైనా కచ్చితంగా మలైకా ఆ వేదికకు కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఇప్పుడు కూడా తన దివ్యమైన రూపంతో మతులు చెడగొట్టింది.



రకుల్ ప్రీత్ సింగ్

# ప్రభాస్ పెద్దమ్మకు నిధి అగర్వాల్ థ్యాంక్స్



**పాన్ ఇండియా స్టార్** ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజా సాబ్' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. దర్శకుడు మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను హార్రర్ కామెడీగా రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో అందాల భామలు నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అయితే, తాజాగా నిధి అగర్వాల్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఓ వీడియో షేర్ చేసి ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవికి ధన్యవాదాలు తెలిపింది. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే.. ప్రభాస్ తన తోటి నటీనటులకు ఎప్పుడూ భోజనం పంపించడం మనకు తెలిసిందే. అయితే, తాజాగా నిధి అగర్వాల్‌కు ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి భోజనం పంపించారు. దీంతో అవాక్కయిన నిధి అగర్వాల్, ఇంతటి చక్కటి భోజనం పంపిన శ్యామలా గారికి ధన్యవాదాలు తెలుపుతూ ఓ వీడియో షేర్ చేసింది. ఆమెతో పాటు ప్రభాస్, వంశీ లకు కూడా నిధి థ్యాంక్స్ చెప్పుకొచ్చింది.

# మేం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చింది

## 'మోతెవరి లవ్ స్టోరీ' బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌లో హీరో అనిల్ గీలా

**భారత దేశపు** అతిపెద్ద ఓటీటీ ప్లాట్ ఫాం అయిన జీ5 తెలుగు గ్రామీణ తెలంగాణ ప్రాంతంలోని మూలాల్ని ప్రతిబింబించేలా 'మోతెవరి లవ్ స్టోరీ'ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చింది. అనిల్ గీలా, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ఆగస్టు 8న ప్రీమియర్ అయి సంచలనాత్మక స్పందనను దక్కించుకుంది. శివ కృష్ణ బుర్రా రచన, దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో మురళీధర్, సదన్న, విజయ లక్ష్మి ్మ, సుజాత ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, మై విలేజ్ షో బ్యానర్‌లపై మధుర శ్రీధర్, శ్రీరామ్ శ్రీకాంత్ 'మోతేవారి లవ్ స్టోరీ'ని నిర్మించిన సిరీస్ ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో మంగళవారం బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో....అనిల్ గీలా మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ'ని సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్ అందరికీ థాంక్స్. ఈ సిరీస్ చూస్తే మన ఇంట్లో జరిగే కథలానే అనిపిస్తుంది. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన జీ5 టీంకు థాంక్స్. వీలైనంతగా మా సిరీస్‌ను అందరూ సపోర్ట్ చేయండి. మేం ఎంతో కష్టపడి ఇక్కడి వరకు వచ్చాం. ఎన్నో నిద్రలేని రాత్రులు కూడా గడిపాం. మేం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చింది. మేం ఇలానే కష్టపడుతూనే ఉంటాం. ఇలానే ఆడియెన్స్ మా అందరినీ సపోర్ట్ చేయండి. మా సిరీస్ గురించి స్టాలిన్ చిత్రంలో చెప్పినట్టుగా ఓ ముగ్గురుకి చెబుతూ వెళ్లండి. ఇండియాలోనే జీ5లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. జీ5ని సబ్ స్క్రైబ్ చేసుకోండి. మా సిరీస్‌ను చూడండి' అని అన్నారు. జీ5 తెలుగు వైస్ ప్రెసిడెంట్, కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ సాయి తేజ్ మాట్లాడుతూ.. .. అనిల్ యూట్యూబ్ నుంచి ఒటిటి వచ్చాడు.. ఇక ఒటిటి నుంచి సిల్వర్ స్క్రీన్‌కు వెళ్లాలి. తెలంగాణ నుంచి ఇంకా అనేక మంది కళాకారులు బయటకు రావాలి. గంగాధర్ లిరిక్స్, శ్రీకాంత్ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మా డైరెక్టర్ శివ ఈ సిరీస్ కోసం చాలా కష్టపడ్డారు. అనిల్, వర్షిణి ఇలా అందరూ అద్భుతంగా నటించారు. పైరసీలో సిరీస్‌లను చూడకండి. సబ్ స్క్రైబ్ చేసుకుని చూడండి. ప్రతీ నెలా మంచి సిరీస్‌లతో ఆడియెన్స్ ముందుకు రానుంది' అని అన్నారు. నిర్మాత శ్రీరామ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ చాలా కష్టపడ్డారు. ఇది మన తెలంగాణ కథ అయినా అందరూ చూసేలా తెరకెక్కించాం. ఇక ముందు మా నుంచి ప్రపంచ స్థాయి కంటెంట్ వస్తుంది' అని అన్నారు. దర్శకుడు శివ కృష్ణ బుర్రా మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ' మా నాన్నకి అంకితం చేస్తు న్నాను. మావి గల్ఫ్ బతుకులు.. గల్ఫ్ మెతుకులు. ఇందులోని ఫ్లాష్ బ్యాక్‌లో క్యాసెట్ సీన్‌ను నా జీవితంలో చూశాను. శ్రీకాంత్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆయన సపోర్ట్ లేకపోయి



ఉంటే ఈ సిరీస్ ఇంత గొప్పగా వచ్చేది కాదు. అనిల్ ఈ ప్రాజెక్ట్ కోసంచాలా కష్టపడ్డాడు. త్వరలో మరింత పెద్ద హీరో అవుతాడు. వర్షిణి, మాన్సీ అందరూ అద్భుతంగా నటించారు. ఆడియెన్స్ చూపిస్తున్న ప్రేమకు నేను ఎప్పుడూ దాసోహమ'ని అన్నారు. హీరోయిన్ వర్షిణి మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ'లో నాకు అవకాశం ఇచ్చిన శివగారికి, మధుర శ్రీధర్ గారికి, జీ5 టీంకు థాంక్స్. అనిల్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది అన్నారు.కెమెరామెన్ శ్రీకాంత్ అరుపుల మాట్లాడుతూ.. 'మోతెవరి లవ్ స్టోరీ' కోసం టీం అంతా కలిసి కష్టపడ్డాం. ఎక్కడా కూడా మేం కాంప్రమైజ్ కాలేదు. ప్రతీ లోకేషన్‌ను అందంగానే చూపించానని అనుకుంటున్నాను. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన అనిల్, శివలకు థాంక్స్' అని అన్నారు. కొరియోగ్రాఫర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. 'మోతెవరి లవ్ స్టోరీ'లో అనిల్ అన్న అద్భుతంగా నటించాడు. ఏలదరియా పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. తెరపై చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన టీంకు థాంక్' అని అన్నారు. నటి మాన్సీ మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ' విషయంలో మాకు ప్రకృతి ఎంతో సహకరించింది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరి కష్టం వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. వర్షిణి, అనిల్ అందరూ బాగా నటించారు' అని అన్నారు.

## డిజిపి కార్యాలయంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కేంద్రం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా డిజిపి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. పిఅండ్ ఎల్ ఐజి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు డిజిపి కార్యాలయ సిబ్బంది అందరు పాల్గొని డ్రగ్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐజి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అందరు సమిష్టిగా పోరాడాలని, యువత పెడదారి పట్టకుండా చూడాలని కోరారు. ఈ క్రమంలో పోలీసులపై గురుతర బాధ్యత వుందని ఆయన అన్నారు. డ్రగ్స్ కట్టడికి అన్ని వర్గాల వారు విస్తృతంగా ప్రచారం చేయాలని, సమాజంలో అందరిని చైతన్యవంతులను చేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ గురించి ఎవరి వద్ద ఎలాంటి సమాచారం వున్నా వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్, డిఎస్పి ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉండాలి

### టిపిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** భారీ వర్షాలతో రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రస్తుత ఆపత్కాలంలో ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉండాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందని వారికి స్థానిక పరిస్థితులపై మార్గదర్శకత్వం చేస్తూ సహక రించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రజలు, ప్రధానంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు వరదలతో చాలా కష్టపడుతున్నారని ఆవేదన చెందారు.వానాకాలానికి సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పుడెక్కడ ముందుకు వచ్చి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన హితవు చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజలను వరద బాధితులను ఆదుకోండి. ముంపునకు గురైన ప్రాంతాలలో పోలీసులు, మునిసిపల్ సిబ్బంది, రెవెన్యూ, హైడ్రా తదితర శాఖలు చేస్తున్న సేవలకు మీ వంతు బాధ్యతగా సహకారం అందించాలని ముంపు ప్రాంతాలలో ప్రజలకు ఏమైనా అవసరాలు ఉంటే మంచినీరు, పాలు, ఆహార పదార్థాలు అందించండని కోరారు.

## స్వేచ్ఛను అణగదొక్కేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలు

### చంద్రబాబు, జగన్‌లు ఇద్దరూ బిజెపి బానిసలు: తూర్పు జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్నాయని, అందులో భాగంగానే రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తూర్పుజగ్గారెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మూడోసారి బిజెపి అధికారంలోకి రావడానికి దొంగఓటు కుట్రదోహద పడిందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండకూడదని బిజెపి కుట్ర చేస్తోందని విమర్శించారు.ఎలక్షన్ కమిషన్ బిజెపి అడుగుజాడల్లో నడుస్తోందని,దొంగ ఓట్లను తయారుచేసే నైపుణ్యం కలిగినవి బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అన్నారు. దొంగ ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చారని జయప్రకాశ్‌రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. చంద్రబాబు, జగన్‌లు ఇద్దరూ బిజెపి బానిసలు అంటూ ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు కల్లుదుకాణం తరహాలో ఉంటాయని తెలంగాణలో అందరు దమ్మున్న నాయకులే అని అన్నారు.

కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రిగా పనిచేశారని ఇప్పుడు బిజెపి స్క్రిప్ట్ చదవాలి కాబట్టి అదే చేశాడని అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి లీడరా, ఎన్నికల కమిషనరా అర్థం కాలేదని,బిజెపి ప్రముఖ్ ఇచ్చిన చిట్టీ తీసుకుని చదివాడన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో కేంద్ర మంత్రిగా పని చేసినా పురందేశ్వరి ఎన్టీఆర్ కూతురైనా బిజెపి స్క్రిప్టు చదవాల్సిందే అని గుర్తు చేశారు.

## రాహుల్ ధర్నాలో జగన్ పాల్గొనాలి

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ డిమాండ్

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:**తెలుగు ప్రజలను తప్పుదోవపట్టించేలా మాట్లాడటం మానుకొని విజయవాడలో జరగబోయే ధర్నాలో జగన్ కూడా రాహుల్‌గాంధీతో కలిసి పాల్గొనాలని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాహుల్, చంద్రబాబు మధ్య రేవంత్‌రెడ్డి హాట్‌లైన్‌లో ఉంచడం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై రాహుల్ మాట్లాడలేదంటూ జగన్ వ్యంగంగా మాట్లాడటం తగదని మీ రాష్ట్రంలో ఏమైనా తప్పులు జరిగితే,ఎన్నికల్లో ఓటమికి కారణాలపై ఇసి, మోడీ, అమిత్‌షాలను బ్లేమ్ చేయాలికానీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిని కాదని ఆయన హితవుచెప్పారు.ఇంటిగ్రిటీ గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. హర్యానా, మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న నిర్ణయాలు దౌర్భాగ్యంగా ఉంటున్నాయని రాహుల్ అంటున్నారుఅలాంటిది మీరు రాహుల్‌గాంధీ మద్ధతు ఇవ్వాల్సి పోయి విమర్శలు చేయడం సబబు కాదన్నారు.ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత వైఎస్ జగన్ ఆలోచన విధానం ఏంటో నాకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే 18వ లోక్‌సభను కాపాడటానికే చంద్రబాబు ఎన్డీఏలో చేరారని లోక్‌సభలో ఎన్డీఏకూటమి బలం 275 దాటడానికి,మోడీసర్కారు అధికారంలో ఉండటానికి చంద్రబాబు కారకులని ఆయన తెలిపారు.

## కేంద్రీకృత అభివృద్ధి ఎంతో అవసరం

### సెస్ మాజీ ఛైర్మన్ సుదీప్తోం మండల్

**హైదరాబాద్,ఆగస్టు 13 ప్రభాతవార్త:** భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఉపాధి కేంద్రీ కృత అభివృద్ధి ఎంతో అవసరమని సెస్ మాజీ ఛైర్మన్ సుదీప్తోమండల్ అన్నారు. బుధవారం జరిగిన సెస్ మాజీ ఆర్ రాధాకృష్ణ స్మారకోపన్యాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు అభివృద్ధిని స్థూల అభివృద్ధి సూచికగానే చూస్తున్నారు. కానీ గత దశాబ్దకాలం నుంచి స్థూల అభివృద్ధి సూచికలో పెరుగుదల ఉన్నా అభివృద్ధి సూచికలో మాత్రం పెరుగుదల కనపడం లేదన్నారు.ప్రపంచ ఆర్థికసూచిక (ఐఎంఎఫ్) వెల్లడించిన నివేదిక ప్రకారం భారతదేశస్థూల అభివృద్ధి 6.5శాతం పెరగడం ద్వారా చైనా దేశాన్ని అధిగమించడమే కాకుండా ప్రపంచంలో రెండో అతిపెద్దఆర్థిక వ్యవస్థగా రూపొందినట్లు చెప్పారు.దేశంలో ప్రధానమైన వ్యవసాయరంగం, ఉత్పత్తిరంగం ,తయారీ రంగంలో శ్రమతో కూడిన ఉపాధిని పెంచడానికి ఆయా రంగాలను ప్రొత్సహించేందుకు తగిన ఆర్థిక,సాంకేతిక సహకారాన్ని ప్రభుత్వాలు అందించాలని సూచించారు. విద్యారంగంలో సమూల మార్పును తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పర్యావరణ సుస్థిరతను కాపాడుకు నేందుకు వ్యసాయరగంలో పలు కార్యక్రమాలను చేపట్టడంతోపాటు వాటికి సంబంధించిన ప్రభుత్వ విధానాలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో సెస్‌డైరక్టర్ ప్రొఫెసర్ రేవతి, సెస్ వ్యస్థాపక సభ్యుడు మహేందర్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## దేశ సమగ్రతకు యువత కృషి చేయాలి: కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దేశ సమగ్రతకు యువత కృషి చేయాలని ఎంపీ, బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. వేముల రామకృష్ణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదగాల్సిన ఏ దేశమైన ఆదేశ యువత చేతిలో ఉంటుందని అన్నారు. 100 శాతం అక్షరాస్యత కలిగిన దేశంగా భారతదేశం అడుగులు వెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నోడికి లేనోడికి ఒకే విద్య అందివ్వాలని, యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ర్యాలీలో మేరా భారత్ మహాన్ వందేమాతరం నినాదాలతో తిరంగా జండా పట్టుకొని యువత వర్షం లెక్కచేయకుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ, కోలా జనార్ధన్, నంద గోపాల్, పృథ్వి గౌడ్, మణికంఠ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలు ఆరోపణలు సరికాదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో అడ్డగోలుగా తప్పులు చేసి నేడు మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని టిఆర్ఎస్ నేత ప్రవీణ్ పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డాడ. జగిత్యాల కేంద్రంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్‌లో బుధవారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. జీవో 17 గురించి కూడా ప్రవీణ్‌కు సరైన అవగాహన లేదని విమర్శించారు. కోడిగుడ్ల కొనుగోలు వ్యవహారంలో 600 కోట్ల అవినీతి జరిగింది అనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , పొలాస నందయ్య జిల్లా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు.

# హైడ్రా అన్నిరాష్ట్రాలకు అవసరం

### అంబర్‌పేట్‌లోని బతుకమ్మకుంటను సందర్శించిన ఢిల్లీ మున్సిపల్ బృందం



**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** హైడ్రా వంటి సంస్థ ప్రతి రాష్ట్రంలో ఉండాలని ఢిల్లీ మున్సిపల్ అధికారుల బృందం అభిప్రాయపడింది. అప్పుడే చెరువులు, నాళాలు, కాలువలు ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని పేర్కొంది. ఈమేరకు అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను ఢిల్లీ మున్సిపల్ అధికారుల బృందం సందర్శించింది. చెరువు చుట్టూ తిరుగుతూ.. అభివృద్ధిని దశలవారీ తెలుసుకుంది. ఒకప్పుడు చెత్త, నిర్మాణ వ్యర్థాలతో నిండిన ప్రాంతం చెరువులా రూపాంతరం చెందడాన్ని చూసి ఆశ్చర్యపోయింది. ఈ చెరువు నిర్మాణం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చిందని ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్న ఢిల్లీ మున్సిపల్ హార్టికల్చర్ విభాగం అధిపతి డా. ఆశిష్ అన్నారు. ఢిల్లీలో కూడా చెరువులు చాలావరకు కబ్జాకు గురి అయ్యాయని హైడ్రా వంటి సంస్థతో వాటిని పునరుద్ధరించడం పరిరక్షించడం సులభం అవుతుందని అన్నారు. ఈ చెరువు లేనప్పుడు వరద ప్రభావం ఎలా ఉంది... ఇప్పుడు ఎలా ఉంది అనే అంశంపై ఢిల్లీ బృందం ఆరతీసింది. చెరువు ఔట్‌లెట్లను కూడా ఈ బృందం పరిశీలించింది. హైడ్రా అధికారులు మోహనరావు, బాలగోపాల్, చెరువుల అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న విమాన్ టెక్నోక్రాట్ ఎండీ పి. యూనస్‌తో పాటు హెచ్ ఎండీఏ, ఆక్మే అధికారులు కూడా ఢిల్లీ బృం దంతో పాటు బతుకమ్మకుంటను సందర్శించిన వారిలో

# విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

## డిప్యూటీ సిఎం భట్టిని కోరిన ఎంపి ఆర్. కృష్ణయ్య



డిసిఎం భట్టివిక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రైవేట్ యూనివర్సిటీ అడ్మిషన్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు పడరాని పాట్లు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నీలం వెంకటేష్, మణికంఠ, జిల్లపల్లి అంజి, భూపేష్, సి.రాజేందర్, పగిళ్ళ సతీష్, శివ, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ అనిల్‌కు అశ్రునివాళి

### సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

### కారేపల్లి క్రాస్ రోడ్డు నుండి సూర్య తండా వరకు భారీ బైక్ ర్యాలీ

### 8 నెలల బాబుని ఎత్తుకొని హృదయవిదారకంగా రోదించిన భార్య



**కారేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దేశ సరిహద్దుల్లో 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ కాశ్మీర్ లోయలో జరిగిన ప్రమాదంలో వీరమరణం పొందిన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ కు అభిమానలోకం కన్నీటి వీడ్కోలు పలికింది. వీరుడా నీకు వందనం.. అమరుడా నీకు వందనం అంటూ నినదిస్తూ హోరెత్తించింది. అంతకుముందు ఆర్మీ అధికారులు అనిల్ భౌతిక కాయాన్ని ఆర్మీ వాహనంలో తీసుకురాగా, కారేపల్లి ఎక్స్ రోడ్ నుండి నుంచి స్వగ్రామం సూర్య తండా వరకు 10 కిలోమీటర్లు భారీ ర్యాలీ తీశారు. ఆర్మీ అధికారులు భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదికపై ఉంచగా, భార్య రేణుక తల్లి సాలు అన్న ప్రసాద్ కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమ యాత్రగా వెళ్లి, పొలం వద్ద సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**ప్రముఖుల నివాళి:** జవాన్ అనిల్ భౌతిక కాయం వద్ద పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వైరా శాసనస భ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ, మాజీ శాసనస భ్యులు లావుడియా రాములునాయక్ బానోత్ చంద్రావతి బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు నివాళి అర్పించారు.

# రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం

### సెమీ కండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో కేంద్రం వివక్ష

### పునఃపరిశీలించి న్యాయం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణకు రాజకీయ అక్కసుతోనే కేంద్రం అన్యాయం చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో వివక్ష చూపించి, రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందంటూ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రపంచ స్థాయి అధునాతన సిస్టమ్ అండ్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. మహేశ్వరంలో 10 ఎకరాల భూమి కేటాయించాం. అన్ని రకాల సబ్సిడీలకు ఆమోదం తెలిపాం. రికార్డు సమయంలో అన్ని అనుమతులిచ్చాం. ఇండియా సెమీకండక్టర్ మిషన్ తుది ఆమోదం లభిస్తే పనులు మొదలు పెట్టేందుకు సదరు ఇన్వెస్టర్ సిద్ధంగా ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు అని విమర్శించారు. అన్ని రకాలుగా అర్హతలున్నా తెలంగాణను విస్మరించి కనీస సంసిద్ధత లేని ఏపీకి ప్రాజెక్టును ఎలా కేటాయిస్తారని మంత్రి శ్రీధర్ బాబు కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత నిర్ణయాలు దేశ పారిశ్రామి కాభివృద్ధికి మంచిది కాదు. అందుకే ఈ నిర్ణయాన్ని మరోసారి పునఃపరిశీలించాల్సిన అవసరముంది. వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకుని తెలంగాణకు మేలు చేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. న్యాయం జరిగేలా చొరవ చూపాలి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన తెలంగాణ బీజేపీ ఎంపీలు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికీ స్పందించకపోతే తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తగిన బుద్ది చెబుతారని ఆయన హెచ్చరించారు.

### 19న ఓయు స్నాతకోత్సవంలో ఇస్రోఛైర్మన్ నారాయణన్‌కు డాక్టరేట్

**హైదరాబాద్,అగస్టు13,ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ నెల 19న జరగనున్న ఓయూ 84వ స్నాతకోత్సవంలో ఓయూ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ హానోంరిస్ (డాక్టరేట్ ఆఫ్ సైన్స్) అందించనున్నట్లు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తెలిపారు.బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాలక మండలి నిర్ణయాలను ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఇస్రో ఛైర్మన్ కు గౌరవ డాక్టరేట్ ప్రకటించటం ఆనందంగా ఉందన్నారు.ముఖ్యఅతిథిగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ 84వ ఓయూ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారని,ప్రపంచానికి, దేశానికి ఆయా రంగాల్లో విశిష్టసేవలందించిన అత్యంత ప్రతిష్టాత్మక వ్యక్తులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్లు అందించి సత్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,

రవీంద్ర నాథ్ ఠాగూర్, పండిట్‌జవహర్‌లాల్ నెహ్రూ, సి.రాజగోపాలా చారి, బాబూ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, యాసర్ ఆరాఫత్, డాక్టర్ వై. నాయుడమ్మ, డాక్టర్ మన్మోహన్ సింగ్, శంతను నారాయణ్, జస్టిస్ ఎన్.వి రమణ సహా 49 మంది ప్రముఖులను గౌరవ డాక్టరేట్లతో ఓయూ సత్కరించుకుందన్నారు.

## ప్రాజెక్టులవద్ద వద్ద 24గంటలు పహారా

### అప్రమత్తంగా ఉండండి..

### అలసత్వం వద్దు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖాధికారులు పోలీసులు రెవెన్యూ అధికారులతో సమన్వయంగా ఉంటూ రోజంతా ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరా శాఖామాత్యులు కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నీటిపారుదల శాఖాధికారులతో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, నాగార్జునసాగర్, జూరాల,కడెంతో పాటు ప్రధాన ప్రాజెక్టు పై సమీక్ష చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,జాయింట్ సెక్రెటరి కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్లతో, నీటి పారుదల ఉన్నతాధికారులతో నిరంతరం సమాచారం అందించాలని ఆదేశాలు జారీచేశారు.నీటి పారుదల శాఖలో లష్కర్ నుంచి నీటిపారుదల సెక్రటరీ, ఇఎన్‌సి వంటి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలి..ఎవ్వరూ సెలవులలో ఉండకూడదు, కాలువలు, చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయండి. రాష్ట్రంలో ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పరిస్థితి వాటి ఒ అండ్ ఎం విషయంలో తీసుకొన్న జాగ్రత్తలపై చర్చించి ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సవరించుకోవాలని తెలిపారు.

## ఆరు గ్యారెంటీలపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు13:** దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దమ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కేటీఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆయన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ఆరు గ్యారంటీలు అమలు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండుసంవత్సరాలైనా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు.

## ఎంఎంఆర్‌పికి నీటి విడుదలచేయండి

### ఉత్తమ్‌కు శాసనమండలి ఛైర్మన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** ఎఎంఆర్‌పి ప్రాజెక్ట్ 5వ యూనిట్ , పుట్టంగండి దగ్గర మోటార్ ని అమర్చి, 3.20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ కోరారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాస్తూ ఐదవ యూనిట్ మోటార్ వల్ల నల్గొండ జిల్లాలోని 21 మండలాలకు నీరందుతుందని ఆయన లేఖలో పేర్కొన్నారు . కేవలం 148.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే జిల్లాలోని రైతులకు లాభం చేకూరుతుందని గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖ ద్వారా ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించారు.

# తల్లిపాలవంటి మాతృభాష జాతి సంస్కృతికి ప్రతీక

### తెలంగాణ గవర్నరు, తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ

### వైభవంగా మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు

### సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం



సత్యనారాయణ, మల్లికార్జున్‌లకు సంస్కృతి పురస్కారాలను ప్రదానం చేస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, నిత్యానందరావు, బుద్ధప్రసాద్, రమణాచారి తదితర అతిథులు

**హైదరబాద్ (నాంపల్లి), ఆగస్టు 13 ప్రభాతవార్త :** మాతృభాష తల్లిపాలంతటి ప్రాముఖ్యత గలదని, మాతృభాష పరస్పరం సంభాషణల కోసమేకాదు జాతి సాంస్కృతికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర గవర్నరు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. అందుకే జాతీయ నూతన విద్యావిధానంలో ప్రాథమికస్థాయి వరకు విద్యార్థులకు మాతృభాషలో బోధనకు ప్రాధాన్యం ఇచ్చిందంటూ ప్రతీఒక్కరూ విధిగా మాతృభాషలో వ్రాయడం, చదవడం అభ్యసించాలని, మాతృభాషలోనే మాట్లాడుకోవాలని, ప్రతీ ఇల్లు మాతృభాష పాఠశాల కావాలని సూచించారు. ప్రముఖ గాంధేయవాది, పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసేవకుడు, మహోన్నత రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు మాతృభాషకు చేసిన సేవలు అనితరసాధ్యమన్నారు. 1977లో ఏపి ఏర్పడిన భయంకర ఉప్పెన సమయంలో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. తెలుగుజాతి ఐక్యతను, తెలుగుభాష-సాంస్కృతిక వికాసం, సంస్కృతి పరిరక్షణ, జాతీయ అంతర్జాతీయంగా చాటడానికి అంతర్జాతీయ తెలుగు కేంద్రాన్ని తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పెట్టడం, ప్రతీ సంవత్సరం ఆయన ఆశయానికి కృషిచేస్తున్న వారికి సంస్కృతి పురస్కారాలతో సత్కరించడం ముదావహం అన్నారు.

తండ్రి ఆశయాలకు కొనసాగిస్తూ అన్నివిధాలా పాటుపడుతున్న మండలి బుద్ధప్రసాద్‌ను ఎంతగానో అభినం దించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ అతిథులు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, ఏపి అవనిగడ్డ శాసనసభ్యుడు, ఏపి శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, విశ్వవి ద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమం తరావు తదితరులతో కలిసి అజో-విభో-కందాళం ఫౌండేషన్, అమెరికా అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణను ఘనంగా సత్కరించి 2024 సంవత్సరానికిగాను తెలుగు భాషాభివృద్ధి మండలి, సోలాపూర్ అధ్యక్షుడు కమటం మల్లికార్జున్‌ను ఘనంగా సత్కరించి 2025 సంవత్సరానికిగాను సంస్కృతి పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపి తెలుగు భాష, సంస్కృతికి వారు చేస్తున్న కృషిని ప్రశం సించారు. ముందుగా సభకు విశ్వవిద్యాలయ విస్తరణ విభాగం రింగు రామమూర్తి స్వాగతం పలికారు. ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షోపన్యాసంలో గాంధేయ విలువలు, నైతిక నిష్ఠాగరిష్టతకు, ధర్మకర్తుత్వ సిద్ధాంతానికి, నిస్వార్థసేవా పరాయణతకు నిలువెత్తు నిదర్శ నంగా నిలిచిన రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని కొనియాడారు. పురస్కార స్వీకర్తలను అభినందించారు.

డా. కె.వి.రమణాచారి దేవుడిచ్చే ఆరు సుగుణాలు కలిగివున్న మండలి వెంకటకృష్ణారావు స్మరించుకొంటుండగా కుమారుడు బుద్ధప్రసాద్ వాటిని పుణికిపుచ్చుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

ఆట

# వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ నం.2

## అగ్రస్థానంలో కొనసాగుతున్న గిల్




**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే భవిష్యత్ సందిగ్ధం కొనసాగుతుండగా, మరోవైపు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో మాత్రం హిట్‌మ్యాన్ తన స్థానాన్ని మెరుగుపరచుకున్నాడు. గత ఐదు నెలలుగా 50 ఓవర్ల క్రికెట్‌కు రోహిత్ దూరంగా ఉన్నప్పటికీ బుధవారం విడుదల చేసిన ఐసిసి ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో దారుణంగా విఫలమైన పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజం 5 రేటింగ్ పాయింట్లు కోల్పోయి మూడో ర్యాంక్‌కు పడిపోయాడు. ఈ క్రమంలో రోహిత్ 756 రేటింగ్ పాయింట్లతో బాబర్ ర్యాంక్‌ను ఆక్రమించాడు. రోహిత్ చివరిగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ తరపున ఆడాడు. తన అద్భుతమైన నాయకత్వంతో భారత్‌కు ఏడో ఐసీసీ టైటిల్‌ను అందించాడు. ఈ మెగా టోర్నీలో రోహిత్ ఐదు మ్యాచ్‌లు ఆడి 180 పరుగులు చేశాడు. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రోహిత్ నాలుగో స్థానంలో నిలిచాడు. బాబర్ ఖాతాలో ప్రస్తుతం 751 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. కాగా ఐసీసీ వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్ అగ్రస్థానంలో టీమిండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో కొనసాగుతున్నాడు. ఇక టీమిండియా రన్ మిషన్ విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో నిలిచాడు.




## పురుషుల హాకీ నేషనల్స్.. తొలిరోజు ఆరు జట్లు విజయం

### తెలంగాణ జట్టు 1-1తో డ్రా

**న్యూఢిల్లీ:** జూనియర్ పురుషుల హాకీ నేషనల్స్ టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆరు జట్లు మొదటి రోజు విజయం సాధించాయి. పుదుచ్చేరి, తెలంగాణ హాకీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా గా ముగిసింది. నాలుగు డివిజన్ సి. మూడు డివిజన్ బి లీగ్ మ్యాచ్‌లతో ప్రారంభమైన 15వ హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో పంజాబ్, కేరళ హాకీ, ఛత్తీస్‌గఢ్ హాకీ, హాకీ రాజ్ డివిజన్ సి లో తమ తమ మ్యాచ్‌లను గెలుచుకోగా, హాకీ అరుణాచల్, హాకీ బెంగాల్ మరియు ఢిల్లీ డివిజన్ బి లో గెలిచాయి. కేరళ హాకీ తరఫున (57) అద్భుతమైన హ్యాట్రిక్‌లు సాధించారు. అభిషేక్ యాదవ్ (29, 45), షాలిక్ కెఎస్ (23), అభినంద్ పిఎస్ (30), ఆదిత్య కుమార్ (52) కూడా విజేత జట్టుకు గోల్స్ అందించారు. త్రిపుర హాకీ తరఫున కెప్టెన్ కలై కగేంద్ర (46) ఏకైక గోల్ చేశాడు. రెండవ మ్యాచ్‌లో పుదుచ్చేరి హాకీ, తెలంగాణ హాకీ జట్లు తమ పూల్ ఎ ఆటలో 1-1తో డ్రాగా ముగిసిన తర్వాత పాయింట్లను పంచుకున్నాయి. తెలంగాణ హాకీ తరపున మనోజ్ అగ్గు (10) మొదటి క్వార్టర్‌లో గోల్ చేయగా, రెండవ క్వార్టర్‌లో అన్నుపతి (28) ఈక్వలైజర్ సాధించి మ్యాచ్‌ను టైగా ముగించాడు. డివిజన్ సి లోని పూల్ బి లో, ఛత్తీస్‌గఢ్ హాకీ జట్టు గోవా హాకీపై 5-1 తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ మోహిత్ నాయక్ (20, 60) తన జట్టు తరపున కీలకమైన 2 గోల్స్ సాధించగా, ఓం కుమార్ యాదవ్ (17), సుమిత్ మింజ్ (25), రితిక్ యాదవ్ (42) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు.

## స్టార్ ప్లేయర్లకు నో ఛాన్స్

### జైస్వాల్ నుండి రాహల్ వరకు ప్లేస్ నిల్

### ఆసియా కప్: చివరి దశకు టీమ్‌ఇండియా కసరత్తు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ సిరీస్ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్-2025పై నిలిచింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఈ మెగాటోర్నీ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ జరగనుండడంతో ఈ మెగా టోర్నీని ఇదే ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. కాగా ఈ టోర్నీలో పాల్గొనే భారత జట్టు కసరత్తుకు సంబంధించి ఈ నెల 20 నాటికి పూర్తి కానుంది. టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఇప్పటికే సాధన ప్రారంభించాడు. అతడి ఫిట్‌నెస్‌ను సెలక్టర్లు పరిశీలిస్తున్నారు. ఇక ఆసియా కప్ జట్టులో పెద్దగా మార్పులు ఉండబోవని సమాచారం. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలు కూడిన బ్యాటింగ్ లైనప్




దాదాపుగా ఖాయం చేశారు. అభిషేక్ శర్మ ప్రస్తుతం టీ20 ర్యాకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉండగా, సంజూ శాంసన్ గత పర్యటనల్లో అటు బ్యాటింగ్, ఇటు కీపింగ్‌లో అద్భుతంగా రాణించాడు. అలాగే టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్‌లోనూ అతడు రాణించాడు. ఈ క్రమంలో ఒక్కో స్థానానికి ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండడంతో జట్టు ఎంపిక సెలక్టర్లకు పెద్ద తలనొప్పి అయింది. టాప్ ఆర్డర్‌లో చాలా మంది ఉండడంతో యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌లకు చోటు కష్టమనే చెప్పాలి. వన్డేల్లో ప్రధాన వికెట్ కీపర్‌గా ఉన్న కేఎల్ రాహుల్‌కు కూడా చోటు కష్టంగానే ఉంది. ప్రధాన వికెట్ కీపర్‌గా శాంసన్‌తో పాటు, ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మలలో ఒకరికి రెండో కీపర్‌గా అవకాశం ఇస్తున్నారు. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యాను కొనసాగిస్తున్నారు. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో నితీశ్ కుమార్ గాయపడటంతో, ఇంకా దీని నుంచి కోలుకోలేదు. దీంతో అతడిని పరిగణలోకి తీసుకోవడం లేదు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌లకు చోటు ఖాయమైంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కనుంది. పేస్ విభాగంలో బుమ్రాతో పాటు, అర్షదీప్ సింగ్, మూడో పేసర్ కావాలనుకుంటే ప్రసిద్ధ్ కృష్, హర్షిత్ రాణాలలో ఒకరికి చోటు కల్పిస్తున్నారు.



### సిన్సినాటి ఓపెన్‌లో...

## భాంబ్రీ జోడీ నిష్క్రమణ

### ఇప్పటికే బోపన్న ద్వయం ఓటమి

**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్-2025, పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లోనే భారత్ డబుల్స్ స్టార్ యుకీ భాంబ్రీ నిష్క్రమించాడు. ఈ ఎటిపి మాస్టర్స్ టోర్నమెంట్‌లో న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్‌తో జతకట్టిన యుకీ మూడు సెట్ల ఓటమిని ఎదుర్కొన్నాడు. బుధవారం అమెరికాలోని ఒహియోలోని లిండ్నర్ ఫ్యామిలీ టెన్నిస్ సెంటర్‌లో జరిగిన సిన్సినాటి ఓపెన్ తొలి రౌండ్‌లో భాంబ్రీ-మైఖేల్ ద్వయం తొలి సెట్ గెలిచినప్పటికీ 6-3, 6-7, 4-10 తేడాతో పోర్చుగల్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కాబ్రాల్-ఆస్ట్రియాకు చెందిన లూకాస్ మిడ్లర్‌ల ప్రత్యామ్నాయ జత చేతిలో 1 గంట 50 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో హోరా హోరీగా పోరాడి ఓడిపోయారు. ఈ ఉత్తర అమెరికా పర్యటనలో ఇండోకివీ జంటకు ఇది నాల్గవ మ్యాచ్‌లో మూడో ఓటమి. యుకీ-వీనస్ మ్యాచ్‌లో మంచి ఆరంభాన్ని సాధించారు, మొదటి సెట్‌ను 6-3 తేడాతో సునాయాసంగా గెలుచుకున్నారు. కానీ ఆ తర్వాత మ్యాచ్‌లో పట్టు కోల్పోయారు. రెండవ సెట్‌లో నాలుగు డబుల్ ఫాల్ట్‌లతో సహా బహుళ అన్‌ఫోర్స్డ్ ఎర్రర్‌లను చేశారు. ఈ పోరులో ఎదురొడ్డి ఏడు పాయింట్ల భారీ లోటుతో 2-9తో ఓడిపోయారు. రెండు మ్యాచ్ పాయింట్లను ఆదా చేసినప్పటికీ వారు నిర్ణయాత్మక ఆటను కోల్పోయారు. అంతకు ముందు, భారత అనుభవజ్ఞుడు రోహన్ బోపన్న, అతని అమెరికన్ భాగస్వామి ఈథన్ క్విన్ కూడా టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు, ఎటిపి మాస్టర్స్ 1000 టోర్నమెంట్ యొక్క మొదటి రౌండ్లోనే భారతదేశం యొక్క ప్రచారాన్ని ముగించారు.

## మహిళల 50 ఓవర్ల మ్యాచ్‌లో భారత్ విక్టరీ

### 3 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి




న్యూఢిల్లీ: మహిళల తొలి 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించింది. ఇండియా మూడు టి 20లలో ఓడిపోయిన తర్వాత ఈ విజయం సాధించింది. బ్రిస్బేన్‌లోని ఇయాన్ హీలీ ఓవల్‌లో బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో కెప్టెన్ రాధా యాదవ్ బంతిని 3-45తో అద్భుతంగా ఆడింది. యస్తిక భాటియా, షఫాలీ వర్మల 77 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం ఆస్ట్రేలియాను మూడు వికెట్ల తేడాతో ఓడించింది. మొదట బౌలింగ్ లోకి దిగిన ఇండియా మెరుగైన బౌలింగ్‌తో ఆస్ట్రేలియాను 47.5 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ చేసింది. రాధాతో పాటు, మిన్ను మణి, టైటాస్ సాధు 2 వికెట్లు పడగొట్టారు. ఛేజింగ్‌లో యాస్టిక 70 బంతుల్లో 59 పరుగులు చేయగా, షఫాలి 31 బంతుల్లో 36 పరుగులు చేసింది. వారి 77 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం కేవలం 10.4 ఓవర్లలోనే ముగిసింది. రాఘవ్వీ బిస్ట్ 25 పరుగులతో అజేయంగా నిలిచింది. ఇంకా 8 ఓవర్లు మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా తొలి 10 ఓవర్లలోనే తహ్లియా విల్సన్, అలిస్సా హీలీ వెనుదిరిగారు. 12వ ఓవర్లో తహ్లియా మెక్‌గ్రాత్ వెనుదిరిగినప్పుడు వారి సమస్యలు మరింత పెరిగాయి. రాచెల్ ట్రెనామన్, అనికా లియరాయిడ్ 4 వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత ఆమె 51 పరుగుల వద్ద ధారా గుజ్జర్ చేతిలో రనౌట్ అయింది. తదుపరి అనికా 90 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 92 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఛేజింగ్‌లో షఫాలి వేగంగా స్కోరింగ్ చేస్తూ 36 పరుగులు చేసింది. యాస్టిక, కిమ్ గార్త్ చేతిలో బౌలింగ్ వేయడానికి ముందు తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు కొట్టింది.

# వాణిజ్యం

## సెన్సెక్స్ నిఫ్టీలకు ఆసియా సూచీల మద్దతు

### లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు

**ముంబయి, ఆగస్టు 13:** భారత్‌స్టాక్ మార్కెట్ సూచీలు మూడోరోజు లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల సానుకూల ధోరణులు, ఆటోమెటల్; ఫార్మా షేర్లలో కొనుగోళ్లు వంటి వాటితోసూచీలు రాణించాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు తగినట్లు రావడంతో సెప్టెంబరులో ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లలోకోత ఉంటుందన్న అంచనాలతో ఆసియా మార్కెట్లతోపాటు మన మార్కెట్



సూచీలురాణించాయి. దేశీయంగాను రిటైల్‌ద్రవ్యోల్బణం 8 ఏళ్ల కనిష్టానికి చేరడం పాజిటివ్‌సెంటిమెంట్‌కు కారణం అయిందని అంచనా. ఈక్రమంలో నిఫ్టీ మళ్లీ 24,600 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల ధోరణులతో సెన్సెక్స్ ఉదయం 80,492.17 పాయింట్లవదవద లాభాల్లో ప్రారంభం అయింది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 80,683.74 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకినసూచీ చివరికి 304.32 పాయింట్ల లాభంతో 80,539.91వద్ద ముగిసింది. నిఫ్టీ 131.95 పాయింట్ల లాభంతో 24,619.35వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భెల్, ఎటెర్నెల్, కోటక్ మహీంద్ర బ్యాంకు, టాటామోటార్స్, మహీంద్ర అండ్ మహీంద్ర షేర్లు లాభాల్లోముగిసాయి. ఆదానిపోర్టులు, ఐటిసి అల్ట్రాటెక్‌సిమెంట్ ట్రైటాన్ యాక్సిస్‌బ్యాంకు షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయవిపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌దర 65.68 డాలర్లవద్ద కొనసాగుతుండగా బంగారం ఔన్స్ ఒక్కింటికి 3364.10 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.


### పంద్రాగస్టునుంచి ఎస్‌బిఐ ఐఎంపిఎస్

## సేవల రుసుం పెంపు!



**ముంబయి, ఆగస్టు 13:** భారతీయ స్టేట్ బ్యాంకు తన తక్షణ చెల్లింపుల సేవలు ఐఎంపిఎస్ లావాదేవీల ఛార్జిలను సవరించనున్నట్లుప్రకటించింది. ఈనెల 15వ తేదీనుంచి రిటైల్‌కస్టమర్లకు ఐఎంపిఎస్‌సేవల్లో సవరణలు ఉంటాయని వెల్లడించింది. ఎక్కువ మొత్తం బదలీలకు ఈ కొత్త ఛార్జిలు వర్తిస్తాయి. అయితే కొన్ని లావాదేవీ లశ్లాబ్‌లు మాత్రం ఎలాంటి మార్పులుండవు. ఎక్కువ వవిలువలున్న ఐఎంపిఎస్ లావాదేవీలు 25 వేలకు మించి ఉంటే నామినల్ ఛార్జిలుమాత్రమే వేస్తున్నారు,. ఇపుడు ఇవన్నీ కూడా మారతాయి. ఇపుడు 25వేలవరకూ మాత్రమే నిల్‌ఛార్జిలుంటాయి. ఆన్‌లైన్ కస్టమర్లకు మాత్రం ఉచితంగానే ఉంటుంది. నిర్వహణ వ్యయాలను తగ్గించేందుకే ఈచర్యలుచేపట్టినట్లు చెపుతోంది. దేశవ్యాప్తంగా కస్టమర్లు తమ నిధులు బదలాయించుకునేసౌకర్యం ఎన్‌పిసిఐ కల్పించింది. లావాదేవీలపరిమితి ఐదు లక్షలుగా విధించింది. 25వేలకుపైబడిన లావాదేవీలనుంచి ఛార్జిలు మొదలవుతాయి. లక్ష వరకూ కూడా ఛారజ్జి రెండురూపాయలు ప్లస్ జిఎస్‌టి ఉంటుంది. ఒక లక్షనుంచి రెండు లక్షలవరకూ రూ.6 ప్లస్ జిఎస్‌టి, 2 లక్షలనుంచి ఐదు లక్షలరూపాయలవరకూ రూ.10 ప్లస్ జిఎస్టీ వంటివి వర్తిస్తాయని ఎస్‌బిఐ ప్రకటించింది. బ్రాంచ్ లావాదేవీలపరంగా ఎస్‌బిఐ ప్రస్తుతం ఉనన రూ.2 ప్లస్ జిఎస్టీని రూ.20 ప్లస్ జిఎస్టీకి సవరించింది. ప్రస్తుతం రిటైల్ కస్టమర్లకే పరిమితం అయిన ఈ ఛారజ్జిలు వచ్చే సెప్టెంబరు 8 నుంచి కార్పొరేట్‌కస్టమర్లకు కూడా వర్తింపచేస్తున్నట్లు తెలిపింది. గోల్డ్, డైమండ్, ప్లాటినమ్, రోడియమ్ ఖాతాలు, ప్రభుత్వశాఖలు, ఇతర ఏజెన్సీల ఖాతాలకు ఐఎంపిఎస్ ఛార్జిలనుంచి మినహాయింపు ఉంది.

## యుఎస్ ఖజానాకు 150 బిలియన్ డాలర్లు!




**వాషింగ్టన్, ఆగస్టు13:** అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ వచ్చీరావడంతోనే ప్రవేశపెట్టిన ట్యారిఫ్‌లతో అమెరికాకోశాగారం కళకళలాడింది. గడచిన పదేళ్లలో ఇంత భారీ ఎత్తున నిధులు సమకూరిన దాఖలాలులేవని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. గతనెల 29వ తేదీనాటికి 150 బిలియన్ డాలర్లు సుంకాల వసూళ్లు ఉన్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ఒక్క జులైలోనే 28 బిలియన్ డాలర్లు సుంకాలరూపంలో వసూలు అయ్యాయి.ఏప్రిల్‌నుంచి ప్రారంభించిన భారీ సుంకాలతో అమెరికా ఖజానా కళకళలాడింది. అన్ని దిగుమతులపైనా కనీసం పదిశాతం సుంకం విధించారు. అదనపుసుంకాలపేరిట అమెరికా అధ్యక్షుడు 100శాతం సుంకాలు విధించిన దేశాలు కూడా ఉన్నాయి. దీనితో అమెరికా వాణిజ్యలోటు గణనీయంగా తగ్గిందని అంచనా. మొదటి నాలుగునెలల్లో సుమారు 100 బిలియన్ డాలర్లు సమకూరాయి. గత ఏడాది ఇదేకాలంలో సమకూరిన మొత్తం కంటే మూడురెట్లు అధికంగా ట్యారిఫ్‌లరూపంలో వసూళ్లు ఉన్నట్లు తేలింది. ఈ ట్యారిఫ్‌లతో అమెరికా ఖజానాకు సాలీనా 300 బిలియన్ డాలర్లవరకూ సమకూరుతాయని వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ప్రకటించారు. నెలవారీగా కూడా సగటున 50 బిలియన్ డాలర్లు వస్తాయని ఆయన చెప్పారు. దిగుమతులపరంగా ఇరుగుపొరుగు దేశాలనుంచి వస్తుంటే విదేశీ ఉత్పత్తులపై యుఎస్ కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ వ్యవస్థ ఓడరేవుల్లోనే వసూలుచేసి ట్రెజరీ విభాగం సాధారణ ఫండ్‌కు పంపిస్తుంది. ఇక కాంగ్రెస్ ప్రతినిధుల సభ ఈ మొత్తం ఎలా వ్యయంచేయాలన్నది నిర్ణయిస్తుంది. అయితే ఈ ట్యారిఫ్‌ల కారణంగా అమెరికాలోధరలు భారీగా పెరుగుతున్నాయి. ట్రంప్ పెంచిన సుంకాల భారాన్ని దిగుమతి దారులు, అమెరికా కంపెనీలు చివరకు వినియోగదారులపైనే వేస్తుండటంతో కొనుగోళ్ల భారం అయ్యాయి.

ట్యారిఫ్ రాబడుల వల్ల ఫెడరల్‌ప్రభుత్వ ఆర్థికలోటు 1.3 లక్షలకోట్ల డాలర్లను గణనీయంగా తగ్గించుకోవచ్చని అంచనా. ఈ ట్యారిఫ్‌లలోఅమెరికన్లకు రిబేట్ ఉంది. అయితే వీటిని ప్రతినిదులసభ ఆమోదించాలి. ట్రంప్ అమలుకనఉ తెచ్చిన వన్‌బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ద్వారా వచ్చే దశాబ్దాకాలంలో 3.4లక్షలకోట్లు రుణఖాతాకు తోడవుతాయని నిపుణుల అంచనా. అయితే ట్యారిఫ్‌లవల్ల ఎగుమతిదేశాలు కూడా సుంకాలు విధిస్తాయని గతంలోచైనా ఉత్పత్తులపై 370 బిలియన్ డాలర్లమేర సుంకాలువేస్తే అమెరికా వ్యవసాయ ఎగుమతులపై 27 బిలియన్ డాలర్లమేర చైనా సుంకాలువేసింది. ట్రంప్ విధించిన ట్యారిఫ్ రాబడులు అమెరికా రుణభారాన్ని పూర్తిగా భర్తీచేయలేవు. మొత్తం దేశ రుణభారం 36 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. ఆర్థికవేత్తలు ఇప్పటికే హెచ్చరికలుచేస్తున్నారు.

## గూగుల్‌క్రోమ్ కొనుగోలుకు పర్‌ప్లెక్సిటీ స్టార్టప్ రెడీ!

### 34.5 బిలియన్ డాలర్లకు ఆఫర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** కృత్రిమ మేథ స్టార్టప్ కంపెనీ పర్‌ప్లెక్సిటీ ప్రపంచంలోనే ప్రజాదరణ కలిగిన ఓపెన్‌సోర్స్ వెబ్‌బ్రౌజర్ గూగుల్‌క్రోమ్‌ను కొనేందుకు ఆసక్తిచూపింది. అరవింద్ శ్రీనివాస్ నేతృత్వంలోని ఈ కంపెనీ గూగుల్‌కి మొత్తం 34.5 బిలియన్ డాలర్లు ఆఫర్‌చేసింది. ఈమొత్తం ఆ కంపెనీ విలువ లకంటే ఎక్కువగా ఉంది. బ్రౌజర్ పరంగా గూగుల్ క్రోమ్ గుత్తాధిపత్యంలో ఉంది. దాన్ని అమ్మేయాలని అమెరికా ప్రభుత్వంనుంచి ఒత్తిడికూడా పెరుగుతోంది. ఈక్రమంలోనే పర్‌ప్లెక్సిటీ భారీ ఆఫర్ ప్రకటించింది. డీల్‌కోసం సంస్థ బయటి ఇన్వెస్టర్ల సాయం తీసుకుంటున్నది. బహుళ పెట్టుబడిదారులు పూర్తిగా ఫైనాన్స్ చేయడానికి అంగీకరించినట్లు కంపెనీసిబిఒ దిమిత్రి షెవెలెంకో చెప్పారు. కంపెనీ జూలైలోనే 100 మిలియన్ డాలర్లు సేకరించింది. ఆ ఫండింగ్‌రౌండ్‌లో కంపెనీ మొత్తం విలువ సుమారు రూ.1.57 లక్షలకోట్లుగా లెక్కించారు. ఆలెక్కనచూస్తే కంపెనీ విలువ కంటేగూగుల్‌క్రోమ్‌కు ఆఫర్‌చేసిన మొత్తం రెట్టింపు అని భావించాలి. క్రోమ్‌కోర్ ఇంజిన్ అయిన క్రోమియంనును ఓపెన్‌సోర్స్‌గా కొనసాగిస్తాయని, ఏటా సుమారు 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతాయని హామీ ఇచ్చింది. ఈ డీల్ విజయవంతమైతే పర్‌ప్లక్సిటీని వినియోగదారుల డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా మార్చబోమనిగూగుల్‌క్రోమ్‌నే ఉంచుతామని వెల్లడించింది. అయితే క్రోమ్ విక్రయాలపై క్లారిటీలేదు. క్రోమ్‌బ్రౌజర్‌పరంగా గూగుల్ గుత్తాధిపత్యం కోసంయత్నించిందన్న ఆరోపణలునిజమేనని కొలంబియా జిల్లాకోర్టు తేల్చింది. శాంసంగ్, యాపిల్‌సహా బడా కంపెనీలతోగూగుల్ ఒప్పందాలుచేసుకుందని తర్వాత గూగుల్ సెర్చ్ డిఫాల్ట్‌గా ఉండేటట్లు వారికి చెల్లింపులుచేసిందని ఆరోపిస్తు యుఎస్.జస్టిస్ డిపార్టుమెంట్‌తోపాటు కొన్ని రాష్ట్రాలు కోర్టుకెక్కాయి. కాగా పర్‌ప్లెక్సిటీ కృత్రిమ మేధ ఆధారంగాపనిచేసే సర్చింజన్, చాట్‌జిపిటి తరహా యాప్ ఇది కామెట్‌పేరుతోబ్రౌజర్ సేవలు కూడా అందిస్తోంది. 2026 నాటికి ఈ బ్రౌజర్‌పదికోట్ల నుంచి వందలకోట్ల యూజర్లను చేరుకోవాలని కంపెనీ టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్మార్ట్‌ఫోన్ తయారీదారులతో చర్చలుజరుపుతోంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.